ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ

fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

24-7-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 173 పేజీలు: 10+4 వెల: 6.50

ఉపరాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియ షురూ!
జస్టిస్ వర్మ కేసు విచారణ నుంచి తప్పుకొన్న సిజెఐ 5లో


నితీశ్ కుమార్


ఆరిఫ్ మహ్మద్ ఖాన్


హరివంశ్ నారాయణ్ సింగ్


మనోజ్ సిన్హా


శశిథరూర్


వికె సక్సేనా

## రేసులో ఆరుగురు!

### ఉపరాష్ట్రపతి పదవికి 'భారీ' పోటీ

### గవర్నర్లు, సిఎంలు, మైనార్టీలు

### ప్రక్రియ ప్రారంభించిన ఇసి

**న్యూఢిల్లీ,జూలై 23:** కేంద్ర ఎన్నికల సంఘం ఉప రాష్ట్రపతి ఎన్నికకు కసరత్తులు ప్రారంభించడంతో ఇపుడు అభ్యర్థిరేసులో నేతల పేర్లు పెరుగుతున్నాయి. వైఎస్ ప్రెసిడెంట్ రేసులో ప్రధానంగా ఆరుగురి పేర్లు వినిపిస్తున్నాయి. అందులో సిఎం, గవర్నర్లు, ఎంపీలు ఉన్నారు. ఈ ఏడాది అక్టోబరు, నవంబర్‌లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. బిహార్ అసెంబ్లీ ఎన్నికలపై ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక ప్రభావం ఉంటుందని పరిశీలకులుఅంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిత్వాన్ని మొదటగా పరిశీలించేది బిహార్ నుంచే అన్న >>2

# పెట్టుబడులకు 'గేట్‌వే'గా ఏపి

### నిర్మాణ, నాలెడ్జి ఎకానమీ ప్రాజెక్టులకు అమరావతిలో అవకాశం

### యేడాదిలోగా 128 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధిస్తాం

### విజయవాడ, విశాఖలో లులు మార్ట్‌లు

### జనవరి 1కి క్వాంటం కంప్యూటింగ్ రాష్ట్రం నుంచి పనిచేస్తుంది: సిఎం చంద్రబాబు


బుధవారం విజయవాడలో ఇన్వెస్టోపియా గ్లోబల్ ఎపి సమ్మిట్‌ను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు, యుఎఇ ఆర్థిక, పర్యాటక మంత్రి హెచ్ఇ అబ్దుల్లా బిన్ టౌక్ అల్‌మరి తదితరులు

**విజయవాడ,జూలై 23,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. ఆర్థిక సంస్కరణలు, 1995లో టెక్నాలజీ రివల్యూషన్‌తో పరిస్థితి మారిందని తెలిపారు. ఏడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్ అని కొనియాడారు. సరికొత్త ఆలోచనలతోనే కొత్త ఆవిష్కరణలు సాధ్యమని నొక్కిచెప్పారు. వికసిత్ భారత్‌తో 2047 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతోందని వ్యాఖ్యానించారు. ఎపిలో 2026 జనవరి నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. యూఎఇ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం హర్షణీయమన్నారు. ఇండియాలో సరైన సమయంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఉన్నారు అని సిఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. 2024నుంచి 2025లో వంద బిలియన్ యూఎస్ డాలర్ల వ్యాపారం యూఎఇకి ఇండియాకు మధ్య జరిగింది. గత పదేళ్లగా 11వ స్థానం నుంచి నాల్గో స్థానానికి ఇండియా చేరుకుంది. 2047కి ఇండియా ప్రపంచంలోనే నెంబర్ వన్ అవుతుంది. ఆదిశగా మేము ప్రయత్నం చేస్తున్నాం. జనవరి 1వ తేదీ నాటికి మొదటి క్వాంటం కంప్యూటింగ్ ఎపి నుంచి పనిచేస్తుంది. 575 సర్వీసులు ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఇస్తున్నాం ఆగష్టు 15వ తేదీ నాటికి ఈ సంఖ్య 100శాతానికి చేరుతుంది. మీరు ఇండియాలో పెట్టుబడులు పెడితే అన్ని అనుమతులు ఆన్‌లైన్‌ద్వారా ఇస్తాం. మీరు >>2

## రాష్ట్రంలో డేటా విప్లవం

### ఎఐ, క్వాంటం, కంప్యూటింగ్ కోర్సులతో పాఠ్యాంశాల్లో మార్పులు

### డిజిటల్ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి యుఎఇ సహకారం

### ఇన్వెస్టోపియా ఎపి సదస్సులో మంత్రి లోకేష్


యుఎఇ ఆర్థిక మంత్రి అబ్దుల్ బిన్ తక్ ఆల్ మరికి జ్ఞాపికను అందిస్తున్న రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్

**విజయవాడ,జూలై23,ప్రభాతవార్తప్రతినిధి:** డేటా విప్లవం ద్వారా అంతర్జాతీయంగా వచ్చే అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందువరుసలో నిలుస్తోందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. విజయవాడ నోవాటెల్ హోటల్‌లో ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఆధ్వర్యాన జరిగిన ఇన్వెస్టోపియా గ్లోబల్ - ఆంధ్రప్రదేశ్ సదస్సులో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎఐ డాటా సెంటర్లపై జరిగిన చర్చలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... సౌత్ ఏషియాలోనే తొలి 152 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ ఎపి రాజధాని అమరావతిలో జనవరిలో ఆవిష్కృతం కాబోతోంది. ఇది యావత్ ఎకో సిస్టమ్‌ను మార్చబోతుంది. విశాఖపట్నం డేటా సిటీగా అభివృద్ధి చెందుతోంది. అంతర్జాతీయంగా పలు ప్రఖ్యాత సంస్థలో విశాఖలో తమ డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చాయి. ఇప్పటివరకు సాంప్రదాయ విద్యావిధానం కొనసాగుతున్న నేపథ్యంలో ఎఐ వంటి అధునాతన సాంకేతికతకు ట్రాన్స్‌ఫార్మేషన్ కష్టతరమైన పనే. అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యలో ఎఐ స్కిల్ డెవలప్ ప్రోగ్రామ్‌లను ప్రవేశపెడుతున్నాం.

ఎఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి పాఠ్యాంశాలతో కరిక్యులమ్‌లో సమూల మార్పులు తెస్తున్నాం. రోజువారీ పరిపాలనలో ఎఐ వినియోగం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నది మా ప్రభుత్వ లక్ష్యం. పాదయాత్ర సమయంలో ప్రజలు సాధారణ ల్యాండ్ రికార్డుల కోస ఇబ్బందులు పడటం నేరుగా గమనించాను. అందుకోసం ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎఐ వినియోగం ద్వారా ప్రజలకు సులభతరమైన పౌరసేవలు అందించడంపై దృష్టిసారించాం. మనమిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రవేశపెట్టి 600 రకాల పౌరసేవలను ప్రజలకు వేగవంతంగా అందిస్తున్నాం. ఇందుకోసం వివిధ ప్రభుత్వశాఖలను అనుసంధానిస్తూ అతిపెద్ద బ్యాక్ ఎండ్ డేటా లేక్‌ను తయారుచేశాం. ఎఐ సాంకేతికతనుఅందిపుచ్చుకోవడంలో మేం యుఎఇని >>2



### నా జీవితాన్ని మలుపుతిప్పిన విశాఖ -డి.సిఎం పవన్

**విశాఖపట్నం, జూలై 23 ప్రభాతవార్త:** తనకు విశాఖ గుండెల్లో ఉందని 1992లో స్టార్ మేకర్ సత్యానంద్ వద్ద నటనలో శిక్షణ కోసం విశాఖ వచ్చాను అని ప్రముఖ హీరో, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. బుధవారం బీచ్ రోడ్‌లో గల ఏయూ కన్వెన్షన్ హాల్లో హరిహర వీరమల్లు చిత్ర యూనిట్ ఏర్పాటుచేసిన ప్రిఈవెంట్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తనకు విశాఖ వస్తే ఒక తృప్తి ఆనందం మానసిక శక్తి వస్తుందని ఆయన చెప్పారు. ఆయనకు తనతో పాటు తన అన్న చిరంజీవికి విశాఖతో విడదీయలేని అనుబంధం ఉందని చెప్పారు. ఉత్తరాంధ్ర యాసలో పాట పాడి అభిమానులను అలరించారు. >>2



## 'సిందూర్'పై వచ్చేవారం పార్లమెంటులో చర్చ

### బిఎసి సమావేశంలో నిర్ణయించిన చైర్మన్, స్పీకర్

**న్యూఢిల్లీ,జూలై 23:** పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై వచ్చే వారం ప్రారంభంలో పార్లమెంట్‌లో చర్చ నిర్వహించేందుకు తేదీలునిర్ణయించారు. ముఖ్యంగా లోక్‌సభలో 16 గంటలు, మరుసటిరోజు రాజ్యసభలో తొమ్మిది గంటలపాటు చర్చ నిర్వహించనున్నారు. ఈ మేరకు బుధవారం జరిగిన బిజినెస్ అడ్వైజరీ కమిటి (బిఎసి) సమావేశంలో లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు ప్రభుత్వం అంగీకరించింది. 28న లోక్‌సభలో, 29నరాజ్యసభలో ఈ పహల్గాం >>2

## అమరావతిలోనే స్వాతంత్ర్య వేడుకలు

- సచివాలయం పక్కన మైదానంలో జరిపేందుకు ఏర్పాట్లు
- అధికారులతో సమీక్ష జరిపిన సిఎస్ విజయానంద్

**విజయవాడ జూలై23.ప్రభాతవార్తప్రతినిధి:** ఆగస్టు 15వ తేదీన నిర్వహించనున్న 79వ భారత స్వాతంత్ర్య వేడుకలను ఈసారి రాష్ట్ర రాజధాని అమరావతిలోనే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు.ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్ర సచివాలయం వెనుక వైపున ఇటీవల పి4, ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకలు నిర్వహించిన ప్రాంతంలో స్వాంత్రంత్ర్య దినోత్సవ వేడుకలను జరపాలని ప్రభుత్వం నిర్ణయించిందని కావున అందుకు అనుగుణంగా తగిన పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.రాజధాని నడిబొడ్డు ప్రాంగణంలో తొలిసారిగా రాష్ట్ర వేడుకైన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మరీ ముఖ్యంగా బహిరంగ ప్రాంతంలోను వర్షాకాలంలోను నిర్వహించనున్నందున ఈకార్యక్రమం విజయవంతానికి మరింత కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సిఎస్ విజాయనంద్ అధికారులకు స్పష్టం చేశారు.

రానున్న స్వాతంత్ర్య వేడుకల నిర్వహణకు సంబంధించి ఆయా శాఖల పరంగా చేయాల్సి న ఏర్పాట్లను ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేని రీతిలో పటిష్టంగా చేపట్టాలని సిఎస్ విజయానంద్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వర్షాకాలమైనందున వేడుకల నిర్వహణకు తగిన రీతిలో ప్రాంగణమంతా లెవెలింగ్ చేయడంతో పాటు ప్రధాన వేదిక తోపాటు,ఇతర సీటింగ్ ఏర్పాట్లు వద్ద జర్మన్ టెంట్లు వేయించాని,వాహనాల పార్కింగ్ కు తగిన ఏర్పాట్లు చేయాలని సిఆర్డిఎ కమిషనర్ కన్నబాబును ఆదేశించారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అదనపు డిజిపి మదుసూదన్ రెడ్డిని ఆదేశించారు.

అదే విధంగా ఆహ్వాన పత్రికలు పంపిణీ,ప్రోటోకాల్ సంబందిత అంశాలపై ప్రత్యేక చర్యలుతీసుకోవాలని గుంటూరుజిల్లా కలెక్టర్ నాగలక్ష్మిని ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో రాజ్ భవన్, సిఎం క్యాంపు కార్యాలయం,రాష్ట్ర సచివాలయం,అసెంబ్లీ,హైకోర్టు >>2


బుధవారం స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష జరుపుతున్న సిఎస్ విజయానంద్

## 20 లక్షల ఉద్యోగాలు లక్ష్యంగా కార్యాచరణ

### ఇప్పటిదాకా 113 ప్రాజెక్టులకు 5.94 లక్షల కోట్ల పెట్టుబడులు రాక: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే కీలకంశంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు.రాష్ట్రంలో ఇప్పటి వరకు 113 ప్రాజెక్టులు, రూ.5,94,454 కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకూ జరిగిన ఎస్ఐపీబీ సమావేశాల్లో 113 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఇందులో పారిశ్రామిక రంగానికి చెందిన 46 ప్రాజెక్టులు, ఇంధన రంగానికి చెందిన 41 ప్రాజెక్టులు, పర్యాటక రంగలో 11, ఐటీలో 11, ఫుడ్ ప్రాసెసింగ్ 4 పరిశ్రమలకు చెందిన పెట్టుబడులు ఎస్ఐపీబీ ఆమోదం పొందాయి.

ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా రూ.5,94,454 కోట్ల విలువైన పెట్టుబడులు వస్తున్నాయి. అలాగే 5,56,568 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయి.20లక్షల ఉద్యోగాల కల్పనపై మంత్రి వర్గ ఉప సంఘం చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్... మంత్రివర్గ సహచరులతో కలిసి >>2

## ఎఐతో బిసి హాస్టళ్ల పర్యవేక్షణ

### - మంత్రి సవిత



**విజయవాడ,జూలై 23,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ద్వారా బిసి హాస్టళ్ల పర్యవేక్షణ చేపట్టనున్నామని, త్వరలోనే దీనికి సంబంధించిన యాప్ రూపొందించ నున్నామని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఎఐతో బిసి హాస్టళ్ల జవాబుదారీతనం మరింత పెరగనున్నట్లు వెల్లడించారు. వచ్చే నెల 30లోగా హాస్టళ్లకు మంజూరైన మరుగుదొడ్లు నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఆదరణ 3.0ద్వారా కులవృత్తుదారులకు ఆధునిక పరికరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. విజయవాడ నగరంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో బుధవారం ఆయా జిల్లాల బిసి సంక్షేమ శాఖాధికారులు, డిబిసిడబ్ల్యూఇఒలు, ఎబిసిడబ్ల్యూఇఒలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి >>2

## పేర్నినానిపై తొందరపాటు చర్యలొద్దు

### - హైకోర్టు ఆదేశం

**విజయవాడ,జూలై 23,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా పామర్రులో ఈ నెల 11న వైకాపా కార్యకర్తల సమావేశంలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన కేసులో మాజీ మంత్రి, వైఎస్సార్సీ నేత పేర్ని వెంకట్రామయ్య(నాని)పై గురువారం వరకు తొందరపాటు చర్యలొద్దని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. వాదనలు వినిపించేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ హాజరు కానున్నారని సహాయ పిపి నీలోత్పల్ చేసిన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకొని పిటీషన్‌పై విచారణను గురువారానికి వాయిదా వేసింది. హైకోర్టు సింగిల్ జడ్జి ఈ ఉత్తర్వులిచ్చారు. 'చెప్పి కాదు >>2



## పొంగుతున్న నదులు

### రాష్ట్రమంతా భారీ వర్షాలు

### శ్రీకాకుళంజిల్లా కంచలిలో 69 మి.మీ. అత్యధిక వర్షపాతం

**విజయవాడ,జూలై 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వానలు పలు ప్రాంతాల్లో విస్తారంగా కురుస్తున్నాయి. బంగాళ ఖాతంలో ద్రోణి ప్రభావంతో బుధవారం అల్లూరి, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల సంస్థ తెలిపింది. చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు వంటి వాటి దగ్గర నిలబడరాదని హెచ్చరించింది. పశ్చిమమధ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతం మీదుగా ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. దీని ప్రభావంతో రానున్న రెండు రోజులు ఉత్తరాంధ్రలో పలుచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు, కోస్తాంధ్రలో అక్కడక్కడ మోస్తారు వర్షాలుకురిసే అవకాశం ఉందన్నారు.

ప్రజలు అప్రమత్తంగాఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలనిసూచించారు. పిడుగులతోకూడిన వర్షాలు నేపథ్యంలో చెట్లు, టవర్స్, పోల్స్ క్రింద, బహిరంగ ప్రదేశాల్లో నిలబడరాదన్నారు. రేపు, ఎల్లుండి శ్రీకాకుళం, >>2



బుధవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్మును గౌరవ పూర్వకంగా కలిసిన ఐడిఇఎం ప్రొబేషనర్లు

# స్వాతంత్ర్య వేడుకలు

>> భవనాలు సహా ఇతర చారిత్రక భవనాలను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించాలని సిఆర్డిఎ,ఆర్అండ్ బి, ఎపి ట్రాన్సుకో అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా వివిధ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు సంబంధిత శాఖల కార్యక్రమాలు,పథకాలపై ప్రత్యేక శకటాల ప్రదర్శన(టాబ్లూస్)ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సమాచారశాఖ అధికారులను సిఎస్ విజయానంద్ ఆదేశించారు.అంతేగాక అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై ముఖ్య అతిథి సందేశం,వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా వేడులపై లైవ్ కవరేజి తదితర అంశాలపై చర్యలు తీసుకోవాలన చెప్పారు.అంతకు ముందు రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా స్వాంతత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి వివిధ శాఖలవారీగా చేయాల్సిన ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఆగస్టు 15వ తేదీన జరిగే స్వాతంత్ర్య వేడుకల మినిట్ టు మినిట్ కార్యక్రమం గురించి వివరిస్తూ ఆరోజు ఉదయం 8.30 గం.లకు స్వాతంత్ర్య దినోత్సవ పేరేడ్ ప్రారంభం అవుతుందని 8.58గం.లకు రాష్ట్ర ముఖ్యమంత్రి వేదిక వద్దకు చేరుకుంటారని ఉ.10.30 గం.ల వరకూ ఈవేడుకులు నిర్వహించే విధంగా కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్టు తెలిపారు.



బీహార్‌లో ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్, ఎంపి అఖిలేష్ నిరసన ప్రదర్శనలో పాల్గొన్న దృశ్యం

# పెట్టుబడులకు 'గేట్‌వే'గా ఎపి

>> ఏ ప్రభుత్వ ఆఫీసులకు వెళ్లాల్సిన అవసరం లేదు. మా హ్యాండ్ హోల్డింగ్ ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ఆర్థిక సంస్కరణలు,1995లో టెక్నాలజీ రివల్యూషన్‌తో పరిస్థితిమారిందని తెలిపారు. ఏడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్ అని కొనియాడారు. సరికొత్త ఆలోచనలతోనే కొత్త ఆవిష్కరణలు సాధ్యమని నొక్కిచెప్పారు. వికసిత్ భారత్‌తో 2047 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతోందనివ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పెట్టుబడులను ప్రోత్సహించడమే లక్ష్యంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన పారిశ్రామికవేత్తలతో చర్చించేందుకు ఇన్వెస్టోపియా గ్లోబల్ ఎపిపేరిట ఇన్వెస్ట్ ఇండియా, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ సదస్సు నిర్వహించాయి..
విజయవాడలోని ఓ ప్రముఖ హోటల్‌లో జరిగిన ఈ సదస్సుకు వివిధ సంస్థల ప్రతినిధులు దాదాపు 200 మంది హాజరయ్యారు.. సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. జ్యోతి ప్రజ్వలనతో ఆయన ఈ సదస్సును చంద్రబాబు ప్రారంభించారు. సమ్మిట్‌లో ఆయన మాట్లాడుతూ యుఎఇ మంత్రిని దావోస్ కలిసి ఎపికి ఆహ్వానించాను. భారత్‌లో ఎపిని సందర్శించిన తర్వాతే ఇతర ప్రాంతాలకు వెళ్లాలని కోరాను. మన ఆహ్వానాన్ని మన్నించి ఇక్కడికి వచ్చి ఇన్వెస్టోపియా సదస్సు నిర్వహించారు దుబాయ్ అంటే నాకు చాలా అసూయ. దాన్ని ఓ స్వర్గంగా మార్చారు 50డిగ్రీల ఉష్ణోగ్రత ఇతర ప్రతికూలతల మధ్య దుబాయ్ ఇంటర్నెట్ సిటీ మొదలు పెడితే హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మించాం యూఎఇ, దుబాయ్‌లు విస్తృతంగా మారాయి.
2021 లో కరోనా ప్రభావం ఉంటే యుఎఇ ఇన్వెస్టోపియాతో ప్రపంచానికి యుఎఇ భారత్ ల మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. 1.1 కోట్ల జనాభా ఉన్న యూఎఇలో 38 శాతం మంది భారత్ నుంచి వెళ్లారు యుఎఇ భారతీయులకు అవకాశాలు కల్పిస్తోంది. అలాగే ఆ దేశానికి భారతీయలు విస్తృతమైన సేవలు అందిస్తున్నారు ఆర్థిక సంస్కరణలు, టెక్నాలజీ విప్లవం అందిపుచ్చుకున్నాం. డెమోగ్రాఫిక్ డివిడెండ్ అనే సానుకూలత భారత్ కు ఉంది సరైన సమయంలో సరైన చోట నరేంద్ర మోదీ నాయకుడిగా ఉన్నారు 2024-25 100 బిలియన్ డాలర్ల ట్రేడ్ యుఎఇ భారత్ మధ్య జరిగితే అందులో 1.5 బిలియన్ డాలర్ల వాణిజ్యం ఎపి యుఎఇ మధ్య జరిగింది హైదరాబాద్ మోస్ట్ లివబుల్ సిటీగా మారింది.
ఆ నగరాన్ని నిర్మించటంలో భాగస్వామిగా ఉన్నందుకు సంతోషం 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉంది. 2029 నాటికి మూడో ఎకానమీగా 2047 నాటికి 1 స్థానానికి ఎదుగుతాం ప్రపంచంలోని ప్రతీ నలుగురు టెక్నాలజీ నిపుణుల్లో ఒకరు ఇండియన్, ఇండియన్స్‌లో ఇద్దరు తెలుగువాళ్లే ఉంటారు బలమైన పబ్లిక్ పాలసీ ద్వారా అత్యధిక సంపద ఆర్జించే వ్యక్తుల్లో తెలుగువారిదే 33 శాతం ఉన్నారు క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీని 2026 జనవరి నాటికి ప్రారంభిస్తాం అమెరికాలో సిలికాన్ వ్యాలీ ఉంటే అమరావతిలో క్వాంటం వ్యాలీ ఉంటుంది.
ఏపీ గవర్నెన్సు అంతా 550 సర్వీసులు వాట్సప్ ద్వారా పౌరసేవలు అందుతున్నాయి మీరు ఇన్వెస్టు చేయాలని భావించిన మరుక్షణం నుంచే మీకు అనుమతులు వచ్చే బాధ్యతలు మేం తీసుకుంటాం టెక్నాలజీని పెద్ద ఎత్తున వినియోగిస్తున్న రాష్ట్రంగా ఎపి ఉంది ఆధార్ , జియో ట్యాగింగ్ ద్వారా అన్ని సేవలనూ అందిస్తున్నాం. 2.4 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యంగా పనిచేస్తున్నాం ఎపిలో విస్తృతమైన పెట్టుబడి అవకాశాలు ఉన్నాయి.
నో పావర్టీ మిషన్‌తో పనిచేస్తున్నాం పీ3 ద్వారా మౌలిక సదుపాయాలు కల్పిస్తుంటే , పీ4 ద్వారా పేదలకు హ్యాండ్ హోల్డ్ ఇస్తున్నాం ఈ విషయంలో యూఏఈ మంచి నిర్ణయాలు తీసుకుంది 15 సెక్టోరల్ పాలసీలు పెట్టుబడులకు అనుకూలంగా మార్చాం లులూ మంచి బ్రాండ్, ప్రతీ రాష్ట్రం అలాంటి ఓ షాపింగ్ మాల్ ఉండాలని కోరుకుంటుంది. ఇప్పుడు లులూ ఇంటర్నేషనల్ షాపింగ్ మాల్ ఎపిలో షాపింగ్ మాల్ ఏర్పాటు చేస్తోంది ఐదేళ్ల వేర్వేరు కారణాల వల్ల సమయం విశాఖ, విజయవాడలలో త్వరలో షాపింగ్ మాల్స్ వస్తాయి. అమరావతిలోనూ ఏర్పాటు చేయాలని కోరుతున్నా పెట్టుబడులు వస్తేనే సంపద సృష్టికి అవకాశం ఏర్పడుతుంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గా విధానం మార్చుకున్నాం అనుమతుల గురించి సీఎంఓ నేరుగా పర్యవేక్షిస్తుంది ఏపీ పెట్టుబడులకు మంచి స్థానం అని స్పష్టంగా చెప్పగలం భారత తూర్పు ప్రాంతంగా కీలకమైన అవకాశాలు ఏపీకి ఉన్నాయి పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. వ్యూహాత్మకంగా ముఖ్యమైన ప్రాంతం
ఇన్వెస్టోపియా సిఇఒ డాక్టర్ జీన్ ఫేర్స్, సీఐఐ వైస్ ప్రెసిడెంట్, భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సహా వ్యవస్థాపకురాలు, ఎండీ డాక్టర్ సుచిత్ర కె. ఎల్ల, లులు ఇంటర్నేషనల్ సీఎండీ యూసుఫ్ అలీ, టాటా కెమికల్స్ లిమిటెడ్ ఎండీ, సిఇఒ ముకుందన్, యుఎఇ ఆర్థిక, పర్యాటక మంత్రి హెచ్.ఈ అబ్దుల్లా బిన్ టౌక్ అల్‌మరి వంటి ప్రముఖులు సదస్సుకు హాజరయ్యారు.. ఈ సదస్సులో ఎపిలో పెట్టుబడి అవకాశాలు, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చ జరిగాయి,సదస్సులో పాల్గొనేందుకు వివిధ సంస్థల సీఎండీలు, సీఈవోలు, యూఏఈ మంత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## పొంగుతున్న నదులు

>> విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో పలుచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు,కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ పేర్కొన్నారు.బుధవారం సాయంత్రం 5 గంటల నాటికి శ్రీకాకుళం జిల్లా కంచిలిలో 69మిమీ, నర్సన్నపేటలో 62.5మిమీ, కోటబొమ్మాళిలో 53.2మిమీ, మందసలో 48.7మిమీ, రాజాపురంలో 46.2మిమీ, వజ్రపుకొత్తూరులో 40.7మిమీ వర్షపాతం నమోదైందన్నారు.

## తొందరపాటు చర్యలొద్దు

>> చెప్పకుండా నరికివేయాలి...తప్పు చేసిన వాడు ఎవరైనా ఉంటే మన ప్రభుత్వం వచ్చాక వేసేయండి' అంటూ పేర్ని నాని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారంటూ కేసు నమోదైంది. దీన్ని కొట్టేయాలంటూ ఆయన హైకోర్టులో క్వాష్ పిటీషన్ వేశారు.ఇదే వ్యవహారంలో తనపై నమోదు చేసిన కేసు కొట్టేయాలని పామర్రు మాజీ ఎంఎల్ఏ కె.అనిల్‌కుమార్ వేసిన వ్యాజ్యం పైనా హైకోర్టు విచారణ జరిపింది.

తెలంగాణ ప్రాంతానికి కేటాయించిన

## 36 % మెడికల్ సీట్లు ఇకపై ఎపి విద్యార్థులకే

- ఉత్తర్వులు జారీ

**విజయవాడ,జులై 23,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రవిభజనచట్టంప్రకారం తెలంగాణ ప్రాంతానికి కేటాయించిన 36 శాతం మెడికల్ సీట్లు ఇకపై ఎపి విద్యార్థులకే కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. విభజన చట్టంలో పేర్కొన్న గడువు ముగియడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు విడుదలచేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. 2025-26 విద్యా సంవత్సరంలో జరిగే వైద్య విద్య ప్రవేశాలకు ఈ నిర్ణయం వర్తిస్తుందని వెల్లడించింది.గతంలో తెలంగాణలోని ఉస్మానియా,కాకతీయ విశ్వవిద్యాలయాల పరిధి లోని విద్యార్థులతో 36 శాతం సీట్లు భర్తీ చేసేవారు.రాష్ట్ర విభజన చట్టంలో నిర్ధేశించిన పదేళ్ళ గడువు ముగిసినందున గతేడాది (2024-25) వరకు ప్రవేశాలు పొందిన తెలంగాణ విద్యార్థులకు 2025-26 ప్రవేశాల్లో అవకాశం ఇవ్వలేదు.

# వచ్చేవారం పార్లమెంటులో చర్చ

>> దాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చ జరగవచ్చని సంబంధిత వర్గాలు తెలిపాయి. రాజ్యసభలో 9 గంటలపాటుసాగే ఈ చర్చను రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ప్రారంభిస్తారు. ఇదిలా ఉంటే బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎలక్షన్ కమిషన్ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్‌పై ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో నిరసనలు వ్యక్తం చేశాయి. అలాగే ఆపరేషన్ సిందూర్, ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం దాడిపై చర్చకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వకపోవడంపై మండిపడ్డాయి. దీనితో కొన్ని అంశాలు తప్ప ఉభయ సభలలో చాలా కార్యక్రమాలు తుడిచిపెట్టుకుపోయాయి. ఆపరేషన్ సిందూర్‌పై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించాలని మొదటి నుంచి ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. మోడీ బుధవారం నాలుగు రోజుల విదేశీ పర్యటనకు వెళ్లారు. అయితే ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని భారత్ చెబుతూనే ఉంది. ఇలాంటి తరుణంలో భారత పార్లమెంట్‌లో ఆ అంశాలపై చర్చ జరిగితే అది ప్రపంచం దృష్టిని కూడా ఆకరిస్తుందని ఓ బిజెపి నాయకుడు అన్నారు. ఉగ్రవాదంపై భారత ప్రభుత్వ దృఢ ప్రతిస్పందనను తెలియజేయడానికి, అలాగే అనేకఅంశాలపై తనవైఖరిని తెలియజేయడానికి ప్రధానిమోడీ ఈ సందర్భాన్ని ఉపయోగించుకోవచ్చని సదరు బిజెపి నేత అభిప్రాయపడ్డారు. అయితే మోడీ కచ్చితంగా మాట్లాడతారా, లేదా అనే అంశంపై ఆయన కూడా ఎలాంటిస్పష్టత ఇవ్వలేదు. రాజ్యసభ బిఎసి సమావేశానికి హాజరైన కాంగ్రెస్ డిప్యూటీ లీడర్ ప్రమోద్ తివారీ, చర్చ సమయంలో ప్రధానిమోడీ కచ్చితంగా హాజరు కావాలని తాము డిమాండ్ చేసినట్లు తెలిపారు.

# నా జీవితాన్ని మలుపుతిప్పిన విశాఖ

>> నోవాటెల్‌లో వున్నపుడు తనను అరెస్ట్ చేయాలని చూశారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం హయంలో టికెట్ రేట్లు పెంచక పోయిన భీమ్లా నాయక్ సినిమా హిట్ అయిందన్నారు. హీరోయిన్ నిధి అగర్వాల్‌ను చూసి సిగ్గు పడి ప్రమోషన్‌లలో పాల్గొంటున్నాను అన్నారు. తనకు ఇవ్వడమే తప్ప తీసుకోవడం తెలీదు. అన్యాయం జరిగితే ఎదురు తిరగాలి అన్న ధ్యేయం ఉండేది అన్నారు. సత్యానంద్ తనకు జీవిత పాఠాలు నేర్పారు. భీమిలి, ద్వారకా నగర్ ప్రాంతాలలో నట శిక్షణ సాగింది అన్నారు. వచ్చే ఏడాది 30 ఇయర్ ఇండస్ట్రీ అని చెప్పుకుంటాను అన్నారు. ఖుషి వంటి బ్లాక్ బస్టర్ సినిమా ఇచ్చిన నిర్మాత ఏఎం రత్నం చెప్పిన కథ విని ఒప్పుకున్న ఈ సినిమా కొన్ని కారణాల చేత ఆలస్యం అయింది అని పేర్కొన్నారు. ప్రజలు, సినిమా ఇచ్చిన ధైర్యంతోనే నియంతృత్వ వైసీపీ ప్రభుత్వాన్ని దించేశాం అన్నారు. ఆస్కార్ అవార్డు గ్రహీత కీరవాణి లేకుంటే ఈ సినిమా లేదు అని చెప్పారు. తన సినిమాలు వినోదంతో పాటు విజ్ఞానం కూడా ఇస్తాయి అన్నారు. కోహినూర్ వజ్రం నేపథ్యంలో కల్పిత పాత్ర హరి హర వీరమల్లుతో సినిమా నడుస్తుంది అన్నారు. సనాతన ధర్మం ఇతర మతాలకు వ్యతిరేకం కాదు అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో దర్శకుడు జ్యోతి కృష్ణ, హీరోయిన్ నిధి అగర్వాల్, నటుడు రఘు బాబు, స్టార్ మేకర్ సత్యానంద్, ఎమ్మెల్ఏలు పల్లా శ్రీనివాస్ రావు, సుందరపు విజయకుమార్, పంచ కర్ల రమేష్ బాబు, వంశీ కృష్ణ శ్రీనివాస్, గంటా శ్రీనివాసరావు,బండారు సత్యనారాయణ, మేయర్ పీలా శ్రీనివాస్ రావు,కార్పొరేటర్లు కందుల నాగ రాజు, వసంత లక్ష్మీ ్మ, ఉషా రాణి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో డేటా విప్లవం

>> ఆదర్శంగా తీసుకుంటున్నాం. ప్రపంచంలో తొలిసారిగా ఎఐ మంత్రిత్వశాఖను ఏర్పాటుచేసిన దేశం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్. యుఎఇ ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో ఎఐ సాంకేతికతను వినియోగిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ కారణంగా ఉద్యోగావకాశాలు కోల్పోతామన్న కొందరి వాదనతో నేను ఏకీభవించను. ప్రతి పారిశ్రామిక విప్లవం కొత్త ఉద్యోగాలు సృష్టిస్తుందని నేను నమ్ముతాను. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఆవిర్భవించబోతోంది. జి టు జి కొలాబరేషన్‌లో భాగంగా యుఎఇ ఆంధ్రప్రదేశ్ పరస్పర సహకారం ద్వారా డిజిటల్ ఆర్థిక వ్యవస్థను శక్తివంతం చేయాలని మేం భావిస్తున్నాం. ఎఐ, డేటా సెంటర్లు, డిజిటల్ ఆవిష్కరణలు, స్మార్ట్ గవర్నెన్స్ ద్వారా ఆర్థిక వృద్ధిని ముందుకు నడిపించే మార్గాలను అన్వేషిస్తామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఫైర్ సైడ్ చాట్‌లో తనకు ఇష్టమైన ఎఐ అప్లికేషన్ చాట్ జిపిటి లోకేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమానికి జి42 ఇండియా సిఇఓ మనుజైన్ హాజరుకాగా, ప్రైమస్ పార్టనర్స్ వైస్ ప్రెసిడెంట్ రక్ష శ్రద్ధ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా రెన్యువబుల్ ఎనర్జీ, ఇన్ ఫ్రా, డిజిటల్ గవర్నెన్స్, ఎఐ ఫస్ట్ యూనివర్సిటీ, జీనోమ్ సీక్వెన్సింగ్, క్వాంటమ్ వ్యాలీ, లాజిస్టిక్స్ రంగాల్లో పెట్టుబడులకు సంబంధించి యుఎఇ ఆర్థిక మంత్రి అబ్దుల్ బిన్ తక్ ఆల్ మరితో మంత్రి లోకేష్ చర్చించారు. ఆయా రంగాల్లో పెట్టుబడులకు యుఎఇ తరపున సహకారం అందించాల్సిందిగా కోరారు. దీనికి అబ్దుల్ బిన్ స్పందిస్తూ యుఎఇ పర్యటనకు రావాల్సిందిగా మంత్రి లోకేష్ ను ఆహ్వానించారు.

# ఉద్యోగాలు లక్ష్యంగా కార్యాచరణ

>> పెట్టుబడుల కోసం చేస్తున్న ప్రయత్నాలు కార్యరూపం దాల్చుతున్నాయి. ఈ క్రమంలో ప్రతిష్టాత్మత సంస్థలను రాష్ట్రానికి రప్పించడంలో మరో అడుగు ముందుకు పడింది. రాష్ట్రానికి కొత్తగా మరో 4 కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ప్రతిష్టాత్మక సంస్థలైన సిఫి, సత్వా, బివిఎం, ఎఎన్ఎస్ఆర్ సంస్థలు రూ.20,216 కోట్ల పెట్టుబడులకు ముందుకు వచ్చాయి.ముఖ్యమంత్రి అధ్యక్షతన సచివాలయంలో బుధవారం జరిగిన 9వ ఎస్ఐపిబి సమావేశం ఆమోదం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా 50,600 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ సందర్భంగా 20 లక్షల ఉద్యోగాల కల్పన సబ్ కమిటీకి చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్ ఈ సమావేశంలో ఆయా పెట్టుబడులు గురించి వివరించారు. ప్రతిష్టాత్మక సంస్థల రాకతో విశాఖ ఖ్యాతి మరింతగా పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ పెట్టుబడులపై ఆయా సంస్థలతో జరిపిన చర్చలు, వాటి స్థితిగతులు, బలాబలాలు వెల్లడించారు. అనంతరం సిఎం మాట్లాడుతూ... భవిష్యత్ పెట్టుబడులకు, అవసరాలకు తగ్గట్లుగా విశాఖ మాస్టర్ ప్లాన్ ఉండాలని అన్నారు. విశాఖలో భూమి లభ్యత తక్కువగా ఉందని... ఇప్పటికే అర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ సహా అనేక సంస్థలకు భూములు ఇస్తున్నామని చెప్పారు. ఈక్రమంలో విశాఖకు వచ్చే సంస్థలకు అనువైన భూమిని చూపాల్సిన అవసరం ఉందన్నారు. మౌలిక వసతుల సమస్యలు రాకుండా ప్రణాళికలు అమలు చేయాలని సిఎం ఆదేశించారు.
పూణె, బెంగుళూరు వంటి పట్టణాల్లో ట్రాఫిక్, మౌలిక సదుపాయాల సమస్యలను ఈ సందర్భంగా అధికారులు ప్రస్తావించగా... అటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. విమానాశ్రయంరైలు కనెక్టవిటీ, హైవే రోడ్లు, మెట్రో వంటి వాటిపై ముందస్తు ప్రణాళికలతో అధికారులు పనిచేయాలన్నారు. పూణె, బెంగుళూరు వంటి చోట్ల నేడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మన దగ్గర తలెత్తకుండా చూడాలన్నారు. కంపెనీలను ఏర్పాటు చేయడంతో పాటు సామాన్య ప్రజలు ఆయా ప్రాంతాల్లో నివసించడానికి అవసరమైన ఎకో సిస్టం కూడా ఉండాలనే విషయాన్ని గుర్తుపెట్టుకుని ప్రణాళికలు అమలు చేయాలని సిఎం అన్నారు.

# హాస్టళ్ల పర్యవేక్షణ

>> సవిత పాల్గొని ప్రసంగించారు. ముందుగా బిసి హాస్టళ్లు, ఎంజెపి స్కూళ్ల నిర్వహణ తీరుతెన్నులను రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ వివరించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, బిసి హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా అడ్మిషన్లు పూర్తి చేయాలని స్పష్టంచేశారు. ముఖ ఆధారిత గుర్తింపు(ఫేషియల్ రికగ్నైషన్ బేస్డ్ అటెండెన్స్ సిస్టమ్ ఎఫ్ఆర్ఎస్) ద్వారా విద్యార్థుల హాజరులో ఆటంకాలు ఏర్పడితే, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చి సమస్య పరిష్కారించుకోవాలన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా నిర్దేశించిన లక్ష్యం మేర అడ్మిషన్లు పూర్తి చేయాలని మంత్రి సవిత స్పష్టంచేశారు. బిసి హాస్టళ్ల అభివృద్ధికి సిఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగానే గతం ప్రభుత్వం పెట్టిన డైట్ బిల్లుల బకాయిలు చెల్లించడమే కాకుండా, ఎప్పటికప్పుడు డైట్ బిల్లులు చెల్లిస్తున్నామన్నారు. హాస్టళ్లలో రాత్రి సమయాల్లో హెచ్ డబ్ల్యూవోలు ఉండాలని స్పష్టంచేశారు. హాస్టళ్ల పనితీరు మరింత మెరుగుపడాలంటే నిరంతర పర్యవేక్షణ అవసరమన్నారు. మంత్రిగా తాను అన్ని జిల్లాల్లో ఉన్న బిసి హాస్టళ్లను, ఎంజేపీస్కూళ్లను ఎప్పకటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేస్తున్నట్లు వివరించారు. డిబిసిడబ్ల్యూఇఒలు, ఎబిసిడబ్ల్యూఇఒలు తరుచూ హాస్టళ్లను సందర్శించాలని, వీలైతే రాత్రి బస కూడా చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి టూర్ డైరీ రూపొందించాలని, ఆ డైరీని ప్రతి నెలా అయిదో తేదీలోగా రాష్ట్ర కార్యాలయానికి పంపించాలని తెలిపారు. హెచ్ డబ్ల్యూఎస్ లు రాత్రి సమయాల్లో హాస్టళ్లలో తప్పనిసరిగా బస చేయాల్సిందేనని మంత్రి సవిత స్పష్టంచేశారు. విద్యార్థులను బాధ్యతతో సొంత బిడ్డల మాదిరిగా చూసుకోవాలన్నారు.

# రేసులో ఆరుగురు!

>> ఊహాగానాలు జోరుగా వినిపిస్తున్నాయి. బీహార్ నుంచి ప్రధానంగా రెండు పేర్లు వినిపిస్తున్నాయి. అవే బీహార్ సిఎం నీతీశ్ కుమార్, జెడియూ ఎంపీ, ప్రస్తుత రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్. వీరిలో ఒకరికి వైస్ ప్రెసిడెంట్ పదవి దక్కొచ్చనే ప్రచారం జరుగుతోంది.బిజెపి ఉప రాష్ట్రపతి అభ్యర్థి రేసులో నీతీశ్ కుమార్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆశ్చర్యకరంగా బీహార్‌కు చెందిన బిజెపి ముఖ్య నేతలు నితీశ్ కుమార్‌ను ఉప రాష్ట్రపతి చేయాలని బహిరంగంగానే అంటున్నారు. నితీశ్ ఉపరాష్ట్రపతి అయితే దాన్ని బీహార్ అదృష్టంగా భావిస్తామని రాష్ట్రానికి చెందిన బిజెపి ఎమ్మెల్యే హరిభూషణ్ ఠాకూర్ బచౌల్ అన్నారు. అయితే ఈ ఆఫర్ నితీష్ అంగీకరించే అవకాశాలు చాలా తక్కువే. జెడియు నేతలు సైతం నితీశ్ రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటారని తేల్చిచెబుతున్నారు. ఈసారి బిహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత తమ పార్టీ నేతను సిఎం చేయాలనే లక్ష్యంతో బిజెపి ఉందని ఆ పార్టీకి చెందిన కీలక నాయకులు బహిరంగంగానే అంటున్నారు. నీతీష్ రాష్ట్ర రాజకీయాల్లో ఉండగా బిజెపి అభ్యర్థి సిఎం కావడం అసాధ్యం. అందుకే నితీశ్‌ను ఒప్పించేందుకు బిజెపి వ్యూహాత్మంగా పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఇందుకోసం నీతీశ్‌ను ఉపరాష్ట్రపతి చేసి, అతని కుమారుడు నిశాంత్ కుమార్‌ను డిప్యూటీ సిఎం చేసే అవకాశాలూ లేకపోలేదని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బీహార్‌లోని బిసి, ఇబిసి వర్గాల ఓటర్లు ఎన్‌డిఎ కూటమి వైపు నిలవడానికి ప్రధాన కారకుడు నితీశ్‌కుమార్ అని, ఎన్నికల ముంగిట ఆయన్ను బలవంతంగా దూరం చేసుకోవడానికి ఎన్డీయే కూటమి అస్సలు సాహసించదని ఇంకొందరు పరిశీలకులు తెలిపారు. నీతీశ్ ఒక్కసారిగా బీహార్ రాజకీయాలకు దూరమైతే, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ, ఇబిసి వర్గాలన్నీ లాలూ ప్రసాద్ యాదవ్, తేజస్వి యాదవ్‌ల వైపు మొగ్గు చూపే అవకాశాలు ఉంటాయన్నారు. అలా జరగాలని బిజెపి కోరుకోదు. అందుకే నితీశ్ కుమారుడి రాజకీయ భవిష్యత్‌కు సంపూర్ణ హామీ, ఆయన్ను సెంటిమెంట్‌తో ఒప్పించేందుకు బిజెపి పెద్దలు ప్రయత్నించే అవకాశాలు మెండుగా ఉన్నాయని పరిశీలకులు అంటున్నారు. నితీశ్ కుమార్ పార్టీ అయిన జెడియు నుంచి ఎంపీ, ప్రస్తుతం రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా ఉన్న హరివంశ్ నారాయణ్ సింగ్ కూడా ఉపరాష్ట్రపతి రేసులో ఉన్నారు. జేడీయూ రాజ్యసభ ఎంపీ కావడం ఈయనకు పెద్ద అడ్వాంటేజీ. ప్రధానమంత్రి నరేంద్రమోడీకి హరివంశ్ నారాయణ్ సింగ్ అత్యంత సన్నిహితంగా ఉంటారు. నితీశ్ తిరిగి ఎన్డీయేలోకి వచ్చిన తర్వాత కూడా నితీశ్‌తో కానీ, జేడీయూ పార్టీతో ఆయనకు మంచిసంబంధాలు లేవనేఅభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో హరివంశ్ నారాయణ్ సింగ్‌ను ఎంపిక చేయడం ద్వారా జెడియు అభ్యర్థిని ఎంపిక చేసినట్లు అవుతుంది, అలాగే, అతను బీహార్ కాబట్టి అది కూడా ఒక ప్లస్ పాయింట్ అవుతుంది. అన్నింటికి మించి ప్రధాని మోడీకి అత్యంత సన్నిహితుడు కావడం బిజెపికి మరింత కలిసొచ్చే అంశం. కేంద్ర ప్రభుత్వానికి విధేయులుగా ఉన్న పలువురు గవర్నర్ల పేర్లను కూడా ఉపరాష్ట్రపతి పోస్టుకు పరిశీ లిస్తున్నట్లు సమాచారం. ఈ కేటగిరి నుంచి ప్రముఖంగా వినిపిస్తున్న పేరు ఆరిఫ్ మహ్మద్ ఖాన్. ఈయన ప్రస్తుతం బీహార్ గవర్నర్‌గా ఉన్నారు. అంతకుముందు కేరళలో ఐదేళ్ల పాటు గవర్నర్‌గా సేవలు అందించారు. హిందూ పురాణాలు, గ్రంథాలపై అవగాహన కలిగిన స్కాలర్‌గా ఆరిఫ్‌కు బిజెపిలో మంచి గుర్తింపు ఉంది. ముస్లిం వర్గానికి చెందిన ఈయనను ఉప రాష్ట్రపతి చేస్తే, ముస్లింఓటర్లు పెద్దసంఖ్యలో ఉన్న బీహార్‌లో కలిసొస్తుందనే అంచనాతో ఎన్‌డిఎ కూటమి పెద్దలు ఉన్నారట. అలాగే, ఆర్‌జెడి అధినేత లాలూతో ఆరిఫ్‌కు సాన్నిహిత్యం ఉంది. అందుకే 2024లో బీహార్ గవర్నర్ కాగానే, తొలుత పట్నాలోని లాలూ ప్రసాద్ యాదవ్ నివాసానికి ఆయన వెళ్లారు. ఒకవేళ ఆరిఫ్ పేరును ఉపరాష్ట్రపతి పదవికి ఎన్‌డిఎ కూటమి ప్రతిపాదిస్తే, ఆర్‌జెడి కూడా మద్దతిచ్చే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఆరిఫ్ బిజెపిలో ఉన్నందున, బిజెపి మద్దతు ఎలాగూ ఉంటుంది. ఇటీవలే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించింది. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాతో ఆప్‌కు ఏర్పడిన వివాదం కూడా బిజెపి గెలుపునకు, ఆప్ ఓటమికి ఒక కారణంగా విశ్లేషకులు చెబుతున్నారు. ఆప్ సర్కారు తీసుకున్న అనేక నిర్ణయాలను తన విచక్షణాధికారలతో లెఫ్టినెంట్ గవర్నర్ తోసిపుచ్చిన సందర్భాలు ఉన్నాయి. నిధుల వినియోగం విషయంలో ఆప్ సర్కార్‌ను చాలా కట్టడి చేశారన్న వార్తలు అప్పట్లో వచ్చాయి. ఆప్ విషయంలో దూకుడు వెళ్లిన వీకే సక్సేనా కేంద్ర సర్కారు, ముఖ్యంగా ప్రధాని మోదీ దృష్టిలో పడ్డారు. అందుకే ఉపరాష్ట్రపతి పదవికి సక్సేనా పేరును పరిశీలిస్తారనే అంచనాలు వెలువడుతున్నాయి. ఆగస్టు 6తో ముగియ ఆర్టికల్ 370 రద్దు అయిన ఏడాది తర్వాత జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా మనోజ్ సిన్హా బాధ్యతలు చేపట్టారు. నాటి నుంచి కశ్మీరు పాలనలో తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్నారు. ఆయన పదవీకాలం ఈ ఏడాది ఆగస్టు 6తో ముగియనుంది. అందుకే మనోజ్ సిన్హా పేరును ఉపరాష్ట్రపతి పదవికి పరిశీలిస్తారనే టాక్ వినిపిస్తోంది. ఈయన గతంలో బిజెపి జాతీయ కౌన్సిల్‌లో సభ్యుడిగా వ్యవహరించారు. ప్రధాని మోడీ తొలి కేంద్ర కేబినెట్‌లో కేంద్ర సహాయమంత్రిగానూ సేవలను అందించారు.
ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక విషయంలో బిజెపి అనూహ్య నిర్ణయాన్ని తీసుకునే అవకాశాలూ లేకపోలేదు. కాంగ్రెస్ నుంచి ఎంపీగా గెలిచిన సీనియర్ నేత శశిథరూర్ పేరును ఈ పదవికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ పరిశీలించే ఛాన్స్ ఉందనే ప్రచారం జరుగుతోంది. గతఏడాది కాలంగా కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉంటున్న శశిథరూర్, త్వరలోనే బిజెపిలో చేరుతారనే ఊహాగానాలు కూడా వెలువడుతున్నాయి. ఈ మధ్య కాలంలో బిజెపి నాయకులు థరూర్‌కు మద్దతుగా మాట్లాడుతుండగా, కాంగ్రెస్ నాయకులు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. కొన్ని నెలల క్రితం కేరళలో జరిగిన ఒక బహిరంగ సభా వేదికపై, కేవలం థరూర్‌తో ప్రధాని మోడీ కరచాలనం చేశారు. అప్యాయంగా పలకరించారు.
ఈవివరాలతో ట్వీట్ సైతం చేశారు. ప్రపంచ దేశాల్లో పర్యటించి ఆపరేషన్ సిందూర్ గురించి వివరించేందుకు ఇటీవలే కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష ఎంపీలతో కమిటీలను ఏర్పాటు చేసింది. వీటిలో ఒక కమిటీకి నేతృత్వం వహించే అవకాశాన్ని శశిథరూర్‌కు ప్రధాని మోడీ కల్పించారు. లోక్‌సభలో స్పీకర్ అధికార పార్టీకి చెందినవారు ఉంటే, డిప్యూటీ స్పీకర్ ప్రతిపక్షాల నుంచి ఉండటం ఆనవాయితీ. అయితే మోడీ సర్కారు లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్‌ను నియమించకుండా ఇప్పటికే అపవాదును మూటగట్టుకుంది. ఆ అపవాదును తొలగించేందుకు ప్రధాన ప్రతిపక్షానికి చెందిన థరూర్‌ను వైఎస్ ప్రెసిడెంట్ చేసినా చేయొచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

## వారం - వర్జ్యం

24-07-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, దక్షిణాయనం
గ్రీష్మ ఋతువు
అమావాస్య రా.12.43
పునర్వసు సా.4.47
వర్జ్యం : రా.12.33-2.06
దు.ఉ.10.05-10.57, 2)మ.3.16-సా.4.08
రాహుకాలం – మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** జీవిత భాగస్వామి సలహాతో ముందుకు సాగుతారు. సంతానం సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు.

**వృషభం :** అనుకొని అవకాశాలు లభిస్తాయి. వీటిని సద్వినియోగం చేసుకోండి. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**మిథునం:** భాగస్వామ్య వ్యాపారాలలో ఏర్పడిన తగాదాలు పరిష్కరించు కొంటారు. ఆరోగ్యసమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**కర్కాటకం :** బంధువుల నుండి శుభ వార్తలు అందుకొంటారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**సింహం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. కొత్త రుణాల వేట సాగిస్తారు.

**కన్య :** ముఖ్యమైన కార్యక్రమాలలో జాప్యం జరిగినా సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు.

**తుల :** షేర్లు, భూములు క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. సంతానమునకు నూతన విద్యావకాశాలు.

**వృశ్చికం:** ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. వివాహ, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. కోపతాపాలకు దూరంగా ఉండండి.

**ధనుస్సు:** పారిశ్రామిక, రాజకీయ వర్గాల వారు అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. గృహనిర్మాణ యత్నాలు సాగిస్తారు.

**మకరం:** వృత్తి, వ్యాపారాలలో క్రమేపి అభివృద్ధి సాధిస్తారు. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**కుంభం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. ఆస్తి విషయాలలో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు.

**మీనం :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. దూరప్రాంతాల నుండి వచ్చిన వార్తవల్ల కొంత ఊరట చెందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పవన్‌పై క్రిమినల్ రివిజన్ కేసుకు నంబరు ఇవ్వండి

## -రిజిస్ట్రీకి హైకోర్టు ఆదేశం

**విజయవాడ,జులై 23,ప్రభాతవార్త ప్రతినిధి:** వారాహి యాత్ర సందర్భంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాలెంటీరలపై చేసిన వ్యాఖ్యల విషయంలో దాఖలైన క్రిమినల్ రివిజన్ కేసుకు నెంబరు కేటాయించాలని రిజిస్ట్రీని హైకోర్టు ఆదేశించింది.నిఘా వర్గాల సమాచారం మేరకు...వాలంటీర్లు సేకరిస్తున్న సమాచారం కొంత మంది అసాంఘిక శక్తుల చేతుల్లోకి వెళ్ళి మహిళలను అపహరిస్తున్నారన్నారని అప్పట్లో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై నాటి వైకాపా ప్రభుత్వం గతేడాది ఫిబ్రవరిలో గుంటూరు న్యాయస్థానంలో క్రిమినల్ కేసును దాఖలు చేసింది. కేసు వేయడానికి అప్పట్లో ఆమోదం తెలిపిన ఐదుగురు వాలంటీర్లు...పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలతో తమ ప్రతిష్టకు భంగం కల్గలేదంటూ తాజాగా అఫిడవిట్ వేశారు. వైకాపా నేతలు తమ నుంచి సంతకాలు తీసుకొని కోర్టులో పిటీషన్ వేశారంటూ న్యాయాధికారి ఎదుట వాంగ్మూలం కూడా ఇచ్చారు. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణపై ప్రాసిక్యూషన్ ఉపసంహారించుకునేందుకు అనుమతించాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ గుంటూరు కోర్టులో పిటీషన్ వేశారు. విచారణ జరిపిన గుంటూరు నాలుగో అదనపు జిల్లా జడ్జి...అందుకు అనుమతిస్తూ గతేడాది నవంబరు 18 ఉత్తర్వులిచ్చారు. దీన్ని సవాలు చేస్తూ కె.సరళ,మరో ముగ్గురు హైకోర్టులో క్రిమినల్ రివిజన్ కేసును దాఖలు చేశారు. ఈ పిటీషన్‌కు నెంబరు కేటాయించేందుకు హైకోర్టు రిజిస్ట్రీ నిరాకరించడంతో వ్యవహారం న్యాయమూర్తి వద్దకు చేరింది. విచారణలో పిటీషన్ల తరపున న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ వాదనలు వినిపించారు.

# బోగస్ ధ్రువీకరణ పత్రాలు రద్దు

**- వైకల్య శాతం మారిన వారికి 25 నుంచి సచివాలయాల్లో 'సదరం'**

**విజయవాడ,జూలై23,ప్రభాతవార్తప్రతినిధి:** అర్హత లేకున్నా దివ్యాంగుల క్యాటగిరిలో పింఛను పొందుతున్న 1.08 లక్షల మంది బోనస్ సదరం ధృవీకరణ పత్రాలు రద్దు కానున్నాయి. తదుపరి వీరి పింఛన్లను తొలగించనున్నారు. వైద్య బృందాలను నియమించి ప్రభుత్వం చేపడుతున్న తనిఖీలో వైకల్యశాతం ప్రస్తుతం ఉన్న దాని కంటే మారిన వారికి కొత్తగా మళ్లీ సదరం ధృవీకరణ పత్రాలు జారీ చేయనున్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి గ్రామ,వార్డు సచివాలయాల్లో తాజాగా వైద్యులు నిర్ధారించిన వైకల్యశాతంతో కూడిన సదరం ధృవీకరణ పత్రాలు అందుబాటులో ఉండను న్నాయి. ఉచితంగానే వీటిని లబ్ధిదారులకు అందించనున్నారు. పింఛను అందించేందుకు ప్రభుత్వం నిర్ధేశించిన 40 శాతం కంటే తక్కువ వైకల్య శాతం ఉన్నట్లు తనిఖీలో నిర్ధారించిన వారికి అసెస్‌మెంట రిపోర్టును అందిస్తారు.



ఫిక్కీ మహిళా పారిశ్రామిక వేత్తలతో లక్ష్మీశ

# పి4లో మహిళా పారిశ్రామికవేత్తలు భాగస్వాములుకండి

**:ఎన్టీఆర్‌జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**- ఫిక్కీమహిళల మార్గదర్శనంతో బంగారు కుటుంబాలకు ఆసరా**

**విజయవాడ,జూలై23,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనాన్ని కొనసాగిస్తున్న నిరుపేదలకు ఆసరాను అందించి, జీవితంలో స్థిరపడేలా ఫిక్కీ మహిళాపారిశ్రామికవేత్తలు మార్గదర్శకులుగా నిలవాలని.. ప్రభుత్వం పేదరికాన్ని నిర్మూలించాలనే ఉద్దేశంతో అమలుచేస్తున్న పీ4 విధానంలో భాగస్వాములుగా ముందుకురావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు. ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ (ఎఫ్‌ఎల్‌వో) విజయవాడ ప్రతినిధులతో బుధవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో పీ4 విధానం అమలుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదరికాన్ని సమూలంగా నిర్మూలించి, 2047 నాటికి స్వర్ణాంధ్రను సాధించాలనే లక్ష్యంతో పీ4 విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పేదలు పూర్తిస్థాయిలో పేదరికం నుంచి బయటపడలేకపోతున్నారనే విషయాన్ని గుర్తించి, పీ4 విధానంలో మార్గదర్శులు ద్వారా నిరుపేదలైన బంగారు కుటుంబాలను ఎంపిక చేసుకొని వారిని దత్తత తీసుకోవడం ద్వారా ఆయా కుటుంబాలు వారు ఆర్థికంగా, కుటుంబ పరంగా ఆశించిన స్థాయిలో ఆర్థిక, ఆరోగ్య పరిపుష్టిని సాధించేవరకు చేయూతనివ్వడం ముఖ్య ఉద్దేశమన్నారు. పీ4 విధానం ద్వారా బంగారు కుటుంబాన్ని ఎంపిక చేసుకొని ఆ కుటుంబంవారు ఎదుర్కొంటున్న సమస్యలను గమనించి విద్య, వైద్యం, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాల్లో ఆసరా ఇచ్చేందుకు ఆర్థిక పరిపుష్టి సాధించిన వారు మార్గదర్శులుగా ముందుకురావాలని సూచించారు. జిల్లాలో 86 వేల బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని, ఇప్పటికే దాదాపు 3,700 మంది మార్గదర్శులు ముందుకురావడం అభినందనీయమన్నారు. ఎఫ్‌ఎల్‌వో మహిళా పారిశ్రామికవేత్తలు.. సామాజిక దృక్పథంతో నిరుపేదలను ఆదుకోవడం ద్వారా రాష్ట్రాభివృద్ధిలో తమవంతు సహకారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం ఆశించిన ఫలితాల సాధనకు పీ4 విధానంలో భాగస్వాములై బంగారు కుటుంబాలకు ఆసరా అందించాలని కలెక్టర్ లక్ష్మీశ మహిళా పారిశ్రామికవేత్తల దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఎఫ్‌ఎల్‌వో ప్రతినిధులు స్పందిస్తూ తమ సంస్థ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు.

# తిరుమల సమాచారం

## ఆగస్ట్ 4,5 తేదీల్లో ఆన్‌లైన్‌లో మొబైల్‌ఫోన్‌లు ఈ వేలం

**తిరుమల,జూలై 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి ఆలయంతోబాటు ఇతర అనుబంధ ఆలయాల్లో భక్తులు కానుకలుగా సమర్పించిన ఉపయోగించినవి, పాక్షికంగా దెబ్బతిన్న 73 లాట్ల మొబైల్‌ఫోన్‌లు ఈ వేలం ద్వారా విక్రయిస్తున్నట్లు టిటిడి ప్రకటించింది. ఆన్‌లైన్‌ద్వారా వేలం వేయనున్నారు. అన్ని రకాల మొబైల్‌ఫోన్లు ఉన్నాయి .ఆసక్తి ఉన్న బిడ్డర్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఈ కొనుగోలు పోర్టల్‌లో రిజిష్టర్‌అయి వేలంలో పాల్గొనడానికి అర్హులు. ఇతర వివరాలకు 0877-2264429 నంబర్‌కు కార్యాలయం పనివేళల్లో సంప్రదించాలి.



## 25,26తేదీల్లో టిటిడి జూనియర్ కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్లు

**తిరుమల,జూలై 23ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలో తిరుపతిలో నడుస్తున్న జూనియర్ కళాశాలల్లో ఇంటర్‌మీడియెట్ ప్రథమసంవత్సరంలో చేరడానికి ఈనెల 25,26 తేదీల్లో స్పాట్‌అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు టిటిడి తెలిపింది. టిటిడి ఆధ్వర్యంలోని ఎస్వీ జూనియర్‌కళాశాల, పద్మావతి జూనియర్ కళాశాలల్లో ఈ ఏడాది స్పాట్ అడ్మిషన్లకు టిటిడిలో పనిచేస్తున్న శాశ్వత ఉద్యోగులు పిల్లలు, బాలమందిర్‌పిల్లలు, ఇదివరకే ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేసుకుని సీటు వచ్చి వివిధ కారణాలతో మూడు విడతల్లో కౌన్సిలింగ్‌కు హాజరుకానివారు ,తిరుపతి స్థానికులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. 550 పైబడి మార్కులు వచ్చిన విద్యార్థులు 25వతేదీ, 450 మార్కుటు కంటే తక్కువ వచ్చిన వారు 26వతేదీ హాజరుకావాలి. మార్కుల ప్రాతిపదికన సీట్లు కేటాయింపు ఉంటుంది. హాస్టల్ వసతి స్పాట్ అడ్మిషన్‌ల విద్యార్థులకు కేటాయించరు. ఆసక్తి అర్హులైన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లకు హాజరుకావచ్చని టిటిడి తెలిపింది.

## సంక్షేమం, అభివృద్ధితో ప్రజలు సంతోషం

**- అసెంబ్లీ డిప్యూటి స్పీకర్ రఘురామకృష్ణమరాజు**

**తిరుమల,జూలై 23ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఏడాది కూటమి ప్రభుత్వం పాలనలో సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్ళులాగా జరుగుతున్నాయని, రాష్ట్రప్రజలు ఆర్థికంగా ముందుకు వెళ్ళేందుకు పథకాలు అమలుతో సంతోషంగా ఉన్నారని అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణమరాజు తెలిపారు. దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు రాష్ట్రప్రజలపై మెండుగా ఉండాలని వేడుకున్నారు. రఘురామకృష్ణమరాజు కుటుంబంతో కలిసి బుధవారం వేకువజామున తోమాల సేవలో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి తోమాలసేవలో శ్రీవారి ఆశీస్సులందుకున్నారు. తిరుమలేశుని దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితుల నుండి వేదాశీర్వచనం అందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. దేవదేవుని తోమాల సేవలో పాల్గోనడం ఆనందం కలిగించిందన్నారు.



# పేదలకు బర్డ్‌లో శస్త్రచికిత్సలు

**- దాతల నుండి విరాళాల సేకరణకు టిటిడి అనుమతి**

**- బర్డ్ ఆస్పత్రికి పూర్వవైభవం తీసుకురావాలి - టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు**



**తిరుమల,జూలై 23ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచవ్యాప్తంగా శస్త్రచికిత్సల్లో ఖ్యాతిగడించిన తిరుపతిలో తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న బర్డ్ ఆస్పత్రిలో పేదలకు ఉచితంగా శస్త్రచికిత్సలు అందించే దిశగా చూడాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సూచించారు. ఇందుకు దాతల నుండి విరాళాలు సేకరించాలని అధికారులకు నిర్దేశం చేశారు. బర్డ్‌లో పలు రకాల వైద్యసేవలకు గ్రామీణ ప్రాంత రైతులకు, నిరుపేదలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఛైర్మన్ బర్డ్ డైరెక్టర్ డాక్టర్ గూడూరు జగదీశ్‌కు సూచించారు. తిరుపతి బర్డ్ ఆస్పత్రి నిర్వహణ, నిధుల సమీకరణ, అత్యుత్తమ వైద్యసేవలు, శస్త్రచికిత్సలపై సోమవారం తిరుపతి పద్మావతి విశ్రాంతి భవనంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు, బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు, టి.జానకిదేవి,వర్చువల్‌గా డాక్టర్ అదిత్‌దేశాయ్ ,జెఇఒ వీరబ్రహ్మం, బర్డ్ డైరెక్టర్ డాక్టర్ గూడూరు జగదీశ్, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సమీక్షచేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ టిటిడి ఆధ్వర్యంలోని బర్డ్ ఆస్పత్రిలో అవసరమైన మేరకు శస్త్రచికిత్సలను త్వరగా నిర్వహించాలని, ఈ సమయాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా బర్డ్‌కు ప్రఖ్యాతలున్నాయని, గత కొంతకాలంగా బర్డ్ ఆస్పత్రి నిర్వహణ నిర్వీర్యం అయ్యిందని ఆవేదన వెలిబుచ్చారు. తిరిగి పూర్వవైభవం తీసుకురావాలని కోరారు. బర్డ్‌లో వైద్యసేవలకు పేదలకు తగిన ప్రాధాన్యత నివ్వాలని ఛైర్మన్ కోరారు. అవపరమైన మౌళిక సదుపాయాలు,వైద్యులు, సిబ్బంది,మందులు పరికరాలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మోకాలిమార్పిడి తదితర శస్త్రచికిత్సలకు ఉపయోగించే అవసరమైన విదేశీ పరికరాలను మరింత నాణ్యతగా ఉండేవాటిని ఎంపిక చేసి, మనదేశ ధరలకు అనుగుణంగా సేకరించాలని సూచించారు. టిటిడి ఇఒ శ్యామలరావు మాట్లాడుతూ తిరుపతిలోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో చిన్నపిల్లల గుండె శస్త్రచికిత్సలకు దాతలు విరాళం ఇచ్చే ఆపన్నహృదయం పథకం ఉందని, దీనిలాగే బర్డ్‌లో కూడా పేదవర్గాల వారికి శస్త్రచికిత్సలు చేసేందుకు దాతలు నుండి విరాళాలు సేకరించాలని జెఇఒ,ఎఫ్ఎసిఎఒకు సూచించారు.

## గిరిజన ప్రాంతాల అభివృద్ధికి విప్లవాత్మక ఆదికర్మయోగి కార్యక్రమం : మంత్రిగుమ్మిడి సంధ్యారాణి



**విజయవాడ,జూలై23,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ విప్లవాత్మక ఆదికర్మయోగి కార్యక్రమాన్నిఅన్ని జిల్లాల్లో సమర్థవంతంగా అమలు చేయాలనే లక్ష్యంతో ఉన్నామని స్త్రీ, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. విజయవాడ బుధవారం "ఆదికర్మయోగి" కార్యక్రమంపై మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం రూ.8.80 లక్షలు మంజూరు చేసిందన్నారు.. ఒక్కో మాస్టర్ ట్రైనర్‌కు ..5,500 చొప్పున సహాయం అందించాం. మొత్తం 40 మంది శిక్షణ పొందుతున్నారన్నారు.'గిరిజనుల సశక్తీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఆదికర్మయోగి కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేస్తాము. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలోని ప్రజల అభిప్రాయాలను స్వీకరించి, వారి సమస్యలపై ప్రభుత్వంతో నేరుగా చర్చించే అవకాశాన్ని కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ప్రధానంగా గిరిజన గ్రామాల అభివృద్ధి దిశగా ప్రజల్లో చైతన్యం పొందేందుకు రూపొందించబడింది. ప్రజల సమస్యలు, అవసరాలు ప్రభుత్వానికి అందేలా చేసేందుకు, పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా ఇది ముందడుగు. మన లక్ష్యం 2047 నాటికి సమగ్ర అభివృద్ధి. అందుకు తగిన విధంగా గ్రామ, మండల, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలలో మార్గదర్శక బృందాలను ఏర్పాటు చేస్తున్నాం. మొదటిగా రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసిన మందికి బెంగళూరులో శిక్షణ ఇచ్చాం. తరువాత వారు జిల్లాల ఎంపికైన అధికారులకు శిక్షణ ఇస్తున్నారు. అలాగే మండల స్థాయిలో అనుభవం ఉన్న అధికారులను ఎంపిక చేసి వారి ద్వారా గ్రామస్థాయిలో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నాం.

## తిరుపతి శివార్లలో మత్తు ఇంజక్షన్ల కలకలం

**మాత్రలు కరిగించి ఇంజెక్షన్‌ల రూపంలో - డ్రోన్‌కెమెరాకు చిక్కిన బాలురు**

**తిరుపతి,జూలై 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి ప్రజలేగాక పోలీసుయంత్రాంగం కూడా విస్తుబోయేలా ఇద్దరు బాలురు ఏకంగా మాత్రలు కరిగించి ఆ ద్రవాన్ని ఇంజెక్షన్‌ల రూపంలో వేసుకుంటూ మత్తుకు బానిసైనట్లు పోలీసులు కనుగోన్నారు. తిరుపతి శివార్లలో అసాంఘిక కార్యకలాపాలు, మాదకద్రవ్యాలు, గంజాయి, వేశ్యాగృహాలపై నిఘాకోసం అమలుచేసిన అధునాతన డ్రోన్‌కెమెరాల్లో తిరుచానూరు శివార్లలోని ఓ ఖాళీస్థలంలో ఇద్దరు బాలురు మత్తుఇంజెక్షన్‌లు వేసుకుంటూ బుధవారం మధ్యాహ్నం పోలీసు కెమెరాకు జిక్కారు. దీంతో వెంటనే ఆ ప్రాంతానికి తిరుపతి జిల్లా ఎస్పీ స్పెషల్ పార్టీ పోలీసులు, రూరల్ సిఐ చిన్నగోవిందు చేరుకుని డ్రోన్‌కెమెరా చూపిన చోట ఇద్దరు యువకులు ఇంజక్షన్‌లతో పట్టుబడ్డారు. ఏకంగా మత్తు ఇంజక్షన్‌లను కలిగివుండటంతో పోలీసులు ఆందోళనకు గురయ్యారు. తిరుపతి జిల్లాలో గంజాయి, బంగాకు వంటి మత్తుపదార్థాలు,మాదకద్రవ్యాల పై జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ప్రత్యేక నిఘా ఉంచారు. ఈ నిఘాతో తిరుపతిలో దాదాపు గంజాయి అక్రమరవాణా, విక్రయాలకు అడ్డుకట్టపడింది. ఈ సమయంలో ఇద్దరు బాలురు మత్తుకోసం ఏకంగా మాత్రలు కరిగించి ఆ ద్రవాన్ని ఇంజక్షన్‌ల రూపంలో ఎక్కించుకోవడం సంచలనంగా మారింది. ఇదో కొత్తరకం మత్తునిచ్చేదిగా పోలీసులు గుర్తించారు. మత్తు ఇంజక్షన్ వేసుకున్న బాలురు సైకోలుగా వెకిలిచేష్టలు నవ్వడం, పరుగులుతీయడం చేశారు. మత్తుకు అలవాటుపడిన బాలురు వారి మెదడు పాదరసంగా పనిచేస్తుందని వైద్యులు చెబుతూన్నారు. సంఘటనాస్థలికి చేరుకున్న తిరుపతి రూరల్ ఎంఆర్‌పల్లి సిఐ చిన్నగోవిందు సిబ్బంది బాలురును అదుపులోకి తీసుకున్నారు. విచారణలో తిరుపతి లింగేశ్వర్‌నగర్‌కు చెందిన వారుగా తేలింది. వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి పంపామని చెబుతున్నారు. అయితే కేసు నమోదు చేయకుండా వదిలినా వారిపై నిఘా ఉంటుందని తెలిపారు.

## ప్రతిభ ఆధారంగానే క్రీడా కార్యదర్శుల నియామకం

**విజయవాడ.జూలై23,ప్రభాతవార్తప్రతినిధి:** జిల్లా స్థాయి క్రీడా కార్యదర్శులను ప్రతిభ ఆధారంగా నియమించేందుకు పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఎంపికైన వారు రెండేళ్ళ పాటు ఈ పదవిలో కొనసాగుతారు. గతంలో కార్యదర్శిగా పనిచేసిన వారికి ఈ సారి అవకాశం ఇవ్వరు. కార్యదర్శులుగా ఎంపిక కావడానికి వంద మార్కులను పాయింట్లు ఇస్తారు. సర్వీసుకు ఏడాదికి ఒక పాయింటు చొప్పున గరిష్టంగా 25 పాయింట్లు ఇస్తారు. అర్హతలకు ఐదు,అదనపు అర్హతలకు ఐదు,వ్యక్తిగతంగా క్రీడల్లో సాధించిన పతకాలకు 20,గతంలో క్రీడల నిర్వహణలో చూపిన నైపుణ్యాలకు ఐదు,విద్యార్థులు సాధించిన విజయాలపరంగా 30,పాఠశాల అభివృద్ధికి చేసిన కృషికి ఐదు,పాఠశాల విధుల్లో చూపిన నిబద్ధతకు ఐదు పాయింట్ల చొప్పున కేటాయిస్తారు. మహిళా టీచర్లకు ప్రోత్సాహకంగా అదనంగా 10 పాయింట్లు ఇస్తారు. ఈ పాయింట్లలో ఎక్కువ సాధించిన వారిని జిల్లా స్థాయి క్రీడా కార్యదర్శులుగా నియమించాలని జిల్లా విద్యాధికారులను డైరెక్టర్ విజయరామరాజు ఆదేశించారు. ఎంపికైన వారి జాబితాను ఆగస్టు 8 లోపు డైరెక్టరేట్‌కు సమర్పించాలని పేర్కొన్నారు.

## ఎంబిబిఎస్,బిడిఎస్ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**విజయవాడ.జూలై23,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రస్తుత విద్యా సంవత్సరానికి రాష్ట్రం లోని మెడికల్ దంత వైద్య కళాశాల్లో ఎబబీబీఎస్/బీడీఎస్ కన్వీనర్ కోటా సీట్ల భర్తీకి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. నట్ యూజీ ప్రవేశ పరీక్ష రాసి స్థానిక ర్యాంకులు సాధించిన అభ్యర్థులు ఈ నెల 23వ తేదీ ఉదయం 9 నుంచి 29న రాత్రి 9 గంటల వరకు ధరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకొని పూరించి పంపాలి.అపరాధ రుసుం (రూ.20వేలు) తో ఈ నెల 30న ఉదయం 7 నుంచి 31 రాత్రి 8 గంటల్లోగా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు.విజయవాడ సిథ్ధార్థ ప్రభుత్వ వైద్య కళాశాలలోని 175 ఎంబీబీఎస్ సీట్లకు 18 శాతం ఆల్ ఇండియా కోటా,15 శాతం అన్ రిజర్వుడు క్యాటగిరీకి పోగా మిగిలిన సీట్లను ఆంధ్రా పరిధి 65-62 శాతం ఎస్వీయూ పరిధికి 34.38 శాతం కేటాయిస్తారు.లోకల్ క్యాటగిరీ కిందకు వచ్చే అభ్యర్థులు వరుసగా నాలుగేళ్ళు (9వ తరగతి నుంచి ఇంటర్) ఆయా ప్రాంతం లోని విద్యాసంస్థల్లో చదివి ఉండాలి. ఏ ఒక్క ఏడాది ఇతర రాష్ట్రాల్లో చదివినా లోక్ ప్రాధాన్యం కోల్పోతారు.కొన్ని ప్రైవేటు వైద్య కళాశాలలకు జాతీయ వైద్య కమీషన్ అనుమతులు ఇవ్వకపోవడంతో సీట్లు పెండింగ్‌లో ఉన్నాయి.

ఈ ఏడాది విశాఖపట్నం లోని గాయత్రి విద్యా పరిషత్‌కు ఇంకా అనుమతులు రాలేదు. ఫీజుల మార్గదర్శకాలు ఇంకా విడుదల కావాల్సి ఉంది. విశ్వవిద్యాలయం మార్గదర్శకాలపై అభ్యంతరాలుంటే 89787-80501, 79977-10168 నంబర్లకు, సాంకేతిక సమస్యలు తలెత్తితే 90007-80707కు ఫోన్ చేయవచ్చు.

# 79వ స్వాతంత్ర్య దినోత్సవం ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష



**విజయవాడ,23 జూలై:**ఆగస్టు 15వ తేదీన నిర్వహించనున్న 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఈసారి రాష్ట్ర రాజధాని అమరావతిలోనే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు.ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్ర సచివాలయం వెనుక వైపున ఇటీవల పి4,ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకులు నిర్వహించిన ప్రాంతంలో స్వాంత్రంత్ర్య దినోత్సవ వేడుకలను జరపాలని ప్రభుత్వం నిర్ణయించిందని కావున అందుకు అనుగుణంగా తగిన పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.రాజధాని నడిబొడ్డు ప్రాంగణంలో తొలిసారిగా రాష్ట్ర వేడుకైన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మరీ ముఖ్యంగా బహిరంగ ప్రాంతంలోను వర్షాకాలంలోను నిర్వహించనున్నందున ఈకార్యక్రమం విజయవంతానికి మరింత కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సిఎస్ విజాయనంద్ అధికారులకు స్పష్టం చేశారు. రానున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించి ఆయా శాఖల పరంగా చేయాల్సిన ఏర్పాట్లను ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేని రీతిలో పటిష్టంగా చేపట్టాలని సిఎస్ విజయానంద్ అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా వర్షాకాలమైనందున వేడుకల నిర్వహణకు తగిన రీతిలో ప్రాంగణమంతా లెవెలింగ్ చేయడంతో పాటు ప్రధాన వేదిక తోపాటు,ఇతర సీటింగ్ ఏర్పాట్లు వద్ద జర్మన్ టెంట్లు వేయించాని,వాహనాల పార్కింగ్ కు తగిన ఏర్పాట్లు చేయాలని సిఆర్డిఏ కమీషనర్ కన్నబాబును ఆదేశించారు.ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అదనపు డిజిపి మదుసూదన్ రెడ్డిని ఆదేశించారు.

## అటవీశాఖలో సెక్షన్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**- 28 నుంచి దరఖాస్తుల స్వీకరణ**

**విజయవాడ, జూలై23 ,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అటవీశాఖలో 100 సెక్షన్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్(ఏపీపీఎస్సీ) మంగళవారం నోటిఫికేషణ్ విడుదల చేసింది. ఈ నెల 28 నుంచి వచ్చే నెల 17 వరకు ధరఖాస్తులు స్వీకరించనుంది. 2025 సెప్టంబరు 7న ఆఫ్‌లైన్‌లో ప్రాథమిక పరీక్ష జరుగనుంది. ప్రధాన పరీక్ష తేదీ తర్వాత వెల్లడిస్తారు. అర్హతలు, సిలబస్, మెడికల్ టెస్ట్ తదితర పూర్తి వివరాలు ఏపీపీఎస్సీ వెబ్‌సైట్లో ఉన్నాయని కార్యదర్శి రాజబాబు ఓ ప్రకటనలో తెలిపారు. అటవీ శాఖలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్,అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగాల భర్తీ(మొత్తం పోస్టులు 691)కి ఈ నెల 14న నోటిఫికేషన్ ఇచ్చింది. ఏపీపీఎస్సీ నుంచి త్వరలో మరిన్ని నోటిఫికేషన్‌లు వచ్చే అవకాశం ఉంది.

## రైల్వే ఎఎస్‌ఎం పరీక్ష ప్రశ్నా పత్రం లీకేజీ కేసు పూర్వాపరాలు

**గుంతకల్లు రైల్వే, జూలై 23,ప్రభాతవార్త** రెండు దశాబ్దాల క్రితం రైల్వేలో సంచలనం సృష్టించిన ప్రొబేషనరీ ఏఎస్ఎం పదోన్నతుల పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ కుంభకోణం కేసు దర్యాప్తు, విచారణలు పూర్తై నింధితులకు ఎట్టకేలకు శిక్ష పడింది. ఈ కేసులో నింధితులలో ఉన్న ఓ ప్రైవేటు వ్యక్తి కేసు ట్రైల్స్ జరుగుతున్న సమయంలో మృతిచెందగా మిగిలిన నాటి 8మంది రైల్వే సిబ్బందిపై నేరారోపణలు రుజువు కావడంతో సిబిఐ కేసుల ప్రత్యేక న్యాయస్థానం జైలు శిక్షను విధించింది. ఈ కేసుకు సంబంధించిన పూర్వాపరాలు ఇలా వున్నాయి. పశ్చిమ రైల్వే బరోడా డివిజన్‌లో 2002ఆగస్టులో జరిగిన పదోన్నతుల పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ కేసులో 8మంది రైల్వే సిబ్బందిపై నేరారోపణలు రుజువు కావడంతో ఒక్కొక్కరికి ఐదేళ్ల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరిపై రూ.5లక్షల జరిమానా విధిస్తూ అహ్మదాబాద్ సిబిఐ ప్రత్యేక న్యాయమూర్తి తీర్పు ఇచ్చినట్లు సిబిఐ/రైల్వే వర్గాలు తెలిపాయి. పశ్చిమ రైల్వే బరోడా డివిజన్‌లో 2002ఆగస్టు 18న నిర్వహించనున్న రైల్వే ప్రొటేషనరీ సహాయ స్టేషన్ మాస్టర్ పదోన్నతి పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రం లీక్ చేసేందుకు రైల్వే సిబ్బంది, పలువురు ప్రైవేటు వ్యక్తులు నుంచి రూ.50వేల నుంచి లక్ష వరకు నింధితులు అక్రమంగా వసూలు చేసినట్లు ఆరోపిస్తూ అహ్మదాబాద్ చీఫ్ విజిలెన్స్ ఇన్స్‌స్పెక్టర్ చేసిన ఫిర్యాదు మేరకు 2002ఆగస్టు 17న సిబిఐ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి 2003జూలై 28న చార్జిషీట్ దాఖలు చేసింది. అహ్మదాబాద్‌లోని సిబిఐ కేసుల ప్రత్యేక న్యాయస్థానం విచారణలో 8మంది నింధితులు అక్రమార్గనకై నేరపూరిత కుట్ర నేరానికి పాల్పడినట్లు నేరారోపణలు రుజువు అయ్యాయన్నారు.

## 6 మిలియన్ టన్నుల సిమెంట్ ఉత్పత్తి చేస్తున్న దాల్మియా భారత్!

**విజయవాడ, జూలై 23,ప్రభాతవార్తప్రతినిధి::** భారత్‌లో నాల్గవ అతిపెద్ద సిమెంట్ తయారీ సంస్థ అయిన దాల్మియా భారత్ లిమిటెడ్ (డిబిఎల్), ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడపలో ఉన్న తమ సమగ్ర కర్మాగారంలో 3.6 మిలియన్ టన్నుల క్లింకర్ సామర్థ్యాన్ని 6.0 మిలియన్ టన్నుల సిమెంట్ సామర్థ్యాన్ని విస్తరించనున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే 3.6 మిలియన్ టన్నుల గ్రైండింగ్ సామర్థ్యానికి అదనంగా ఉంటుంది. రూ. 3,287 కోట్ల వ్యూహాత్మక పెట్టుబడితో ఈ విస్తరణ దాల్మియా భారత్ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి మరియు ప్రాంతీయ ఆర్థిక పురోగతికి నిబద్ధతను ప్రతిబింబిస్తుందని సంస్ద ఎండీ పునీత్ దాల్మియా హరిత పరిశ్రమగా మోడల్‌గా అభివృద్ధి చేయబడే ఈ యూనిట్ ఆధునిక సాంకేతికత, శక్తి సామర్థ్యం గల ప్రక్రియలు, మరియు ఈఎస్జి ఆధారిత పద్ధతులను సమన్వయం చేయనుంది. శ2నీ28 రెండో త్రైమాసికం నాటికి ఈ ప్రాజెక్ట్ పూర్తవుతుందని ఆశించబడుతోంది. ఇది దాదాపు 5,000 ప్రత్యక్ష ,పరోక్ష ఉద్యోగాలను కల్పించి, కడపతో పాటు మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలను ఉత్తేజితం చేస్తుంది. 75 మిలియన్ టన్నుల సిమెంట్ సామర్థ్యాన్ని సాధించాలనే దాల్మియా భారత్ అభిలాషకు మార్గం సిద్ధం చేస్తోంది.ఆంధ్రప్రదేశ్‌పై మాకున్న బలమైన అనుబంధాన్ని ఈ పెట్టుబడి మరింత బలపరుస్తోంది. రాష్ట్రానికి ఉన్న ప్రగతిశీల పారిశ్రామిక విధానాలు మరియు వ్యూహాత్మక స్థానం దాన్ని ఆకర్షణీయమైన పెట్టుబడి గమ్యంగా తీర్చిదిద్దాయి.

## ఆధునిక సాంకేతికతతో రవాణా శాఖను మరింత బలోపేతం చేస్తాం: మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై, 23( ప్రభాతవార్త):** సిబ్బంది, వాహనాలు, ఆధునిక సాంకేతికలతో రవాణా శాఖను బలోపేతం చేసి రాష్ట్రంలో రహదారి భద్రతను మరింత పెంపొందిస్తామని రాష్ట్ర రవాణా, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం మంత్రి రాంప్రసాద్ రెడ్డి కాకినాడ పర్యటనలో భాగంగా, మధ్యాహ్నం స్థానిక జిల్లా రవాణా అధికారి కార్యాలయంలో రవాణా శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి శాఖా పరమైన కార్యక్రమాల అమలు ప్రగతి, వాటి నిర్వహణలో అధికారులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను సమీక్షి ంచారు. ఈ సందర్భంగా రవాణా శాఖలో పారదర్శకత, సమర్థ సేవల కల్పన, ఆదాయ వృద్ధి, రహదారి భద్రత తదితర అంశాలపై ఆయన అధికారులకు మార్గదర్శకాలను జారీ చేసారు. గత ప్రభుత్వం కేవలం ఆదాయ సేకరణకే ప్రాధాన్యత ఇచ్చి, సిబ్బంది, వాహనాలను కల్పించకుండా రవాణా శాఖను నిరక్ష ్యం చేసి నిర్వీర్యం చేసిందన్నారు. రవాణా శాఖలో ఖాళీగా ఉన్న ఆర్టిఒ, డిటిసి, ఎఒ, యంవిఐ, ఒయంవిఐ, ఇతర కేడర్ పోస్టులను భర్తీ చేసి, వాహనాలు, ఇతర కనీస అవసరాలను కల్పించి శాఖకు పూర్వ వైభవాన్ని తెస్తామన్నారు. అలాగే జిల్లాల విభజన జరిగాక, చాలా జిల్లాల్లో రవాణా శాఖ కార్యాలయాలకు సరైన భవనాలు కూడా లేవని, త్వరలో అన్ని కార్యాలయాలకు భవనాల నిర్మించేందుకు ప్రతిపాదించామన్నారు. రహదారి ప్రమాదాల నివారణలో పోలీస్, రవాణా శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. గ్రీన్ టాక్స్ రద్దు చేయడం వల్ల ఆదాయ సేకరణ తగ్గినప్పటికీ, ఎన్ ఫోర్స్ మెంట్ కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించడం, ఫీజులు, జరిమానాలను సమర్థవంతంగా వసూలు చేయడం ద్వారా ఆదాయ సేకరణ లక్ష్యాలను సాధించాలని అధికారులకు మంత్రి సూచించారు. రహదారి భద్రతా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలలో అవగాహన, ఆచరణ పెంచాలని కోరారు. ఓవర్ లోడింగ్, డ్రంకెన్ డ్రైవ్ లను నిరోధించి, రోడ్డు ప్రమాదాలను నివారించాలన్నారు. క్షేత్ర స్థాయిలో రవాణా ఎదుర్కొంటున్న సమస్యలన్నిటి పరిష్కారానికి తగు చర్యలు చేపడతామని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కోరారు.

సమావేశంలో రహదారి భద్రత సందేశాలతో రవాణా శాఖ ప్రచురించిన పోస్టర్ ను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి రవాణా శాఖ ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాలపై వివరించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల కనుగుణంగా రాష్ట్రంలోని ప్రతి జిల్లాల్లో ఒక ఎటిఎస్ ఫిట్ నెస్ సెంటర్లు ఏర్పాటు జరుగుతోందని, ఈ కేంద్రాలకు దూరంగా ఉన్న వాహనదారులకు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మరిన్ని ఎక్కువ సెంటర్లు ఏర్పాటుకు ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు.

వార్త


కలలు మన అంతర్గత కోర్కెలకు నిజమైన భాష్యాలు. వాటిని అర్థం చేసుకోవడానికి కళా నైపుణ్యం ఉండాలి.

-యావా చర్చిస్

# అనూహ్యమే !

ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనారోగ్య కారణాలవల్ల రాజీనామా చేశారు. పదవీ కాలం ఇంకా రెండేళ్లుండగానే అత్యున్నత రాజ్యసభ చైర్మన్ పదవికి తృణప్రాయంగా వదిలేసి మరోసారి ధన్‌ఖడ్ వార్తల్లోకెక్కారు. ఇది బాహ్య ప్రపంచానికి తెలిసిన సత్యం. రాజ్యసభ చైర్మన్‌గా ఉండి కూడా వీలైన ప్రతిసారీ న్యాయవ్యవస్థపై విమర్శలు చేసేవారు. కొలీజియం మీద ఆయనకు మంచి అభిప్రాయం ఉండేదికాదు. రాజ్యాంగంలోని ప్రధానంగా చెప్పబడే తొలి మూడు వ్యవస్థల విషయంలో ఆయనకు భిన్నభిప్రాయాలుండేవి. అయితే శాసన నిర్మిత వ్యవస్థ అన్నిటా గొప్పదని కీర్తించేవారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా నియమితులయ్యాక అక్కడ ఉన్నంతకాలం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతతో ఘర్షణ వైఖరినే అవలంబించారు. చెప్పాలంటే ఆయనే ఆ రాష్ట్రంలో ప్రతిపక్షం. రాజ్యాంగ వ్యవహారాల్లో అందరూ ఓ మార్గదర్శి సూచికగా భావించే కేశవానంద భారతి కేసు గురించిన వాఖ్యాలు న్యాయకోవిదులెవరూ అంగీకరించలేకపోయారు. అయినా ఆయనచుట్టూ పలు రకాల వ్యాఖ్యానాలు, కథనాలు, చర్చలు, విశ్లేషణలు పెనవేసుకుపోయాయి. వెనుక ఏమయిందో కానీ ధన్‌ఖడ్ రాజీనామా విషయం చాలా తేలికగా తెమిలిపోయిందని అనుకునేందుకు లేదు. అనారోగ్య కారణాలనగానే చాలా మంది నేతలు అవును, కామోసు అని సరిపెట్టుకున్నా కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేష్ మాత్రం 'ఏదో ఉండే ఉంటుందని' సందేహాలు వ్యక్తం చేయడంతో ఒక్కొక్కరు బయటకు వచ్చి ఒక్కో విషయాన్ని ఏకరువు పెడుతున్నారు. ఇంకో రెండేళ్ల పదవీకాలం ఉండగా ఏమీలేందే ధన్‌ఖడ్ తొందరపడరనే వ్యాఖ్యానాలు వినవస్తున్నాయి. దేశ రాజకీయాల్లో ఇప్పుడిదే సంచలనం. ధన్‌ఖడ్ ఎంత గుంభనంగా అయితే రాజీనామా సమర్పించారో అంతే వేగంగా రాష్ట్రపతి ఆయన రాజీనామా పత్రం ఆమోదించారు. నోట్లకట్టల కేసులో అనుమానిత జస్టిస్ వర్మపై అభిశంసన తీర్మానం కోసం 63 మంది విపక్ష ఎంపీల నుండి అందిన నోటీసులను స్వీకరించడం అనంతర అంశాలు ధన్‌ఖడ్ రాజీనామాకు దారితీసాయని అభిప్రాయం వ్యక్తమౌతోంది. నిజానికి జస్టిస్ వర్మపై అభిశంసన తీర్మానంపై 150 మంది అఖిల పక్ష ఎంపీలు సంతకం చేసినందున ముందుకే వెళ్తుందని అంతకు ముందే కేంద్ర మంత్రి రిజిజు చెప్పారు. కానీ ముందుగా విపక్ష ఎంపీల నోటీసులను స్వీకరించి అభిశంసన చర్యలపై సెక్రటరీ జనరల్ ఆదేశించడమే ఆయన తప్పిదమని అధికార పార్టీ నేతలు భావించినట్లుంది. బిజెపి తమ నేతృత్వంలోనే ఈ తతంగమంతా జరగాలని ఆ పార్టీ భావించడం వల్లనే తదుపరి అన్ని ప్రక్రియల జారీ అయ్యాయనుకుంటుండగా కొత్త మెలిక అడ్డొచ్చింది. అలా ఈ కార్యక్రమం రక్తికట్టాలని భావించినా అందుకు భిన్నంగా జరగడంతో బిజెపి నేతలే ధన్‌ఖడ్ మీద గుర్రుగా ఉన్నారు. రాజీనామాకు ముందు బిజెపి పెద్దల వ్యవహారంపై చర్చకూడా జరిగిందని బిజెపి వర్గాల సమాచారం. అధికార పక్షం నుంచి ఎలాంటి సంప్రదింపులు లేకుండానే 'వర్మ'పై అభిశంసన పత్రాల ప్రక్రియ ముందుకుసాగటం బిజెపికి రుచించ లేదు. ఇందులో ధన్‌ఖడ్ వ్యవహారశైలిని పార్టీ జీర్ణించుకోలేకపోయింది. ఈ నేపథ్యంలో బిఎసి సమావేశానికి ముఖ్యులుగా భావించే నడ్డా, రిజిజు హాజరుకాకపోవడం ధన్‌ఖడ్‌కు చీకాకు కలిగింది. అదే రాజీనామాకు కారణమని బయటకొచ్చింది. ప్రభుత్వం నిర్ణయాలతో అసహనంతోనే ఆయన రాజీనామా చేసినట్లు తాజాపరిణామాల్లో వివరాలు బయటకొచ్చాయి. ఆయనెప్పుడూ న్యాయవ్యవస్థ మీద పదునైన విమర్శనాస్త్రాలు సంధిస్తుంటారు. జస్టిస్ వర్మ కేసులో కనీసం ఎఫ్‌ఐఆర్‌ను కూడా నమోదు చేయలేని పరిస్థితులు వివరించారు. అంటే న్యాయవ్యవస్థలోని లోపాలను సరిదిద్దలేని పరిస్థితి పట్ల ఆయన ఆవేదన అర్థమవుతోంది. న్యాయవాద వృత్తిలోఉన్న తానుకూడా న్యాయవ్యవస్థలోని భాగమే అనుకుని చేశారని అంతా అర్థంచేసుకున్నా గతంలోని కొన్ని సందర్భాల్లో ఆయన చేసిన వ్యాఖ్యానాలను బట్టి ఆయనది నిర్మొహమాట వ్యక్తిత్వంగా భావించాలి. వర్మ అభిశంసన నోటీసు ప్రక్రియను నడిపే విషయంలో కేంద్ర ప్రభుత్వానికి కోపం వచ్చి ఉంటుందని తేలింది. కాగా ఉపరాష్ట్రపతి ఏర్పాటు చేసిన బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశానికి రాజ్యసభ పక్షనేత జె.పి.నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికిరణ్ రిజిజుగైర్హాజరయ్యారు. అదే ధన్‌ఖడ్ ఆగ్రహాన్ని కల్పించింది. అతి ముఖ్యమైన నేతలు తన సమావేశానికి రాకపోవడం అవమానంగా భావించినట్లున్నారు. తీవ్ర అసంతృప్తి కారణంగానే రాజీనామా చేసారన్న విశ్లేషణలు ఇప్పుడు ప్రజాబాహుళ్యంలోకి చేరిపోయాయి. ఇంతేగాక ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు ప్రభుత్వం సిద్ధంగానే ఉన్నా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు ముందే అవకాశమిచ్చి తమను ఇరకాటంలో పడేసారని ప్రధాని కూడా ధన్‌ఖడ్‌పై సీరియస్‌గా ఉన్నట్లు బిజెపి వర్గాలు కూడా ధృవీకరించాయి. సభలో ఖర్గే మాట్లాడుతుండగా నడ్డా కల్పించుకుని ఇక్కడ ఖర్గే మాట్లాడింది ఏదీ రికార్డుల్లోకి వెళ్లదు. నేను మాట్లాడేదే రికార్డుల్లోకి వెళ్తుందని అనడంతోధన్‌ఖడ్ అవాక్కయినట్లు, అలా తనను అవమానించినట్లు భావించారని సమాచారం. ఆయన పదిరోజుల నాడే తాను 2027 ఆగస్టు నెలలో సరైన సమయంలో భగవత్సంకల్పం మేరకు పదవీ విరమణ చేస్తానని ధన్‌ఖడ్ చెప్పడం ఆయనలోని దృఢసంకల్పం ఏమిటో తెలిసింది. అంతలోనే ఇలా. పదిరోజులు తిరకుంగానే 'అనారోగ్య కారణాలం'లూ రాజీనామా ఎందుకు చేశారో ఎవరికి కోసం ఈ వ్యూహమో ఇప్పుడు పూర్తిగా తేటతెల్లమైంది. రాజకీయాల్లో ఏది జరిగినా ఎలా జరిగినా స్వీకరించాల్సిందే.

> కళ్లు పోయినవాడు అంధుడు కాదు. తప్పులను కప్పిపుచ్చుకునేవాడే అంధుడు.



మహాత్మాగాంధీ

> చీకట్లోనే నక్షత్రాలు కనబడతాయి. అలాగే కష్టాల్లోనే సత్యాలు గోచరమవుతాయి.



శంకరా చార్యులు

## ప్రజావాక్కు



### అసాంఘిక కార్యక్రమాలకు అడ్డా!

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో 2021లో అప్పటి ప్రభుత్వం సుమారు మూడు కోట్ల రూపాయల నిధులతో మంజూరు చేసినఇంటిగ్రేటెడ్ వెజ్,నాన్‌వెజ్ మార్కెట్‌కాంప్లెక్స్ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. గతంలో శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభమైనప్పటికీ, మధ్యలోనే ఆగిపోవడంతో ప్రస్తుతం మార్కెట్ ఆవరణ మొత్తం పిచ్చి మొక్కలతో నిండిపోయి నిరుపయోగంగా మారింది. కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించి మొదలుపెట్టిన ఈ నిర్మాణం అసంపూర్తిగా వదిలేయడంతో, ఈప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోందని పట్టణ వాసులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రస్తుతపాలకులు, అసంపూర్తిగా ఉన్న ఈ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను త్వరగా పూర్తి చేసి, ప్రజల వినియోగంలోకి తీసుకురావాలి.

- కామిడి సతీష్ రెడ్డి, జమ్మికుంట

### పి4 పథకంపై అవగాహన కల్పించాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి4 పథకం మంచిదే కానీ, గ్రామ స్థాయిలో ప్రజలకు అసలు ఉద్దేశం సరిగా అర్థం కావడం లేదు. పంచాయతీ సెక్రటరీలు ప్రజలతో సమావేశమై పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. అర్హత లేని కుటుంబాలు 'బంగారు కుటుంబం'గా నమోదు అవుతుండగా, వారిని దత్తత తీసుకునే మార్గదర్శుల కొరత వల్ల నిజంగా అర్హులైన పేద కుటుంబాలకు నష్టం జరుగుతోంది. ప్రభుత్వం డబ్బులు ఇచ్చే పథకంగా ప్రజలు అర్థం చేసుకుంటుండటంతో అసలు లక్ష్యం నిర్వీ ర్యం అవుతోంది. ఈ విషయంలో అధికారులు అవగాహ న కల్పించాల్సిన అవసరం ఉంది.

- సాలిన రామారావు, శ్రీకాకుళం జిల్లా

### దొంగకంపెనీల పేరుతో మోసం

దొంగ కంపెనీ పేర్లతో హెచ్‌వన్‌బి వీసాలు, అనేక లక్షలు తీసుకుని అక్కడ ఎమ్ఎస్‌లు చేయించి చివరికిజాబ్ దగ్గర వచ్చేసరికి చేతులు ఎత్తిజారిపోయే జనాలు. మొన్న టార్గెట్ అనే అమెరికన్ మాల్‌లో పద్నాలుగు వందల సరుకు దొంగిలించి పట్టుబడి బేడీలు రుచి చూసిన మహాతల్లులూ అమెరికాలో తయారౌతున్నారు. ఇవే ఇలాగే కొనసాగితే అందర్నీ షిప్పుల్లో పంపడం తథ్యం.

- గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### చిన్నారులపై లైంగిక దాడులను అరికట్టాలి

సమాజంలో చిన్నారులు భవిష్యత్తు పౌరులు మాత్రమే కాదు, నేటి బాధ్యతగా కూడా భావించాలి. కానీ ఇటీవల చిన్నారులపై లైంగిక దాడుల సంఖ్య ప్రమాదకరంగా పెరుగుతోంది. యునిసెఫ్ నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 53శాతం బాలికలు లైంగిక వేధింపులకు గురవుతుండగా, వాటిలో 90శాతం దాడులు కుటుంబసభ్యులు లేదా పరిచయస్తులచే జరుగుతుండటం మన మానవత్వాన్ని కలవరపెడుతోంది. ఇలాంటి దాడులు పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని బాగా దెబ్బతీస్తున్నాయి. బాధితులు భయంతో మౌనంగాఉంటూ జీవితాంతం ఆ గాయాలతోనే బతకాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. అంతేకాదు, మత్తు పదార్థాలు, అసభ్య వీడియోలు, సోషల్ మీడియా వల్లనూ బాలబాలికలు ప్రమాదంలో పడుతున్నారు. పోక్సో చట్టం వంటి చట్టాలు ఉన్నా, అమలు లోపం వల్ల నేరగాళ్లకు శిక్షలు పడటం అరుదుగా మారింది. న్యాయవ్యవస్థ వేగంగా స్పందించాలి. సమస్య పరిష్కారానికి కొన్ని కీలక చర్యలు అవసరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పంట పొలాల్లో కరెంట్ పోల్స్

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని గ్రామాలలో పంట పొలాల్లో మధ్యలో మెయిన్ లైన్ కరెంటు పోల్స్ ప్రమాదకరంగా వుండి వంగి ఉన్నాయి. అసలే ఇదివానాకాలం. ఈసమయంలో ప్రమాదవశాత్తు భారీ వర్షానికి గాని, ఈదురు గాలులకు గాని వైర్లు తెగి, నేల మీద పడితే మనుషుల, పశువుల ప్రాణాలు పోయే ప్రమాదం లేకపోలేదు. గతంలో ఎంతో మంది మృత్యువాత పడ్డారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత ట్రాన్స్‌కో అధికారులు తక్షణమే స్పందించాలి. ఇందులో భాగంగా ప్రమాదాలు జరగకుండా వెంటనే అధికారులు ఫీల్డ్ విజిట్ చేసి వంగి ఉన్న కరెంటు స్థంభాలను గుర్తించి సరిచేయాలి.

-కె.సతీష్, భూపాల్ పల్లి జిల్లా

### భవిష్యత్ సోలార్ పవర్ దే

ప్రపంచంలో విద్యుత్ వినియోగం సోలార్ విండ్ పవర్‌తోనే సాధ్యమవుతుంది. ప్రస్తుతం బొగ్గు, నీరు, అణుశక్తితో విద్యుత్ ఉత్పత్తి భారంగా మారుతుంది. ఈ ఇంధనాల వాడకం వల్ల ఖర్చు అధికం కావడమే కాకుండా కాలుష్యం జరుగుతుంది. అదే సోలార్ పవర్, విండ్ పవర్ వల్ల పర్యావరణం లో ఏ మార్పు ఉండదు. కావున భవిష్యత్ విద్యుత్ ఉత్పత్తి సోలార్, విండ్ పవర్‌తోనే సాధ్యం అవుతుంది.

-డి చాంద్ బాషా, కర్నూలు

**మనవి** ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# సైబర్ నేరాలను 'వల' వేసి పట్టాలి

**మార్కెట్ ప్లేసెస్ వేదికలు చివరికి లైబ్రరీలూ డార్క్ వెబ్‌లో ఉంటాయి. కానీ మాదకద్రవ్యాలు, ఆయుధాలు దొంగిలించిన డేటా అమ్మటానికి, హ్యాకింగ్ సర్వీస్‌లకి ఎక్కువగా వాడుకుంటారు. ఇలా చీకటి (డార్క్) వెబ్ సామ్రాజ్యం ఒక వైపు, మరోవైపు ఆన్‌లైన్ సైబర్ నేరాలు. ఉత్తరాది ముఠాలు గ్రామాల్లో తిష్ట వేసి దేశవ్యాప్తంగా మోసాలకు పాల్పడుతున్నారు. కొత్త హాట్ స్పాట్లుగా మహబూబ్ నగర్, చిత్తూరు జిల్లాలు ఉన్నట్లు ఎఫ్‌సిఆర్‌ఎఫ్‌లో వెల్లడైంది. చిన్నచిన్న జాగ్రత్తలతో ముప్పు తప్పుతుందంటున్నారు అధ్యయనకర్తలు. పాలకులూ కఠినచట్టాలు శిక్షలతో కట్టడి చేయాలి. ఈ సైబర్ నేరాలు, చీకటి (డార్క్)వెబ్ సామ్రాజ్యాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోనే సైబర్ సెక్యూరిటీ పెంచి, అంతర్జాల చీకటి దందాలకు చరమగీతం పాడాలి. ప్రజలను సాంకేతిక పరిజ్ఞానంలో అవగాహన, చైతన్యం కలిగించాల్సిన అవసరం ఎంతో ఉంది.**



మేకిరి దామోదర్

మనదేశం ఆధునిక టెక్నాలజీతో ఎంతో అభివృద్ధి చెందిన్నప్పటికీ, స్వార్థం కోసం కొందరు దాన్నే దుర్వినియోగ పరుస్తున్నారు. దేశ రక్షణ రహస్యాలను ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల, వ్యక్తుల గోప్యతను, బ్యాంకు నిల్వలను చెరబట్టి దేశద్రోహానికి, సైబర్ నేరాలకు చీకటి(డార్క్)వెబ్ అక్రమాలకు పాల్పడుతున్నారు. 'టెక్నాలజీ రెండు వైపులా పదునున్న కత్తి లాంటిది'. దానితో ప్రాణం తీయవచ్చు, శస్త్ర చికిత్స చేసి ప్రాణం పోయవచ్చు. సాంకేతిక పరిజ్ఞాన ఫలాలు దేశ అభివృద్ధికి, సామాన్యుడి ప్రగతికి తోడ్పడినప్పుడే దానికి సార్థకత. దాన్ని దుర్వినియోగ పరిచే వారు ఎవ(ఎంతటివా)రైనా ముమ్మాటికి నేరస్తులే. ఇలామన దేశం ఉత్తరాదిలోని 10 జిల్లాల మారుమూల గ్రామాల్లో తిష్ట వేసిన ముఠాలు దేశవ్యాప్తంగా సైబర్ నేరాలకు పాల్పడుతున్నాయి. ఆన్‌లైన్ మోసాల్లో 80శాతం వీరి ప్రమేయంతోనే జరుగుతున్నట్లు తాజాగా వెల్లడైంది. ముఖ్యంగా రాజస్థాన్, హర్యానా, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్‌లలోని పది జిల్లాలు సైబర్ నేరస్థుల కేంద్రంగా ఉన్నట్టు తెలుస్తుంది. అక్కడి ముఠాలే పలు విధానాల్లో బాధితులకు వలవేసి రూ.కోట్లు కొల్లగొడుతున్నట్లు తేలింది. ఐఐటి కాన్పూర్ స్టార్టప్ 'ది ఫ్యూచర్ క్రైమ్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎఫ్ సీఆర్ఎఫ్)' సంస్థ 'ఏ డీప్ డైవ్ ఇన్ టు సైబర్ క్రైమ్ ట్రెండ్స్ ఇంపాక్టింగ్ ఇండియా' పేరిట నిర్వహించిన తాజా అధ్యయనం ఈ విషయాలను వెల్లడించింది. 2023 జరిగిన సైబర్ నేరాల ఆధారంగా ఈ పరిశీలన జరిగింది. సైబర్ నేరాల బాధితులు ఎక్కువగా ఉంటున్న మెట్రో నగరాల్లో హైదరాబాద్ రెండవ స్థానంలో ఉండటం గమనార్హం. మరోవైపు సైబర్ నేరస్తులు ఈ ఏడాది దేశవ్యాప్తంగా రూ.20 వేల కోట్లకు పైగా కొల్లగొడతారని క్లౌడ్ సెక్‌సంస్థ అంచనా వేసింది. 'రెండోస్థానంలో హైదరాబాద్, సైబర్ ముఠాలు ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లోనే టార్గెట్ చేస్తున్నట్టు గణాంకాల ద్వారా తెలుస్తోంది. అత్యధికంగా సైబర్ బాధితుల, నమోదైన 17,623 కేసులు ఉన్న మెట్రో నగరాల జాబితాలో బెంగళూరు మొదటి స్థానంలో ఉండగా, 4,332 నమోదైన కేసులతో రెండవస్థానంలో హైదరాబాద్ నిలిచింది. 'ముంబాయిలో 4,169కేసులు నమోదైనాయి. అలాగే తెలంగాణలో హైదరాబాద్‌తో పాటు మహబూబ్ నగర్, ఏపీలోనిచిత్తూరు, తమిళనాడులోని చెన్నై, కోయంబత్తూర్ ప్రాంతాలు సైబర్ నేరాల బాధితులకు కొత్త హాట్‌స్పాట్ గా అవతరించినట్లు తాజా అధ్యయనం వెల్లడించింది. నేరస్తులు పెట్రేగిపోవడానికి కారణాలివే. తొందరగా బెయిల్ లభించడం, అంతరాష్ట్ర సైబర్ నేరాల కేసులన్నీ అంత సులువుగా పర్యవేక్షించలేకపోవడం. సైబర్ నేరాల్లో మైనర్లు ఎక్కువగా ఉండటం. తాజాగా ఏఐ టూల్స్ సాయంతో అత్యంత సహజంగా కనిపించేలా ఫిషింగ్ మెయిల్స్, ఫేక్ డాష్ బోర్డులు, డొమెయిన్లు సృష్టిస్తున్నారు. నియంత్రణకు దర్యాప్తు సంస్థలు ఏం చేయాలంటే న్యాయస్థానాలకు అర్థమయ్యేలా నేరాల తీవ్రతపై సమగ్ర నివేదిక రూపొందించాలి. భారీ జరిమానాలతో పాటు కఠిన శిక్షలు వేయించడం. సైబర్ నేరాల ద్వారా సంపాదించిన ఆస్తుల్ని జప్తుచేయాలి. ఓటిపి చెప్పాలని లేదా పేమెంట్ పంపాలని వచ్చే కాల్స్‌కు స్పందించకూడదు. ఎకౌంట్లకు ఆంగ్ల అక్షరాలు, అంకెలు, సింబల్స్‌తో కూడిన బలమైన పాస్‌వర్డ్‌లను రూపొందించుకోవాలి. ఏదైనా లావాదేవీ జరిగినప్పుడు తప్పనిసరిగా ఫోన్‌కు ఓటిపి వచ్చేలా2 ఫ్యాక్టర్ అథెంటికేషన్ (2ఎఫ్ ఏ) వ్యవస్థను ఏర్పాటు



చేసుకోవాలి. ఒకవేళ ఏదైనా సైబర్ నేరం బారిన పడితే వెంటనే '1930'కు ఫిర్యాదు చేయాలి. అంతర్జాలంలో అదృశ్య విభాగమే డార్క్ వెబ్ సామ్రాజ్యం. దీనిలో తెలిసింది గోరంత, తెలియాల్సింది కొండంత. ఈ మాట అంతర్జాలానికి అతికినట్లు సరిపోతుంది. మనకు తెలిసిన వెబ్ ప్రపంచం ఒక ఎత్తయితే.. తెలియని డార్క్ వెబ్ మరోఎత్తు. ఇటీవల కేరళకు చెందిన ఒకరు ఇందులో మాదకద్రవ్యాలను అమ్ముతున్నందుగాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ చీకటి లోకాన్ని చాలా వరకు నేరాలకే ఎందుకు వాడుతుంటారు!. ఇంతకీ డార్క్ వెబ్ అంటే ఏమిటి? అంతర్జాలంలోని అదృశ్య విభాగమే డార్క్ వెబ్. మామూలు సెర్చ్ ఇంజిన్లకు ఇది చిక్కదు. దీన్ని ఎక్సెస్ చేయాలంటే ప్రత్యేకమైన టూల్స్ లేదా బ్రౌజర్లు కావాలి. సాధారణంగా ఫైర్ ఫాక్స్, గూగుల్ యాహు వంటి ఓపెన్ వెబ్ బ్రౌజర్ల ఐపి అడ్రస్‌ల ద్వారా యూజర్ల పనులను పర్యవేక్షిస్తాయి. అదే డార్క్‌వెబ్‌లో యూజర్ల ఐడెంటిటీ తెలియదు. గోప్యంగా లేదా అజ్ఞాతంగా ఉండాలని కోరుకునే వారికి ఇది ఓ రక్షణ స్థావరాన్ని సృష్టిస్తుంది. ఈ అంతర్జాల రహస్య అదృశ్య విభాగం 90 లోనే పురుడు పోసుకుంది. అమెరికా నేవల్ రీసెర్చ్ లేబరేటరీ అప్పట్లో ద ఆనియన్ రూటింగ్ ప్రాజెక్ట్ (టోర్) ప్రాథమిక వర్షన్‌తోనే దీనికి పునాది పడింది. పేరుకు తగ్గట్టుగా ఇది ఉల్లి పొరల మాదిరిగా కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లో సంకేత నిక్షిప్త సందేశాలను పొందుపరుస్తుంది. అంతర్జాలంలో ప్రసారమయ్యే ముఖ్యమైన ప్రభుత్వ సమాచారాలను రక్షించడం దీని ఉద్దేశం. దీన్ని దృష్టిలో పెట్టుకునే ఆన్‌లైన్ గోప్యతను మరింత కట్టుదిట్టం చేసే లక్ష్యంతో రోజర్ డింగెల్ డైన్ ఆయన బృందం టోర్‌ను రూపొందించింది. ఇది స్వచ్ఛంద ఆపరేటెడ్ సర్వర్ల ద్వారా ఆన్‌లైన్ ట్రాఫిక్‌ను మళ్లిస్తుంది. డేటాను ఎన్ క్రిప్ట్ చేయడం ద్వారా యూజర్ చిరునామాను దాచి పెడుతుంది. మొదట్లో మంచి ఉద్దేశం కోసం రూపొందించినప్పటికీ, క్రమంగా అక్రమ కార్యకలాపాలకు వాడుకోవడం ఎక్కువైంది. అక్రమ సరుకులు, సైబర్ నేరాల వంటి పనులకు వాడుకోవడం పెరుగుతోంది. అక్రమ కార్యకలాపాలకు పెట్టింది పేరైన డార్క్ వెబ్ విశ్వసనీయ పనులకు ఉపయోగపడుతుంది. వేగులు, పాత్రికేయులు, ఉద్యమకారులు పీడిత పాలనలో రహస్య సమాచారాన్ని ఇచ్చుపిచ్చు కోవడానికి దీన్ని వాడుకుంటారు. సెక్యూర్ డ్రాఫ్ వంటి వేదికలు అజ్ఞాతంగా లీకులు ఇవ్వడానికి అవకాశం ఇస్తాయి. సోర్సుల వివరాలు బయటకుపొక్కనీయవు. అంతర్జాల సెన్సార్ షిప్ అధికంగా ఉండే దేశాల్లో నిషేధిత సమాచార ప్రసారానికి డార్క్ జీవధారలా పనిచేస్తుంది. తమ డేటాను కాపాడుకోవడానికి కొన్ని ఆసుపత్రులు ఇతర సంస్థలు సైతం దాన్ని వాడుకుంటున్నాయి. అయితే ఈ అజ్ఞాత ధోరణే సైబర్ నేరాలకు ఆజ్యం పోస్తుంది. నల్ల బజార్లకు ఊతమిస్తోంది. మత్తు పదార్థాలు, దొంగ నోట్లకు, మాల్వేర్ లావాదేవీలకు ఆస్కారం కల్పిస్తోంది. దొంగిలించిన ఆర్థిక సమాచారం హ్యాకింగ్ టూల్స్ అమ్మకాలూ అక్కడ వెల్లువెత్తుతుంటాయి. ప్రపంచవ్యాప్తంగా చట్టపరమైన సంస్థలు డార్క్ వెబ్ వ్యవహారాలను ఓ కంట కనిపెడుతుంటాయి. కానీ అధునాతన ఎన్ క్రిప్షన్ పద్ధతులు మూలంగా నేరగాళ్లను గమనించడం పెద్ద సమస్యగా నిలుస్తోంది. అయినప్పటికీ అధునాతన విధానాలతో పోలీసులు నేరగాళ్లను పట్టుకుంటున్నారు. కేరళ వ్యక్తి ఉదంతమే దీనికి నిదర్శనం. సాధారణంగా టోర్‌ను డౌన్లోడ్ చేసుకొని డార్క్ వెబ్‌ను ఉపయోగించుకుంటారు. ఇది నోడ్స్ అని పిలుచుకునే పలు సర్వర్ల ద్వారా కనెక్షన్ల దారి మళ్లిస్తుంది. టోర్ వీటిని ప్రపంచవ్యాప్తంగా యాదృచ్ఛికంగా ఎంచుకుంటుంది. ప్రతి దశలోనూ డేటాను రహస్య లిపిలోకి మారుస్తుంది. అందువల్ల డార్క్ వెబ్‌లో జరిగే వ్యవహారాలను పట్టుకోవటం దాదాపు అసాధ్యమనే చెప్పుకోవచ్చు. సంప్రదాయ సెర్చ్ ఇంజిన్లసూచికల్లో ఇవి ఉండవు. టూర్ యూజర్ తరపున వెబ్ పేజీలను పరిశోధించదు. యూజరే సొంతంగా డార్క్ వెబ్ పేజీలను వెతుక్కోవాల్సి ఉంటుంది. మార్కెట్ ప్లేసెస్ వేదికలు చివరికి లైబ్రరీలూ డార్క్ వెబ్‌లో ఉంటాయి. కానీ మాదకద్రవ్యాలు, ఆయుధాలు దొంగిలించిన డేటా అమ్మటానికి, హ్యాకింగ్ సర్వీస్‌లకి ఎక్కువగా వాడుకుంటారు. ఇలా చీకటి (డార్క్) వెబ్ సామ్రాజ్యం ఒక వైపు, మరోవైపు ఆన్‌లైన్ సైబర్ నేరాలు. ఉత్తరాది ముఠాలు గ్రామాల్లో తిష్ట వేసి దేశవ్యాప్తంగా మోసాలకు పాల్పడుతున్నారు. కొత్త హాట్ స్పాట్లుగా మహబూబ్ నగర్, చిత్తూరు జిల్లాలు ఉన్నట్లు ఎఫ్‌సిఆర్ఎఫ్‌లో వెల్లడైంది. చిన్నచిన్న జాగ్రత్తలతో ముప్పు తప్పుతుందంటున్నారు అధ్యయనకర్తలు. పాలకులూ కఠినచట్టాలు శిక్షలతో కట్టడి చేయాలి. ఈ సైబర్ నేరాలు, చీకటి (డార్క్)వెబ్ సామ్రాజ్యాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోనే సైబర్ సెక్యూరిటీ పెంచి, అంతర్జాల చీకటి దందాలకు చరమగీతం పాడాలి. ప్రజలను సాంకేతిక పరిజ్ఞానంలో అవగాహన, చైతన్యం కలిగించాల్సిన అవసరం ఎంతో ఉంది. ●

# ఆదాయపు పన్ను ఆర్థిక చైతన్యానికి పౌర బలం

రామ కిష్టయ్య సంగన భట్ల

భారత ఆర్థిక చైతన్యానికి సంకేతంగా నిలిచే జూలై 24 ఆదాయపు పన్ను దినోత్సవం. ఇది కేవలం ఓ చట్టబద్ధమైన విధానం రోజు కాదు. ఇది ప్రజల ఆర్థిక బాధ్యతను, ప్రభుత్వానికి పౌరుల భాగస్వామ్యాన్ని, నైతికతను, పారదర్శకతను గుర్తుచేసే చైతన్య దినం. భారత దేశంలో ఆదాయపు పన్ను చట్టం మూలాలు బ్రిటిష్ కాలంలోకే వెళ్తాయి. 1857 సిపాయిల తిరుగు బాటుతో ఏర్పడిన ఆర్థిక లోటును తీర్చేందుకు 1860 జూలై 24న బ్రిటన్ ఆర్థిక మంత్రి సర్ జేమ్స్ విల్సన్ పర్యవేక్షణలో ఆదాయపు పన్ను విధానం రూపొందించబడింది. గవర్నర్ జనరల్ లార్డ్ కేనింగ్ మద్దతుతో తొలిసారిగా భారత దేశంలో ఆదాయపు పన్ను అమలులోకి వచ్చింది. ఈ చరిత్రాత్మక నిర్ణయం భారత ఆర్థిక పరిపక్వతకు నాంది పలికింది. ఈ చారిత్రికతకు గౌరవ సూచకంగా భారత ఆదాయపు పన్ను శాఖ 2010 నుంచి ప్రతి సంవత్సరం జూలై 24ను ఆదాయపు పన్ను దినంగా అధికారికంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా పన్ను చెల్లింపు దారుల పట్ల కృతజ్ఞత ప్రకటిస్తూ అవగాహన కార్యక్రమాలు, సాంకేతిక శిక్షణలు, విజేతల సన్మానాలు నిర్వహించబడుతున్నాయి. ప్రస్తుతం అమలులో ఉన్న ఆదాయపు పన్ను చట్టం 1961 నాటి చట్టం, ఇది 1962 ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం వ్యక్తులు, కంపెనీలు, భాగస్వామ్య సంస్థలు తమ ఆదాయానికి తగిన విధంగా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. పన్ను వసూళ్లను పర్యవేక్షించే ఆదాయపు పన్ను శాఖ దీనిని నిష్ఠతో అమలు చేస్తోంది.

భారత ఆర్థిక వ్యవస్థలో ఆదాయపు పన్ను కీలకమైన వనరుగా నిలుస్తోంది. దేశానికి వచ్చే మొత్తం పన్ను ఆదాయంలో సగానికి పైగా ఆదాయపు పన్నుల ద్వారానే లభిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మాత్రమే ఆదాయపు



పన్నుల ద్వారా రూ.10 లక్షల కోట్లకు పైగా ఆదాయం నమోదైంది. ఈ ఆదాయంతోనే ప్రభుత్వం ఆరోగ్యం, విద్య, రక్షణ, గ్రామీణాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులు పెడుతోంది. పన్ను చెల్లించే వారికి సౌకర్యవంతంగా ఉండేలా ఆదాయపు పన్ను శాఖ అనేక సంస్కరణలను ప్రవేశపెట్టింది. ముఖ్యంగా ఫేస్‌లెస్ అసెస్మెంట్ విధానం ద్వారా అవినీతి నివారణ, ఇఫైలింగ్ వేదిక ద్వారా సులభత, ప్రీఫిల్డ్ రిటర్న్‌లతో ప్రజలకు సమయాన్ని ఆదా చేసే మార్గం, డిజిటల్ చెల్లింపు పద్ధతుల ద్వారా పారదర్శకత పెరిగింది. అంతేకాక, ఆధునిక టెక్నాలజీని వినియోగించుకుని పన్ను చెల్లింపు దారుల అనుభవాన్ని మెరుగు పరచడం జరిగింది. పన్ను విధానంలో సామాజిక సమతుల్యతకూ ప్రాధాన్యం ఇచ్చారు. అధిక ఆదాయం కలిగిన వారు అధికపన్నుచెల్లిస్తే, తక్కువ ఆదాయం కలిగిన వారు మినహాయింపులనుపొందే విధంగా వ్యవస్థ రూపుదిద్దుకుంది. ఫలితంగా, సమాజంలోని బలహీన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరుతున్నాయి. 2023-24లో దేశవ్యాప్తంగా 8.2 కోట్లకు పైగా పన్ను చెల్లింపు దారులు నమోదయ్యారు. వారిలో 60 శాతం పాత పన్ను విధానాన్ని ఎంచుకోగా, మిగిలిన వారు కొత్త పన్ను విధానాన్ని అనుసరించారు. ఇది ఆదాయ స్థాయిలను బట్టి వ్యక్తులు ఎంచుకునే స్వేచ్ఛను సూచిస్తుంది. ఇదే ప్రజల ఆర్థిక చైతన్యానికి నిదర్శనం. పన్ను చెల్లించడాన్ని నేరుగా చట్టబద్ధ కర్తవ్యంగా కాక, దేశా, నికి చేసే సేవగా భావించాల్సిన అవసరం ఉంది. ప్రతి పౌరుడు తన ఆదాయానికి తగిన విధంగా పన్నుచెల్లిస్తే మాత్రమే సమాజంలో సమతుల్యత, అభివృద్ధి సాధ్యమవుతుంది. ఆదాయపు పన్నుదినం అంటే కేవలం పన్ను చట్టాన్ని గుర్తు చేసే రోజు కాదు. ఇది ప్రజల ఆర్థికబాధ్యతకు గుర్తుగా నిలిచే అవిశ్రాంత పిలుపు. ఈ సందర్భంగా పన్ను చెల్లించు - దేశాన్ని నిర్మించు అనే నినాదం ప్రజల మనసుల్లో నాటుకోవాలి. ధనికులు, మధ్యతరగతి వారు అనే తేడా లేకుండా నిజాయితీగా అందరూ పన్నులు చెల్లిస్తేనే సమాజం బాగుపడుతుంది. జూలై 24 దేశాభివృద్ధిలో పౌర సహకారానికి ఒక నిశ్చల గుర్తింపు. భవిష్యత్ భారత నిర్మాణానికి ప్రజల నైతిక ఆర్థిక చింతనకు నిలిచే శాశ్వత పిలుపు. ●

# నకిలీ విత్తనాలతో గోసపడుతున్న రైతులు

డా. మోటె చిరంజీవి

ప్రతిసారి నకిలీ విత్తనాలతో రైతులు మోసపోతున్నారు. దేశానికి అన్నం పెట్టేటువంటి రైతులు దళారుల చేతిలో మోసపోతు గోసపడుతున్నారు. వానాకాలం ప్రారంభమైతే చాలు దుక్కులన్నీ చదును చేసుకుని, పంటలు వేసుకోవడానికి సిద్ధంగా ఉంటాయి. ఇక వారికి కావాల్సింది నాణ్యమైనటువంటి విత్తనాలు. ఈ నాణ్యమైనటువంటి విత్తనాలకోసం వారు వారికి దగ్గరలో ఉన్నటువంటి ప్రైవేటు ఫర్టిలైజర్స్ షాపుల పైన ఆధారపడుతుంటారు. అందులో కొంతమంది నాణ్యమైన విత్తనాలను రైతులకు ఇస్తే, కొంతమంది డబ్బే ప్రధానంగా నకిలీ విత్తనాలను విక్రయిస్తూ సంపాదిస్తున్నారు. ఇటీవల కాలంలో రకరకాల పేర్లతో, రకరకాల కంపెనీలతో నకిలీ విత్తనాలు విచ్చలవిడిగా మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. ప్రతి సంవత్సరం వీటిని విక్రయించేటువంటి వారిని పోలీసులు పట్టుకొని, చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకున్నప్పటికీ ఇంకా చాలా ప్రాంతాలలో యేధేచ్ఛగా నకిలీ విత్తనాల దందా కొనసాగుతుంది. నకిలీ విత్తనాలు విక్రయించే వారి ఆగడాలకు అంతులేకుండా పోతుంది. వర్షాలు ప్రారంభం కావడంతో నిషేధిత బిటి 3(లూజ్) విత్తనాల విక్రయాలు గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతున్నాయి. గ్రామాలకు సంబంధించిన కొంతమంది ఓ ముఠాగా ఏర్పడి ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుండి నకిలీ బీటి 3 విత్తనాలను దిగుమతి చేసి రైతులకు కిలో రూ.3000లకు రైతులకు విక్రయిస్తున్నారు. ఇవే కాక రైతులు పెట్టేటువంటి పత్తి, వరి, మొక్కజొన్న, ఇతర పంటలకు సంబంధించిన కూరగాయల, పండ్ల పంటలకు సంబంధించిన నకిలీ విత్తనాలు మార్కెట్లలో చాలాచోట్ల పట్టుబడుతున్నాయి. నకిలీ విత్తనాలే కాకుండా నకిలీ మందులు కూడా అనేకంగా ఉన్నాయి. పంటపై పిచికారి చేసేందుకు ప్రభుత్వ నిషేధిత గ్లైపోసెట్ మందులు సైతం ముందస్తుగానే సరఫరా చేస్తులో కొంత మంది ముఠా సభ్యులు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లు తెలిసినప్పటికీ సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు తూతూ మంత్రంగా ఎరువుల దుకాణాల తనిఖీలు చేస్తున్నామంటూ చేతులు దులుపుకోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నకిలీ బీటి3 విత్తనాల అక్రమ దందాకు అడ్డుకట్ట వేయాలని



మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అవి మంచి విత్తనాలను తీసుకొచ్చినటువంటి రైతులు వారి పొలాల్లో నాటి కొద్దిరోజుల తర్వాత పూత రాకపోవడం వల్ల అవి నకిలీ అని గుర్తించి అధికారులకు సమాచారం ఇస్తున్నారు. పంట వేసిన తర్వాత దానికి కొంత పెట్టుబడి కూడా పెట్టడం జరుగుతుంది. మరి ఈ నకిలీ విత్తనాలను గుర్తించడానికి రైతులకు అనేక అవగాహన కార్యక్రమాలు పెట్టినప్పటికీ, చదువు లేనటువంటి వారు వాటిని గుర్తించలేకపోతున్నారు. ముందుగా వారు కొనే ప్రతి విత్తనానికి ఫర్టిలైజర్ షాపుల యజమానితో రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి. విత్తన అనుమతులు పొందిన మంచి కంపెనీల గుర్తింపు పొందిన డీలర్ల నుంచే విత్తనాలు కొనాలి. ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందినటువంటి లైసెన్స్ కలిగినటువంటి డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు తీసుకోవాలి. స్థానికంగా ఉన్న ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానాలు, ప్రభుత్వ వ్యవసాయ పనిముట్లు విత్తనాలు విక్రయించేటువంటి వారి వద్ద మాత్రమే విత్తనాలను తీసుకోవాలి. అక్రమ వ్యాపారులకు దూరంగా ఉండాలి. విత్తనాల బ్యాగును క్షుణ్ణంగా పరిశీలించి, దాని పైన ఉండే హాలో గ్రామ్ ఉందో లేదో సరిచూసుకోవాలి. ప్రతి బ్యాగ్‌కు బార్ కోడ్ ఉంటే దాన్ని స్కాన్ చేసినట్లయితే దాని పూర్తి వివరాలు మనకి కనిపిస్తాయి. విత్తన సంచి వెనక స్టిక్కర్ ఉందో లేదో చూసుకోవాలి. ప్రైవేటు కంపెనీల విత్తన సంచుల వెనుక భాగంలో పచ్చ రంగు ట్యాగ్ అంటే రూట్ ఫుల్ లేబుల్ అని, లేదా నీలి ట్యాగ్ ఆధారంగా సర్టిఫైడ్ సీడ్ అని గుర్తించాలి. పత్తి, మిరప వంటి విత్తనాలకు పచ్చ ట్యాగ్ ఉండేలా చూసుకోవాలి. ప్రతి ట్యాగ్ పైన లైసెన్స్ లార్డ్ నెంబర్ క్యూఆర్ కోడ్ ఉంటేనే అది నమ్మకమైన విత్తనంగా గుర్తించాలి. మరొక ముఖ్య విషయం ఏమిటంటే ప్యాకింగ్ తేదీ, చెల్లుబాటు గల తేదీలను ముద్రించబడి ఉన్నాయా లేదా అనేది చూసుకోవాలి. అలా లేని వాటిని కొనొద్దు. ఇవే కాకుండా జీవ సాంకేతికతను ఉపయోగించి జన్యు శాతం వంటి ప్రమాణాలు తప్పక మొలక శాతం 80 కంటే ఎక్కువ. జన్యు శాతం 98 కంటే ఎక్కువగా ఉండేలా చూడాలి. ఇలా చూసుకుని ఉన్నప్పుడే రైతులు నకిలి విత్తనాల నుండి ఆర్థికంగా నష్టపోకుండా ఉంటారు. లేకపోతే అధిక నష్టం వాటిల్లవచ్చు. అందుకే ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రైవేటు విత్తన విక్రయ కేంద్రాల పైన దాడులు జరిపి అవి మన్నికైనవా కావా అనేటువంటిది చూసుకోవాలి. వాటి తయారీ కేంద్రాలకు వెళ్లి విత్తనాలను పరీక్ష చేయాలి. పకడ్బందీ చర్యలు తీసుకుంటేనే నకిలీ విత్తనాలను అరికట్టవచ్చు. ఆ దిశగా ప్రభుత్వం, వ్యక్తులు పనిచేయాలి. ●

# ఉపరాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియ షురూ!

## లోక్‌సభ, రాజ్యసభ ఎలక్టోరల్ కాలేజి ఎంపీలతో సంప్రదింపులు

**న్యూఢిల్లీ,జూలై 23:** ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల ప్రక్రియను భారత ఎన్నికల సంఘం ప్రారంభించింది. అందులో భాగంగా లోక్‌సభ, రాజ్యసభలోని ఎలక్టోరల్ కాలజితో సంప్రదింపులుజరిపింది. రిటర్నింగ్‌ఆఫీసర్ల పేర్లను ఖరారు చేసేందుకు చర్యలుచేపట్టింది. ఈ మేరకు సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ సోమవారం రాత్రి అనారోగ్య కారణాలతో రాజీనామాచేసిన సంగతి తెలిసిందే. అయితే ధన్‌ఖడ్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదించారు. రాష్ట్రపతి ఆమోదం తర్వాత హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సంతకంతో కేంద్ర హోంశాఖ గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. అనంతరం ఆ విషయాన్ని రాజ్యసభలో సభాధ్యక్ష స్థానంలో ఉన్న ఘన్‌శ్యాం తివారీ ప్రకటించారు. రాజ్యసభ ఎక్స్ అఫీషియో ఛైర్మన్‌గా ఉప రాష్ట్రపతి వ్యవహరిస్తారు.

ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియను ఇసి మొదలుపెట్టింది. ఉభయసభల్లో అధికార, విపక్షాల బలబలాలు 2022లో బాధ్య తలు చేపట్టిన జగదీప్ ధన్‌ఖడ్ 2027 వరకు కొనసాగించాల్సి ఉంది. కానీ తన ఐదేళ్ల పదవీ కాలాన్ని మధ్యలోనే ముగించారు. ఆయన రాజీనామాతో భారత రాజ్యాంగ నిబంధనల ప్రకారం తక్షణమే ఉపరాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాల్సి ఉంటుంది. ఉపరాష్ట్రపతి ఎన్నిక విధానం గురించి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 66 వివరిస్తుంది. ఎలక్టోరల్ కాలేజీ ద్వారా ఈ ఎన్నికలు జరుగుతాయి.

ఎలక్టోరల్ కాలేజీలో లోక్‌సభ, రాజ్యసభలకు ఎన్నికైన సభ్యులతోపాటు, నామినేటెడ్ సభ్యులు కూడా ఓటర్లుగా ఉంటారు. అయితే, ఎలక్టోరల్ కాలేజీలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల విధాన సభల సభ్యులకు ఓటుహక్కు ఉండదు. ఉపరాష్ట్రపతిని ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు నైష్పత్తిక ప్రాతినిథ్య విధానంలో ఏక ఓటు బదిలీ విధానం ద్వారా రహస్య పద్ధతిలో పరోక్ష విధానంలో ఎన్నుకుంటారు.

కాగా, ఎలక్టోరల్ కాలేజీలో ఖాళీలు ఉన్నాయనే కారణంతో ఎన్నికను వాయిదా వేయడానికి ఉండదు. ఉపరాష్ట్రపతి ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి 5 యేళ్లు పదవిలో ఉంటారు. పదవీ కాలపరిమితి పూర్తయిన ఉపరాష్ట్రపతి, కొత్తగా ఎన్నికైన ఉపరాష్ట్రపతి బాధ్యతలు స్వీకరించే వరకు పదవిలో ఉంటారు. ఉపరాష్ట్రపతి పదవికి పోటీ చేయడానికి అర్హతలను కూడానిర్దేశించింది. భారతీయ పౌరుడై ఉండాలి. 35 సంవత్సరాల వయసు నిండి ఉండాలి. రాజ్యసభకు ఎన్నిక అయ్యేందుకు అవసరమైన అర్హతలు ఉండాలి. కేంద్ర, రాష్ట్ర, స్థానిక సంస్థల్లో ఆదాయం పొందే ప్రభుత్వ ఉద్యోగంలో ఉండకూడదు. ఒకవేళ ఉద్యోగి అయితే దానికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. చట్టసభల్లో (పార్లమెంటు, రాష్ట్ర శాసనసభ) సభ్యుడై ఉండకూడదు. ఒకవేళ చట్ట సభలో సభ్యుడైతే ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన తర్వాత ఆ చట్టసభ సభ్యత్వం కోల్పోతారు.

ఎన్నిక అనివార్యం అయితే పార్టీల బలాలిలా ఉన్నాయి. మొత్తం 782 ఎంపిలనుంచి ఉపరాష్ట్రపతిని ఎన్నుకోవాలి. 542 లోక్‌సభ స్థానాలు, 240 రాజ్యసభ స్థానాల ఎంపిలు ఎన్నికలో పాల్గొంటారు. ఎన్డీయే బలం ప్రస్తుతం లోక్‌సభలో 293గా ఉంది. రాజ్యసభలో 134 మందివరకూ ఉన్నారు. వారిలో 10 మంది నామినేటెడ్ ఎంపిలు కూడా లేకపోలేదు. ఇక విపక్షం పరంగాచూస్తే 355 మందివరకూ ఉన్నారు. వీరు లోక్‌సభలో 249 మంది, రాజ్యసభలో 106 మందివరకూ ఉన్నారు. లోక్‌సభలో ఇతరులు 20 మంది, రాజ్యసభలో 30 మందివరకూ ఉన్నట్లు అంచనా. ఇపుడు వీరంతా కలిసి రాజ్యసభ ఛైర్మన్‌ను ఎన్నుకుం టారు. నిజానికి ఉపరాష్ట్రపతి అభ్యర్థే రాజ్యసభకు ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.




## జస్టిస్ వర్మ కేసువిచారణ నుంచి తప్పుకున్న సిజెఐ

**న్యూఢిల్లీ, జూలై 23:** ఇంట్లో నోట్ల కట్టలు దొరికిన ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ దాఖలు చేసిన పిటిషన్ విచారణ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ వైదొలిగారు. ఇదే విషయాన్ని ఆయన బుధవారం వెల్లడిం టచారు. విచారణ కమిటీలో తాను ఉన్నందున దాన్ని వేరొక బెంచ్‌కు బదిలీ చేస్తామని పేర్కొన్నారు. జస్టిస్ యశ్వంత్ వర్మ కేసుపై కొంతకాలంగా సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. అయితే తన వాదన వినకుండానే చర్యలు తీసుకుంటున్నారని జస్టిస్ వర్మ ఇటీవల ఆరోపించారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు కూడాచేశారు. ఆవిషయంపై రాజ్యాంగ సమస్యలను లేవనెత్తుతుండడం వల్ల తమ పిటిషన్‌ను వీలైనంత త్వరగా విచారించాలని జస్టిస్ వర్మ తరఫున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంను కోరారు.

దీంతో ఆ పిటిషన్ విచారణ నుంచే జస్టిస్ బీఆర్ గవాయ్ వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. విచారణ కమిటీలో తాను కూడా సభ్యుడిగా ఉన్నందున ఈ కేసును విచారించబోనని సిజెఐ స్పష్టం చేశారు.

ఈ కేసు నుంచి జస్టిస్ బీఆర్ గవాయ్ వైదొలగడంతో ఈ కేసు విచారణకు ప్రత్యేక బెంచ్ ఏర్పాటుచేయడానికి సుప్రీంకోర్టు చర్యలు తీసుకుంటోంది. అయితే అదే కేసులో ఇటీవల న్యాయవాది మాథ్యూస్ నెడుంపర జస్టిస్ వర్మను ఏకవచనంతో సంబోధించడంపై జస్టిస్ గవాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యవసరంగా విచారణ జరపాలని మూడు పిటిషన్లు దాఖలు చేయడంపైనా ఆయన అసహనం వ్యక్తంచేశారు.

## జపాన్‌తో వాణిజ్య ఒప్పందం ఓకే..

### ఇకపై జపాన్ ఉత్పత్తులపై 15% సుంకం

**వాషింగ్టన్,జూలై 23:** జపాన్‌తో భారీ వాణిజ్య ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అలాగే జపాన్‌నుంచి అమెరికా దిగుమతిచేసుకునే వస్తువులపై 15శాతం సుంకాన్ని విధించనున్నట్లుపేర్కొన్నారు. ఈ వాణిజ్య ఒప్పందం ద్వారా అమెరికా 90శాతం లాభాలను పొందుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మేం ఇప్పుడే జపాన్‌తో భారీఒప్పందాన్ని పూర్తి చేశాం. నా సూచనల మేరకు అమెరికాలో జపాన్ 550 బిలియన్ల డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. దానివల్ల 90శాతం లాభాలను పొందుతుంది. అంతేకాకుండా అమెరికా తయారు చేసే కార్లు, బియ్యం వంటి ఉత్పత్తుల విషయంలో జపాన్ మార్కెట్‌ను మా సంస్థల కోసం తెరిచేఉంటుంది. ఇలాంటి ఒప్పందం ఎప్పుడూ జరగలేదని ట్రంప్ పేర్కొన్నారు. అయితే ఇటీవల ట్రంప్ రాసిన లేఖలో జపాన్ వస్తువులపై 25శాతం సుంకం విధించినున్నట్లు చెప్పారు. కానీ తాజాఒప్పందంలో 15శాతంగా సవరణ చేశారు.

## చైనా పౌరులకు భారత్ టూరిస్టు వీసా జారీ షురూ!

**బీజింగ్,జూలై 23:** కొవిడ్, గల్వాన్ సంఘర్షణల నేపథ్యంలో నిలిపివేసిన చైనీయులకు ఇచ్చే పర్యాటక వీసాలను భారత్ తిరిగి పునరుద్ధరిస్తోంది. ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగుపరుచుకునేలా ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఫలితంగా దాదాపు ఐదేళ్ల తర్వాత చైనీయులకు భారత్ టూరిస్టు వీసాల జారీ ప్రక్రియను పునఃప్రారంభిస్తున్నట్లు చైనాలోని భారత రాయబార కార్యాలయం ప్రకటించింది.

గురువారం నుంచి చైనా పౌరులకు టూరిస్టు వీసాలు మంజూరు చేయనున్నట్లు వెల్లడించింది. 2025 జూలై 24 నుంచి చైనా పౌరులు భారత పర్యటక వీసాలకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకోసం ముందుగా ఆన్‌లైన్‌లో వీసా అప్లికేషన్‌ను నింపి ప్రింట్ చేసుకోవాలి. ఆ తర్వాత వెబ్‌లింక్‌తో అపాయింట్‌మెంట్ బుక్ చేసి భారత్ వీసా అప్లికేషన్ కేంద్రానికి వెళ్లాలి. ఈ సమయంలో తప్పనిసరిగా వారి పాస్‌పోర్ట్, వీసా అప్లికేషన్ ఫారమ్, ఇతర పత్రాలు సమర్పించాలి.

## రికవరీ సొమ్ముతో పరారైన ఢిల్లీ ఎస్ఐలు!

**న్యూఢిల్లీ, జూలై 23:** ఢిల్లీ పోలీసు విభాగంలో సబ్‌ఇన్‌స్పెక్టర్లుగా పనిచేస్తున్న అంకుర్ మాలిక్, నేహా పునియా సైబర్ నేరగాళ్ల నుంచి రికవర్ చేసిన రూ. 2 కోట్ల సొమ్ముతో పరారయ్యారు. తీవ్ర గాలింపు అనంతరం ఇండోర్‌లో పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. ఆ ఘటన పోలీసు వర్గాల్లోనే కాకుండా, సాధారణ ప్రజల్లోనూ తీవ్ర చర్చకు దారితీసింది. ఢిల్లీ సైబర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా ఉన్న అంకుర్ మాలిక్ పలు సైబర్ కేసులను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించాడు. బాధితుల నుంచి రికవరీ చేసినడబ్బునువారికి అందించకుండా ఒక పక్కా పథకం ప్రకారంవ్యవహరించాడు. నకిలీ ఫిర్యాదుదారులపేరిట బ్యాంకు ఖాతాలుతెరిచి, ఈ ఖాతాలకు రూ. 2 కోట్లను మళ్లించాడు. ఆ తర్వాత తెలివిగా ఏడు రోజుల సెలవు తీసుకుని అదృశ్యమయ్యాడు. ఆశ్చర్యకరంగా, అదే సమయంలో అతని బ్యాచ్‌కు చెందిన మహిళా ఎస్సై నేహా పునియాకూడా కనిపించకుండా పోయింది. వీరి అదృశ్యంపై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా షాకింగ్ వివరాలు బయటపడ్డాయి. 2021లో శిక్షణ సమయంలో వీరిద్దరి మధ్య సన్నిహిత సంబంధం ఏర్పడిందని, అప్పటి నుంచే రికవరీ సొమ్ముతో పరారయ్యే పథకం రూపొందించుకున్నారని తేలింది.

## బలూచిస్థాన్‌లో పరువు హత్య!

**కరాచి, జూలై 23:** పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్‌లో ఒక మహిళ, ఆమె ప్రియుడు కులపెద్దలమండలి(జిర్గా) ఆదేశాల మేరకు దారుణ హత్యకు గురైన భయానక వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దేశం మొత్తం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ హృదయ విదారక ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహావేశాలు రేకెత్తించగా, బలూచిస్థాన్ పోలీసులు వేగంగా స్పందించి, ఆ మహిళ సోదరుడు, జిర్గా నాయకుడు సహా 13 మందిని అరెస్ట్ చేశారు. అనైతిక సంబంధం పేరిట మరణశిక్ష విధించారు. వైరల్ అయిన వీడియోలో బానో బీబీ, ఇహ్సానుల్లా అనే జంటను అనైతిక సంబంధం ఆరోపణతో ఒక ఎడారి ప్రాంతంలో కాల్చిచంపారు. ఈ హత్యలో బానో బీబీ సోదరుడుకూడా పాల్గొన్నట్టు తెలిసింది. జిర్గా నాయకుడు సర్దార్ షేర్బాజ్ సటక్‌జాయ్ ఈ హత్యకు ఆదేశించినట్టు పోలీసులు వెల్లడించారు. వీడియోలో బానో బీబీ ఖురాన్‌ను చేతిలో పట్టుకుని నాతో ఏడు అడుగులు నడవండి ఆ తర్వాత నన్ను కాల్చవచ్చుఅని బ్రాహ్వీ భాషలో చెప్పినట్టు కనిపిస్తుంది. ఆ వెంటనే, ఆమె, ఇహ్సానుల్లాను బహిరంగంగా, అత్యంత దగ్గరినుంచి కాల్చి చంపారు. ఈనెల 20న ఈవీడియో సామాజిక మాధ్యమాలకు ఎక్కడంతో పౌర హక్కుల కార్యకర్తలు, బలోచ్ గ్రూపుల నుంచి పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి. ఈ ఘటన పాకిస్థాన్‌లో పరువు హత్యల సమస్య ఎంత తీవ్రంగా ఉందో మరోసారి ప్రపంచానికి చాటి చెప్పింది.

## అపాయింట్‌మెంట్ లేకుండానే రాష్ట్రపతి భవన్‌కు ధన్‌ఖడ్!



**న్యూఢిల్లీ, జూలై 23:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా రాజీనామా చేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే ధన్‌ఖడ్ తన లేఖను సమర్పించేందుకు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లిన సమయంలో ఎలాంటి అపాయింట్‌మెంట్ లేదన్న వార్తలు వస్తున్నాయి. అలా ఆయన ఎందుకు చేశారన్నది గందరగోళంగా మారింది. కాగా, జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి సోమవారం రాత్రి రాజీనామా చేశారు. ఆరోగ్య సమస్యల నేపథ్యంలో వైద్యుల సూచన మేరకు రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ప్రకటించారు. ఆ విషయం రాత్రి 9.25 గంటలకు వెల్లడించారు. అయితే తన రాజీనామా లేఖను మెయిల్ ద్వారా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపినట్లు తెలిసింది. కానీ తాజాగా ధన్‌ఖడ్ రాజీనామా వ్యవహారంలో ఆసక్తికర విషయం వెలుగు చూసింది. ధన్‌ఖడ్ నేరుగా రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి ముర్ముకు తన రాజీనామా లేఖను అందించినట్లు తెలుస్తోంది. ఆ సమయంలో రాష్ట్రపతి భవన్‌కు చేరుకునేందుకు ఎలాంటి అపాయింట్‌మెంట్ తీసుకోలేదని ముమ్మరప్రచారం జరిగింది. ఉపరాష్ట్రపతి ఎటువంటి సమాచారం లేకుండా రాష్ట్రపతి భవన్‌కురావడంతో అక్కడిసిబ్బంది గందరగోళ పరిస్థితికి లోనయ్యారని తెలుస్తోంది. సాధారణంగా రాష్ట్రపతిని ఎవరు కలవాలనుకున్నా ముందుగానే కార్యక్రమం షెడ్యూల్ అయ్యిఉంటుంది. కానీ ఇప్పుడు ధన్‌ఖడ్ అకస్మాత్తుగా సోమవారం రాత్రి 9 గంటలకు రాష్ట్రపతిని కలవడానికి రావడంతో ఎడిసి సైనిక కార్యదర్శి ఆ విషయాన్ని అధికారులకు వెంటనే తెలియజేశారట. అనంతరం ముర్ముతో సమావేశం జరిగిన తర్వాత రాజీనామా లేఖను ధన్‌ఖడ్ సమర్పించారని తెలుస్తోంది. ఆ తర్వాతనే రాజీనామా విషయాన్ని ప్రకటించారని సమాచారం. కాగా, జగదీప్ ధన్‌ఖడ్ చేసిన రాజీనామాను ద్రౌపదీ ముర్ము మంగళవారం ఆమోదించారు. అనంతరం హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సంతకంతో కేంద్ర హోంశాఖ గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఆ విషయాన్ని రాజ్యసభలో సభాధ్యక్ష స్థానంలో ఉన్న తివారీ ప్రకటించారు. మధ్యాహ్నం 12 గంటలకు రాజ్యసభ సమావేశం కాగానే హోంశాఖ నోటిఫికేషన్ గురించి సభ్యులకు ఘన్‌శ్యాం తివారీ వివరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఏ) కింద ధన్‌ఖడ్ చేసిన రాజీనామా వెంటనే అమల్లోకి వస్తుందని హోంశాఖ నోటిఫికేషన్ వెల్లడించిందని తెలిపారు.

## ట్రంప్ 25 సార్లు చెప్పినా మౌనం వీడని మోడీ!

### ఎఐసిసి నేత, ఎంపి రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ,జూలై 23:** భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణను కుదిర్చింది తానేనని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25సార్లు చెప్పుకున్నారంటే, తెరవెనుక ఏదోజరిగిఉంటుందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదర్చడానికి ట్రంప్ ఎవరని ఆయన ప్రశ్నించారు. అది ట్రంప్ చేయాల్సిన పని కానేకాదన్నారు. దీనిపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇప్పటివరకు ఒక్కసారి కూడా సమాధానం ఇవ్వలేదని మండిపడ్డారు. బుధవారం ఢిల్లీలోని పార్లమెంట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై విపక్షాలు చేస్తున్న డిమాండ్‌కు ప్రధాని అంగీకరించే అవకాశమే లేదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఒకవేళ దీనిపై ప్రధాని మోడీ ప్రకటన చేయాల్సి వస్తే, ట్రంపే భారత్ పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదిర్చారని చెప్పాల్సి వస్తుందని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని స్వయంగా చెప్పేందుకు మోడీ అంగీకరించరన్నారు. కానీ అదే నిజమని ఆయన పేర్కొన్నారు. ట్రంపే భారత్ పాక్‌లతో కాల్పుల విరమణ చేయించారని, ఈవిషయం యావత్ ప్రపంచానికి తెలుసన్నారు. ఇది కేవలం కాల్పుల విరమణకు సంబంధించిన అంశం కాదని, ఇంతకంటే పెద్ద సమస్యల గురించి తాము పార్లమెంటులో చర్చించాలని భావిస్తున్నామని రాహుల్ పేర్కొన్నారు.

రక్షణ రంగం, రక్షణ రంగ పరిశ్ర మలు, ఆపరేషన్ సిందూర్‌పై చర్చిస్తామని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం పరిస్థితేం బాగాలేదని యావత్ ప్రపంచానికి తెలుస న్నారు. ప్రధాని మోడీ విదేశీ పర్యటననుంచి తిరిగి రాగానే, ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంటులో చర్చిస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పిందన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను ఆపానని ట్రంప్ 25సార్లు చెప్పుకోగా, అది ఇంకా కొనసాగుతోందని మోడీ సర్కారు వాదిస్తోందని రాహుల్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్‌లో విజయం సాధించామని చెబుతూనే, దాన్ని ఇంకా కొనసాగిస్తున్నామని చెప్పడంలో అర్థం లేదని ఆయన విమర్శించారు. ఆపరేషన్ సిందూర్ గురించి వివరించేందుకు భారత అఖిలపక్ష ఎంపీలతో కూడిన టీమ్‌లు ప్రపంచ దేశాల్లో పర్యటించిన అంశంపైనా రాహుల్ స్పందించారు. భారత విదేశాంగ విధానాన్ని మోడీ సర్కారు ధ్వంసం చేసిందని, అఖిలపక్ష ఎంపీల పర్యటనల వల్ల మన దేశాన్ని ఏ ఒక్కరూ సమర్థించలేదన్నారు.

## ఫెడ్ రిజర్వు అధ్యక్షుడిపై ట్రంప్ ధ్వజం



**వాషింగ్టన్,జూలై 23:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్‌పై మరోసారి ధ్వజమెత్తారు. పావెల్ ఒక మూర్ఖుడని కామెంట్ చేశారు. వడ్డీ రేట్లను చాలా ఎక్కువగా కొనసాగించారని.. ఆయనను ఎనిమిది నెలల్లో పదవి నుంచి తప్పించనున్నట్లు పేర్కొన్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు చాలా బలంగా ఉందన్నారు. అన్నిరంగాల్లో దూసుకెళ్తూ రికార్డులు సృష్టిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. పావెల్ కారణంగా జనం ఇళ్లు కొనలేకపోతున్నారని వడ్డీ రేట్లను చాలా ఎక్కువగా ఉండేలా చేస్తున్నాడని బహుశా రాజకీయ కారణాలతోనే అలా చేస్తుండవచ్చని ఆరోపించారు. వాస్తవానికి ట్రంప్ 3శాతం పాయింట్లు తక్కువగా ఉండాలని కోరుకుంటున్నారు. గతంలోనూ సెంట్రల్‌బ్యాంక్ ఛైర్మన్‌గా ఉన్న పావెల్‌ను తొలగిస్తామని పేర్కొన్నారు. అయితే, తాను పూర్తికాలం ఈ పదవిలో ఉంటానని అప్పటి వరకు వీడేది లేదని పావెల్ స్పష్టం చేశారు. ట్రంప్ ఆయనను ఎందుకు తొలగించాలనుకుంటున్నారో మాత్రం స్పష్టత ఇవ్వలేదు. కానీ, చాలాకాలంగా వడ్డీ రేట్లను తగ్గించడం లేదని ఆరోపిస్తూ వస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం పావెల్‌ను ట్రంప్ తొలగించాలన్న నిర్ణయం తీసుకుంటే కారణాలను చట్టబద్ధంగా వివరించాల్సి ఉంటుంది. తన ఆరోపణలను నిజమేనని నిరూపించేందుకు ఆధారాలను సైతం సమర్పించాల్సి ఉంటుంది.

ఈ ఏడాది వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచినందుకు ట్రంప్ ఫెడ్ ఛైర్మన్‌పై ఆగ్రహంతో ఉన్నారు. ట్రంప్ సుంకాల ఆందోళన మధ్య బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ గురువారం ప్రధా వడ్డీ రేట్లతో పావుశాతం తగ్గించడంతో 4.25శాతానికి చేరింది. అయితే, యుఎస్ ఫెడరల్ రిజర్వ్ చివరిసారిగా గతేడాది డిసెంబర్‌లో వడ్డీ రేట్లను తగ్గించింది. అయితే, ఇటీవల ఫెడ్ ఛైర్మన్ వడ్డీరేట్లను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించారు. ట్రంప్ ఆర్థిక విధానాలకు సంబంధించిన ప్రభావం, ద్రవ్యోల్బణం, ఆర్థికవృద్ధిపై సుంకాల ప్రభావం స్పష్టంగా కనిపించే వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోకూడదని నిర్ణయించినట్లు పలు నివేదికలు తెలిపాయి. రాజకీయ నేతల ఇష్టానుసారంగా వడ్డీ రేట్లను మార్చే కేంద్ర బ్యాంకుల కారణంగా దేశాల్లో ద్రవ్యోల్బణం పెరుగుదల, ఇతర ఆర్థిక సమస్యలుంటాయని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. నివేదికల ప్రకారం.. వడ్డీ రేట్ల విషయంలో జెరోమ్ పావెల్ నిర్ణయాలతో డొనాల్డ్ ట్రంప్ సంతోషంగా లేరని, దాంతో ఆయనను తొలగించాలని భావిస్తున్నారు. అయితే, ఫెడ్ ఛైర్మన్‌ను నేరుగా తొలగించే హక్కు అధ్యక్షుడికి లేదని న్యాయ నిపుణులు చెబుతున్నారు.

## అద్దె ఇంట్లో బోగస్ ఎంబసీ

### నకిలీ రాయబారి అరెస్ట్, కార్లు, నగదు, కీలకపత్రాలు స్వాధీనం

**లక్నో,జూలై 23:** ఒక వ్యక్తి ఏకంగా అద్దె ఇంట్లో నకిలీ రాయబార కార్యాలయం నిర్వహిస్తున్నాడు. లగ్జరీ, ఫ్యాన్సీ దౌత్యకార్లతో రాయబారిగా బిల్డప్ ఇచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు షాక్ అయ్యారు. చివరకు ఆ వ్యక్తిని అరెస్ట్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీ శివారు ప్రాంతమైన ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. హర్షవర్ధన్ జైన్ అనే వ్యక్తి విలాసవంతమైన రెండంతస్తుల భవనాన్ని అద్దెకు తీసుకున్నాడు. అమెరికా నేవీ అధికారి స్థాపించిన ఏదేశం గుర్తించని 'వెస్టార్క్టికా' రాయబార కార్యాలయాన్ని ఏర్పాటు చేశాడు. తనను తాను రాయబారిగా అందరితో పరిచయం చేసుకున్నాడు. రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, ఇతర ప్రముఖులకు సంబంధించిన మార్ఫింగ్ ఫొటోలువినియోగిస్తూ ఆదరణ పొందు తున్నాడు. కాగా, జూలై 22న ఉత్తర ప్రదేశ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్‌కు ఈ నకిలీ రాయబార కార్యాలయం గురించి తెలిసింది. దీంతో ఆ భవనంపై రైడ్ చేశారు. హర్షవర్ధన్ జైన్‌ను అరెస్ట్ చేశారు. నాలుగు లగ్జరీ కార్లు, 12 మైక్రోనేషన్ల దౌత్యపాస్‌పోర్ట్‌లు, విదేశాంగ మంత్రిత్వ శాఖ స్టాంపులున్న పత్రాలు, 34 దేశాల స్టాంపులు, రూ.44 లక్షల నగదు, విదేశీ కరెన్సీ, 18 దౌత్య నంబర్ ప్లేట్‌లను స్వాధీనం చేసుకున్నారు. హర్షవర్ధన్ జైన్‌పై పలుసెక్షన్లకింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు విదేశాల్లో పని పేరుతో జాబ్ రాకెట్టును హర్షవర్ధన్ జైన్ నడుపుతున్నాడని, మనీలాండరింగ్ నెట్‌వర్క్‌లోనూ భాగమని పోలీసులు ఆరోపించారు.

## సంక్షిప్తంగా..

### గువాహాతిలో ఐఐటి విద్యార్థుల ఆందోళన

**గువాహతి, జూలై 23:** అస్సాంలో ఉన్న గౌహతి ఐఐటిలో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. పెంచిన ఫీజులను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఐఐటీ గౌహతి క్యాంపస్‌లో వందల సంఖ్యలో రీసర్చ్ స్కాలర్లు, ఎంటెక్ విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. అత్యధిక స్థాయిలో ఫీజుల్ని పెంచినట్లు ఆరోపించారు. పీహెచ్‌డీ విద్యార్థులకు ఈ ఏడాదినుంచి ఫీజుపెంచేశారు. దీంతో పాటు బిటెక్, ఎంటెక్ కోర్సులు చదువు తున్న విద్యార్థులకుకూడా ఫీజుపెంచినట్లు తెలుస్తోంది. జూలై 17న విద్యార్థులు, మేనే జ్మెంట్ మధ్య చర్చలుజరిగాయి. ఆ చర్చల్లో ఫీజు పెంచడం లేదని అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈనెల 22వ తేదీన జూలై నవంబర్‌కు చెందిన సెమిస్టర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంది. అయితే ఫీజు చెల్లించకుండా సెమిస్టర్ రిజిస్ట్రేషన్ జరగదు. కానీ రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ఐఐటి స్పష్టమైన ప్రకటన చేయలేదు. సంబంధిత శాఖలకు వెళ్లిన రీసర్చ్ స్కాలర్ విద్యార్థులకు చేదు అనుభవం ఎదురైంది.

### ఆస్ట్రేలియాలో భారతీయుడిపై వర్ణ వివక్ష దాడి

**అడిలైడ్,జూలై 23:** ఆస్ట్రేలియాలో భారతీయుడిపై అటాక్ జరిగింది. 23 ఏళ్ల విద్యార్థి చరణ్‌ప్రీత్ సింగ్‌ను కొట్టారు. సెంట్రల్ అడిలైడ్‌లో ఆదాడి ఘటన చోటుచేసుకున్నది. వర్ణవివక్ష పేరుతో అటాక్ జరిగినట్లు తెలుస్తోంది.సిటీ లైట్ డిస్‌ప్లేను చూసేందుకు భార్యతో కలిసి వెళ్లిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నది. జూలై 19వ తేదీన ఈ అటాక్ జరిగినట్లు తెలుస్తోంది. ప్రత్యక్ష సాక్షుల వీడియోప్రకారం అయిదుగురు వ్యక్తులు పదునైన ఆయుధాలతోవచ్చి దాడిచేశారు. ఎటువంటి వార్నింగ్ ఇవ్వకుండానే పంచ్‌లు విసిరారు. అటాక్ చేసి దుర్భాషలాడారు. రోడ్డుపై సింగ్ అపస్మారకస్థితిలో పడిపోయాడు. తీవ్ర గాయాలయ్యాయి. ఇండియన్ అని తిడుతూ.. వాళ్ల పంచ్‌లు విసిరినట్లు సింగ్ తెలిపాడు. దాడి చేస్తున్న దృశ్యాలను సింగ్ భార్య షూట్ చేసింది. కారు రిజిస్ట్రేషన్ నెంబర్‌ను వీడియో తీసింది. ఈ కేసును పోలీసులు విచారిస్తున్నారు.

### సాధారణ పౌరుడిలా పబ్లిక్‌ట్రామ్‌లో సౌదీ యువరాజు

**దుబాయి,జూలై 23:** కట్టుదిట్టమైన,శక్తివంతమైన భద్రతమధ్య ప్రయాణాలు సాగించే దుబాయి యువరాజు సాధారణ పౌరుడిలా పబ్లిక్‌ట్రామ్‌లోప్రయాణించారు. సహజంగా పాలకులు ఏదైనా ప్రాంత సందర్శనకు వెళ్లాలన్నా అధికారులు పది రోజులు ముందుగానే ఏర్పాట్లు చేస్తుంటారు. ఆ ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేస్తుంటారు. అయితే, దుబాయ్ పాలకుడు అందుకు విరుద్ధంగా పబ్లిక్ ట్రామ్‌లో ప్రయాణించిన స్థానికులను ఆశ్చర్యానికి గురిచేశారు. దుబాయ్ పాలకుడు షేక్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తుమ్ తాజాగా పబ్లిక్ ట్రామ్‌లో ప్రయాణించారు. ట్రామ్ స్టేషన్ సందర్శనకు వచ్చిన ఆయన అధికారులతో మాట్లాడారు. అనంతరం రద్దీగా ఉన్న ట్రామ్‌లో సామాన్యుడిగా ప్రయాణించారు. అందులో ఉన్న ప్రయాణికులు పాలకుడిని చూసి ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు.

### మినీ బస్సు, రవాణా ట్రక్కు ఢీ, 17 మంది మృతి

**హారారే,జూలై 23:** మినీ బస్సు, రవాణా ట్రక్కు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో 17 మంది మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. సమచారం అందుకున్న అధికారులు, వెంటనే సహాయక చర్యలు ప్రారంభించారు. జింబాబ్వేలోని జోహన్నెస్‌బర్గ్ ఈ ఘోరప్రమాదం జరిగింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈశాన్య జింబాబ్వేలోని రాజధాని హారారేకు ఆగ్నేయంగా 25 కి.మీ దూరంలో చితుంగ్విజా సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ట్రక్కు డ్రైవర్ నియంత్రణ కోల్పోయిన తర్వాత ట్రక్కు ఎదురుగా ఉన్న లేన్‌లోకి దూసుకెళ్లి ఢీకొట్టాడు. ఆ తర్వాత రోడ్డుపై నడుస్తున్న ఇద్దరు వ్యక్తులను ఢీకొన్నట్లు పోలీస్ ప్రతినిధి పాల్ న్యాతి తెలిపారు. దీంతో కొంతమంది పాదచారులతో సహా 17 మంది బాధితులు ఘటనాస్థలిలోనే మరణించారని చెప్పారు. మినీబస్సులోని 17మంది ప్రయాణికుల్లో పదిహేనుమంది మరణించారని పేర్కొన్నారు.

### వైద్యుడి కోసం వచ్చి రిసెప్షనిస్టుపై దాడి

**ముంబయి,జూలై 23:** మహారాష్ట్రలోని ఆసుపత్రిలో ఒక వ్యక్తి వైద్యుడి కోసం వచ్చిన వ్యక్తి రిసెప్షనిస్తుపై దాడిచేసారు. అక్కడున్న రిసెప్షనిస్ట్ డాక్టర్ మీటింగ్‌లో ఉన్నారు కాసేపు వెయిట్ చేయండి అని అతనితో చెప్పింది. దీంతో ఆగ్రహించిన సదరు వ్యక్తి ఆమెపై దాడికి పాల్పడ్డాడు. ఆమె జుట్టు పట్టుకొని లాగి దుర్భాషలాడాడు. హాస్పిటల్ సిబ్బందితో సమాచారం అదుకున్న పోలీసులు ఈ కేసుపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా, భారత న్యాయ సంహితాలోని పలు సెక్షన్ల ప్రకారం మహిళలపై దాడి, అసభ్యకరమైన పదజాలం, మహిళ వినయాన్ని అవమానించడం వంటి అభియోగాలతో నిందితుడిపై కేసు నమోదు చేశామని ఒక పోలీసు అధికారి తెలిపారు.

# ఉద్యోగాల కల్పనే ప్రధాన లక్ష్యంగా ఐటి, డాటా సెంటర్లు, జిసిసిలపై దృష్టి: మంత్రి లోకేష్

**విశాఖపట్నం ప్రతినిధి, జూలై 23, ప్రభాత వార్త :** రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో విశాఖ మహానగర రూపురేఖలు మారబోతున్నాయి. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన బుధవారం జరిగిన 9వ ఎస్ఐపిబి (స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డు) సమావేశంలో ఐటి రంగంలో 20,216కోట్ల పెట్టుబడులు, 50,600 ఉద్యోగాలు కల్పించే నాలుగు భారీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. గత ఏడాది కాలంలో మంత్రి లోకేష్ చేస్తున్న కృషితో విశాఖ ఐటి హబ్ గా రూపుదిద్దుకోనుంది. ఇటీవల మంత్రి లోకేష్ బెంగుళూరు పర్యటన సందర్భంగా 35వేల ఉద్యోగాలు కల్పించే రెండు ప్రముఖ సంస్థలతో ఒకేరోజు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఆ రెండు సంస్థలకు తాజాగా జరిగిన ఎస్ఐపిబి సమావేశంలో పచ్చజెండా ఊపారు. ఆరోజున ఎంఓయులు కుదుర్చుకున్న సత్వ డెవలపర్స్ సంస్థ విశాఖ మధురవాడలో రూ.1500 కోట్ల పెట్టుబడులు, 25వేల ఉద్యోగాలు, ఎఎన్ఎస్ఆర్ సంస్థ రూ.1000కోట్ల గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జిసిసి)ని ఏర్పాటుచేయడం ద్వారా 10వేలమంది ఉద్యోవగాశాలు కల్పించ నుంది. అదేవిధంగా ఎస్ఐపిబి ఆమోదించిన మరో ప్రముఖ సంస్థ సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ విశాఖపట్నంలో డాటా సెంటర్ పై మొదటిదశలో రూ.1,466 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీనిద్వారా 200 మందికి ఉపాధి లభించనుంది. రెండవదశలో రూ.15,000 కోట్ల పెట్టుబడులు... 400 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఇదిలావుండగా విశాఖ ఎండాడలో బివిఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.1250కోట్లతో వరల్డ్ ట్రేడ్ సెంటర్ ఏర్పాటు చేయబోతోంది. తాజా ఎస్ఐపిబి సమావేశంలో ఆమోదం పొందిన ఈ సంస్థ ద్వారా 15వేలమందికి ఉద్యోగావకాశాలు లభించ నున్నాయి. ప్రఖ్యాత ఐటి సంస్థలైన టిసిఎస్ (12వేల ఉద్యోగాలు), కాగ్నిజెంట్ (రూ.1583కోట్ల పెట్టుబడి, 8వేల ఉద్యోగాలు) త్వరలో విశాఖ కేంద్రంగా తమ కార్యకలాపాలను ప్రారంభిం చేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. గత ఏడాది కాలంగా మంత్రి లోకేష్ అవిశ్రాంత కృషితో రాష్ట్రంలో ఐటి, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జిసిసి), డాటాసెంటర్ల పై లక్షకోట్లు పెట్టుబడులు పెట్టేందుకు, 95 ప్రముఖ సంస్థలు ముందుకు వచ్చాయి. గత ఏడాది నవంబర్ లో లోకేష్ చేసిన పెట్టుబడుల యాత్ర, జనవరిలో దావోస్ వేదికగా వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో యువనేత జరిపిన చర్చలు ఫలవంతమై రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. అయిదేళ్లలో యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని సాకారం చేసేందుకు... పెట్టుబడులు, ఉపాధి కల్పన సబ్ కమిటీ ఛైర్మన్ గా మంత్రి లోకేష్ చేస్తున్న ప్రయత్నాలు సాకారమవుతున్నాయి.



గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్లు క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొండపల్లి

# స్వయం సహాయక సంఘాల ఆర్థిక అభివృద్ధికి వార్షిక రుణ ప్రణాళిక

## - మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయవాడ.జూలై 23,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 7.69 లక్షల స్వయం సహాయక సంఘాల ఆర్థిక అభివృద్ధి కోసం రూ.30,635 కోట్ల వార్షిక రుణ ప్రణాళికతో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ముందుకు సాగుతుందని, రాష్ట్ర సూక్ష్మ.,చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదలకు నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాలు శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. దేశంలోనే ప్రతిష్టాత్మకంగా స్వయం సహాయక సంఘాలను అభివృద్ధి కోసం వెలుగు 2.0 ద్వారా ముందుకు సాగుతున్నామని . రాష్ట్రంలోని అన్ని జిల్లాల గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్లు క్షేత్రస్థాయి సిబ్బందితో రెండు రోజుల సమీక్ష. ప్రణాళిక ముగింపు సమావేశంలో మంత్రి పాల్గొని రానున్న ఏడాదిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు తీసుకోవలసిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి అవసరమైన ఆర్థిక సహాయం అందించేందుకు జాతీయ గ్రామీణ జీవనోపాదుల మిషన్ ప్రత్యేకంగా మహిళ ఆధ్వర్యంలో సంస్థల ఏర్పాటు కోసం దృష్టి పెట్టిందని, 2025- 26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో 2.5 లక్షల మంది మహిళలకు ప్రత్యేకంగా బ్యాంకుల నుంచి వ్యక్తిగత రుణసౌకర్యాలు కల్పించి వస్తు తయారీ, సేవా రంగాలలో వ్యాపార సంస్థలను ఏర్పాటు చేసే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు వెలుగు 2.0 ద్వారా సమర్థవంతంగా ముందుకు సాగేందుకు సరైన ఆలోచనతో ముందుకు వచ్చేలా ప్రోత్సహించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న పీడీలు, డిపిఎంలు మరియు ఏపిఎంలు పనిచేసే జిల్లాల్లో వ్యవసాయ కార్యకలాపాలు విశ్లేషించి రైతులకు అధిక ఆదాయం ఇవ్వగల ప్రణాళికలకు రూపకల్పన చేయాలని ఆయన సూచించారు. ఈ ఏడాదిలో 350 రైతు ఉత్పత్తి గ్రూపులకు రూ++ 98.1 కోట్లు మంజూరయ్యాయని అని, ఆ నిధులను పారదర్శకంగా సమర్థవంతంగా వినియోగించి స్పష్టమైన ఫలితాలు సాధించాలని సూచించారు.

# అంతర్జాతీయ స్థాయికి ఆంధ్ర పర్యాటకం

## పక్కా ప్రణాళికతో టూరిజం టెండర్లు

**రాజంపేట, జూలై 22 ప్రభాతవార్త** ఆంధ్రలోని పర్యాటక అందాలను ప్రపంచానికి చాటేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది .ఏపీ టూరిజం ఈ మేరకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసింది. జాతీయ ,అంతర్జాతీయ స్థాయికి పర్యాటక ప్రాంతాలను తీసుకుపోయి పర్యాటక రంగాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తోంది. అందులో భాగంగానే జాతీయ స్థాయిలోను, అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్ర అందాలను తెలిసేలా ఫెవిలియన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు టెండర్లను కూడా ఏపీ టూరిజం బుధవారం అథారిటీ పిలిచింది. ప్రస్తుతం ప్రపంచంలోనే టాప్ గా ఉన్న బ్యాంకాక్ లోనే ఆంధ్ర పర్యాటక పెవిలియన్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. బ్యాంకాక్ లో పర్యాటకులందరికీ పరిచయమైన క్యూఎస్ఎన్ సి సి కన్వెన్షన్ సెంటర్లో ఆగస్టు 26, 27 ,28 తేదీలలోఖి ఏపీ పెవిలియన్ ఖి ఏర్పాటు చేయనుంది. బ్యాంకాక్ లో ఆంధ్ర అందాలను ప్రపంచానికి చాటేందుకు ఆగస్టు 11 టెండర్లకు చివరి గడువుగా నిర్ణయించారు. అలాగే జాతీయ అంతర్జాతీయ స్థాయి పర్యాటకులు వచ్చే దేశ రాజధాని ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ లో కూడా ఖి ఫెయిత్ కాన్క్లేవ్ ఖి ను ఆగస్టు 12 13 తేదీల్లో ఏర్పాటు చేయనుంది.

# యోగాతో అద్భుత ఫలితాలు

## యోగాధ్యయన పరిషత్ పునరుద్ధరణ: సిఎం చంద్రబాబు

**విజయవాడ జూలై 23,ప్రభాతవార్తప్రతినిధి:** మెరుగైన వైద్య సేవలందించడమే కాదు... ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఈ మేరకు ప్రజల ఆహారపు అలవాట్లు మొదలుకుని... ఆర్గానిక్ ఉత్పత్తులు వినియోగించడం వరకు కార్యాచరణ అమలు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. బుధవారం సచివాలయంలో వైద్యారోగ్య శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. వైద్యారోగ్య శాఖ పనితీరు.. టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు, మెడికల్ కాలేజీల నిర్మాణం వంటి అంశాలపై సమీక్షలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... భవిష్యత్తులో వైద్య ఖర్చులనేవి ప్రజలకు భరించలేని ఆర్థిక భారంగా మారే ప్రమాదం ఉందని... ఈ భారం తగ్గేలా చేయాలంటే ఆరోగ్యం మీద ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడంతో పాటు.. ఆహారపు అలవాట్లల్లో తీసుకురావాల్సిన మార్పుల పైనా ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం ఉన్న ఆహారపు అలవాట్లను కొనసాగిస్తే.. క్యాన్సర్ వంటి ప్రాణాంతక జబ్బులు వచ్చే ప్రమాదం ఉంది. పురుగు మందులు వినియోగించని ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవాలి. ఈ దిశగా రైతులు, ప్రజలను చైతన్యం చేయాలి. ఈ మేరకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేయాల్సి అని అన్నారు. అప్రమత్తత, ముందు జాగ్రత్త చర్యలతో అందరికీ ఆరోగ్యం అని సిఎం చంద్రబాబు అన్నారు. తగు జాగ్రత్తలతో వ్యాధుల నియంత్రణ చేపట్టాలని అన్నారు. ప్రజలపై వైద్య ఖర్చుల భారం తగ్గాలంటే ఆరోగ్య పరిరక్షణ అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని సిఎం అన్నారు. టాటా ట్రస్ట్ గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో చేపడుతున్న డిజిటల్ నెర్వ్ సెంటర్లు ప్రజారోగ్యంపై ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తాయి. ఇప్పటికే కుప్పంలో పైలెట్ ప్రాజెక్టుగా టాటా డిజిటల్ నెర్వ్ సెంటరును ప్రారంభించాం. వచ్చే ఏడాది జనవరిలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్లను ప్రారంభించబోతున్నాం.. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే ఏడాది చివరికి ప్రారంభించబోతున్నాం. దీని కోసం జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో కమాండ్ కంట్రోల్ సెంటర్లు ఏర్పాటు చేసుకోవాలి. ఈ సెంటర్లను సమర్థవంతంగా నడపగలిగితే.. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చు. తక్కువ ఖర్చులో ఎక్కువ వైద్య సేవలు అందించే ఉద్దేశం తో డిజిటల్ నెర్వ్ సెంటర్లు పని చేస్తున్నాయి.

# రాష్ట్రాభివృద్ధికి కలసికట్టుగా ముందుకు సాగాలి

## - తిరుమలలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**తిరుమల,జూలై 23ప్రభాత వార్తప్రతి నిధి:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషికి కూటమిలోని అన్ని పార్టీలు కలసికట్టుగా ముందుకుసాగాలని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కోరారు. రాష్ట్రవిభజన అనంతరం నష్ట పోయిన రాష్ట్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధివైపు అడుగులేస్తోందని అన్నారు. రాష్ట్రాన్ని,రాష్ట్రప్రజలను ఆశీర్వదించి ,రాష్ట్రాన్ని అభివృద్ధి వైపునడిపే శక్తిని సిఎం చంద్రబాబునాయుడుకు ఇవ్వాలని శ్రీవారిని వేడుకున్నట్లు తెలిపారు. గత ఐదేళ్ళలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందని, అభివృద్ధిలో వెనుకబడిందని స్పీకర్ విమర్శించారు. రాష్ట్రంలోని 14వేల పంచాయతీల్లో అక్టోబర్ 2నాటికి సంపూర్ణ అభివృద్ధి జరగాలని ఆయన ఆకాంక్షించారు. అసెంబ్లీ స్పీకర్ హోదాలో అయ్యన్నపాత్రుడు బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనసమయంలో కుటుంబసభ్యులతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ,అర్చకులు స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం చేయించి రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అదనపు ఇఒ వెంకయ్యచౌదరి స్పీకర్కు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి శేషవస్త్రం బహుకరించారు.

# పంట వేయకపోయినా బీమాకు అవకాశం

**విజయవాడ,జూలై23,ప్రభాతవార్తప్రతినిధి:** పంట వేయకపోయినా బీమా చేసుకోవచ్చు. ఈ అవకాశాన్ని కూటమి ప్రభుత్వం రైతులకు కల్పించింది. బీమా చేశాక పంట సాగు చేసి ఆ వివరాలను ఈపంటలో తప్పనిసరిగా నమోదు చేయాల్సి ఉంటుంది. ఇంతవరకు పంట వేసిన తర్వాత బీమా చేయించుకునే వారు. వర్షాల్లేక చాలా మంది కర్షకులు నాట్లు వేయలేకపోతున్నారు. వీరంతా బీమాకు దూరమవుతున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం కర్షకులకు ప్రయోజనం చేకూరేలా పంట వేయకపోయినా ముందు బీమా చేయించుకుని ఆ తర్వాత పంట వేసుకునే వెసులుబాటు కల్పించింది. తద్వారా ఎక్కువ మంది రైతులకు ప్రయోజనం కలుగుతుంది. తక్కువ ప్రీమియంతో ఎక్కువ ప్రయోజనం పొందేలా ఫసల్ బీమా యోజన పథకాన్ని రూపొందించారు. ఈ పథకం కింద ఒక్కో జిల్లాలో ఒక్కో పంటకు బీమా చేసే అవకాశముంది.



# విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులను కేంద్ర నిధులతో చేపట్టండి

## - అమరావతి పనుల పూర్తికి సహకరించాలి - కేంద్రమంత్రికి టిడిపి ఎంపీల వినతి

**విజయవాడ,జూలై23,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్కు చెందిన పలు పట్టణ ప్రాజెక్టులపై తెలుగుదేశం పార్లమెంటు సభ్యులు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్లాల్ ఖట్టర్ను కలిశారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, టిడిపి పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు నేతృత్వంలో ఎంపీలంతా కేంద్రమంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. పట్టణ పేదల ఇళ్ళ నిర్మాణం పూర్తి చేయడంలో ఉన్న సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని, అమరావతిలో వివిధ ప్రాజెక్టుల పూర్తికి సహకరించాలని, విజయవాడ, విశాఖపట్నాల్లో మెట్రో రైలు ప్రాజెక్టులను కేంద్ర నిధులతనే చేపట్టాలని కోరారు. 'విజయవాడ, విశాఖపట్నం మెట్రోరైలు ప్రాజెక్టుకులకు కలిపి రూ.39,362 కోట్లు ఖర్చవుతుందని అంచనా. 2017 మెట్రో రైలు విధానం కింద దీనికి కేంద్రం 100% ఆర్థిక సాయం చేయాలి. జాతీయ రహదారి 16లో విశాఖపట్నంలో 20 కిలోమీటర్లు, విజయవాడలో 4.7 కి.మీ.మేర ఇంటిగ్రేటెడ్ డబుల్ డెకర్ ఫ్లై ఓవర్, మెట్రో కారిడార్ల నిర్మాణానికి అనుమతివ్వాలి. ఈ ప్రాజెక్టుల డీపీఆర్ తయారీ, దానికయ్యే ఖర్చును ఎన్హెచ్ఏఐతో కలిసి పంచుకోవడంపై పట్టణాభివృద్ధిశాఖ నిర్ణయించాలి' అని కేంద్రమంత్రిని ఎంపీలు కోరారు. ఢిల్లీలో తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి స్థలాన్ని కేటాయించాలని మంత్రిని కోరారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద సీఆర్డీయే సమర్పించిన ప్రతిపాదనలకు త్వరగా ఆమోదం తెలిపాలని కేంద్రమంత్రిని ఎంపీలు కోరారు. హరిత రవాణా, పునరుత్పాదక ఇంధనం తదితర ప్రాజెక్టులు కేంద్ర ప్రభుత్వం లక్ష్యసాధనకు అనుగుణంగా ఉన్నందున కేంద్రం 25% ఆర్థిక సాయం చేయాలని కోరారు.

# దుర్గమ్మకు నేడు ఆలయలో ఆషాఢం సారె

ఇంద్రకీలాద్రి, జూలై 23, ప్రభాతవార్త దుర్గమ్మవారికి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం లో పనిచేస్తున్న ఉద్యోగులందరూ ఇఓ వికె శీనా నాయక్ నేతృత్వంలో గురువారం ఆషాడ మాసం సారె నందించనున్నారు. ఆషాడమాసం చివరిరోజు అమావాస్య నాడు ఈ సారెను సమర్పిస్తామని వైదిక పండితులు తెలిపారు. గురువారం నుండి చండీహోమం, విఘ్నేశ్వర, సరస్వతి, తదితర హోమాది క్రతువులు దేవస్థానంలో శ్రీకృష్ణ, రాద ల మూర్తులు వేంచేసియున్న ప్రాంతంలో నూతనంగా నిర్మాణమైన యాగశాలలో నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. జగన్మాత దుర్గమ్మ వారికి బుధవారం భక్తబృందాలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆషాడం సారెను సమరి ్పంచారు. మేళతాళాలు, డప్పువాయిద్యాల నడుమ పలు ప్రాంతాలకు చెందిన బృందాలు తమ ఇంటి ఆడపడుచుగా భావించి దుర్గమ్మవారికి సారె సమర్పించారు. ఆషాడం సారె సమర్పించిన భక్తుల బృందాలకు దుర్గమ్మవారి దర్శనంఏర్పాటు చేసిన అధికారులు అన్నప్రసాదాలు అందించారు.

# అన్ని హంగులతో కూడినపార్కు షటిల్ కోర్టును ప్రారంభించిన మంత్రి నారాయణ



**నెల్లూరు, జులై 23, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో పార్కుల పండుగ కొనసాగుతుంది. నగరంలోని తొమ్మిదో డివిజన్ ఎఫ్సీఐ కాలనీలో 60 లక్షల రూపాయలతో ఆధునీకరించిన పార్కు, అదే విధంగా 13 డివిజన్లో 15 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన షటిల్ కోర్టును రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి ప్రారంభించారు. ముందుగా డివిజన్కు విచ్చేసినటువంటి మంత్రి నారాయణకు స్థానిక మహిళలు మంగళహారతులతో పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. అభివృద్ధి ప్రదాతకు జై అంటూ నినాదాలు చేపట్టారు. అన్ని హంగులతో పార్కులో ఆహ్లాదభరిత వాతావరణం కల్పించిన మంత్రికి స్థానిక చిన్నారులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి పిల్లలతో ఆటలాడించి షటిల్ సరదాగా ఆడి ఉత్సాహాన్ని నింపి చాక్లెట్లను పంచిపెట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ షటిల్ కోర్టును, పార్కును ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. సిటీలో 56 స్థలాలను గుర్తించి పార్కులుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని, పిల్లల కోలాహలం చూస్తే ఆనందంగా ఉందన్నారు. పని చేసే ప్రభుత్వం ఎలా ఉంటుందో చూస్తున్నారని, విజయదశమి నుంచి సిటీలో రోడ్లను స్వీపింగ్ మిషన్లతో శుభ్రం చేస్తారని, రాష్ట్రంలో ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి ఏర్పాటు చేస్తామన్నారు. ఆరు జిల్లాల్లో సాలిడ్ వేస్ట్ మెనేజ్మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని, ఏపీని చెత్త రహిత రాష్ట్రంగా మారుస్తామన్నారు. డ్రైన్ల పనులు కూడా పూర్తి చేస్తామని, నెల్లూరులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి రూ.165 కోట్లు మంజూరు చేసిన సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. సాగునీటి కాలువల పనులు కూడా ప్రారంభిస్తామని దోమల రహితంగా నెల్లూరు నగరాన్ని తీర్చిదిద్దుతామన్నారు. మాది మాటల ప్రభుత్వం కాదని, ఇచ్చిన ప్రతి హామీని ఖచ్చితంగా నెరవేరుస్తామన్నారు.

# అత్తను చంపిన అల్లుడు

**నాయుడుపేట జూలై 23 ప్రభాతవార్త:** పథకం ప్రకారమే బోడెద్దుల వెంకయ్య అత్తను సగుటూరు చెంగమ్మను(45) హత్యచేసి ఆపై స్వర్ణముఖినదిలో పూడ్చిపెట్టిన సంఘటన ఆలస్యంగా బుధవారం వెలుగులోకి వచ్చింది. వివరాలిలా ఉన్నాయి. తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం పండ్లూరు గ్రామానికి చెందిన బోడెద్దుల వెంకయ్య అయ్యప్పరెడ్డిపాళెం గ్రామానికి చెందిన సగుటూరు చెంగమ్మ కుమార్తెను వివాహం చేసుకొన్నాడు. అప్పటి నుండి గతకొంతకాలం వరకు సజావుగా సాగినవారి కాపురం మధ్యలో వెంకయ్య మద్యానికి బానిస కావడంతో భార్యభర్తల మధ్య తరచూ ఘర్షణ పడుతుండేవారు. విషయం తెలుసుకొన్న అత్త సగుటూరు చెంగమ్మ కుమార్తెను పుట్టింటికి అయ్యప్పరెడ్డిపాళెం తీసుకువెళ్ళింది. దీంతో అత్తమీద ద్వేషం పెంచుకొన్న వెంకయ్య మంగళవారం రాత్రి నాయుడుపేట నుండి ఇంటికి వెళుతున్న చెంగమ్మను మోటార్సైకిల్పై వెక్కించుకొని ఇంటికి తీసుకువెళ్తానని చెప్పి మార్గమధ్యలో తుమ్మూరు సమీపంలోని స్వర్ణముఖినది వద్దకు తీసుకువెళ్ళి అక్కడ సగుటూరు చెంగమ్మను బలవంతంగా హత్యచేసి స్వర్ణముఖినది పూడ్చిపెట్టి అక్కడ నుండి పరారయ్యాడు.

# పుంగనూరులో రూ.1.36 కోట్ల గోల్ మాల్ నిజమే :డిప్యూటీ సిఇఒ వెంకటనారాయణ

**పుంగనూరు, జులై 23, ప్రభాతవార్త** చిత్తూరు జిల్లా పుంగనూరు మండల పరిషత్ కార్యాలయంలో రెండేళ్ల క్రితం కోటి 36 లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేసిన మాట ముమ్మాటికీ వాస్తవమేనని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో వెంకటనారాయణ అన్నారు. జడ్పీ సీఈవో ఆదేశాల మేరకు ఆయన బుధవారం ఈ సంఘటనపై నిజనిర్ధారణ చేపట్టారు. సందర్భంగా ఆయన అప్పుడు ఇంచార్జ్ ఎంపీడీవోగా పనిచేసిన రాజేశ్వరి, రాజశేఖర్ రెడ్డిలను విచారించారు. అప్పట్లో తాత్కాలిక విధానంపై కంప్యూటర్ ఆపరేటర్గా పని చేసిన సునీల్ కుమార్ ఈ నిధులు దుర్వినియోగదానికి పాల్పడ్డారని ఇందులో తమ ప్రమేయం లేదని వారు ఆయనకు వివరించినట్లు తెలిసింది. అయితే బాధ్యత రహితంగా కంప్యూటర్ ఆపరేటర్కు లాగిన్లు ఇచ్చి నిర్లక్ష్యంగా వ్యవహరించడం తీవ్రమైన తప్పిదంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. నిధులను దుర్వినియోగం చేసిన సునీలపైన చర్యలు తీసుకునేందుకు ఇప్పటికే నివేదిక సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో మరోసారి ఈ సంఘటనపై నిజనిర్ధారణ రూఢీ చేసిన తర్వాత త్వరలోనే ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించి తగిన చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కథ ఈ కేసుకు సంబంధించి కోటి 36 లక్షల రూపాయలు చప్పట్లు కంప్యూటర్ ఆపరేటర్ సునీల్ కుమార్ సొంతానికి వాడుకున్నారని ఇష్ట ప్రకారంగా ఖర్చు చేశారని తెలుస్తోంది. అయితే మరో ఇద్దరు అధికారులు విచారణలో హాజరు కావాల్సిందిగా వారు అందుబాటులో లేకపోవడంతో వారిని కూడా మరోసారి విచారిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. క్రిమినల్ పోలీస్ కేసు నమోదు అయిన పక్షంలో నిందితులకు పెద్ద ఎత్తున జరిమానా లేదా శిక్షలు పడే అవకాశం ఉంది.

# పోలీసులే గంజాయి అమ్మకందారులకు అండగా ఉంటున్నారు

## - ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు

**విజయవాడ,జూలై 23,ప్రభాతవార్త ప్రతినిధి:** తిరువూరు ఎస్ఐ సత్యనారాయణ ఒక బ్యాచ్నీ పెట్టుకొని గంజాయి అమ్మే, కొనే వారి వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని అధికార పార్టీకి చెందిన తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆరోపణలు చేశారు. తిరువూరు స్టేషన్లో ఎస్ఐ ప్రైవేట్ పంచాయతీలు చేస్తూ అక్రమ వసూళ్లకి పాల్పడుతున్నాడని పూర్తి ఆధారాలు తాను చూపిస్తానని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. ఎస్ఐ సత్యనారాయణ ఒక వ్యక్తినీ గంజాయి అమ్ముతున్నాడని స్టేషన్కి పిలిపించారని.. మరో వ్యక్తి ద్వారా డబ్బులు డిమాండ్ చేశారని ఆరోపించారు. ఎస్ఐకి బాధిత వ్యక్తి కుటుంబ సభ్యులు బంగారం తాకట్టు పెట్టి లక్షన్నర డబ్బులు ఎస్ఐ సత్యనారాయణకి ఇచ్చారని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు. తెలిపారు ఇద్దరు టీడీపీ కార్యకర్తల మధ్య గొడవ జరిగింది. అయితే ఈ గొడవలో చిల్లపల్లి రామకృష్ణ అనే టీడీపీ కార్యకర్తపై దాడికి అదే పార్టీకి చెందిన కందిమల్ల సాయి సుమిత్ , పానుగంటి వెంకట్, మరో నలుగురు వ్యక్తులు దాడికి యత్నించారు. తనపై దాడి నుంచి తప్పించుకునే యత్నంలో సాయి సుమిత్పై సీసాతో టీడీపీ కార్యకర్త చల్లపల్లి రామకృష్ణ గాయపరిచాడు.

# సెంట్రల్ జైల్లో ఉన్న ఎంపి మిథున్ రెడ్డిని పరామర్శించిన పుంగనూరు ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 23,ప్రభాతవార్త** ఏడాది కాలంలోనే చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం దేశంలోనే అతిపెద్ద లిక్కర్ స్కాంకు తెరతీసిందని మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మండిపడ్డారు. సెంట్రల్ జైలులో రిమాండ్లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డిని కలిసి బుధవారం పరామర్శించారు. అనంతరం జైలు బయట మీడియాతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్గా మార్చి, నిత్యం అవినీతి సొమ్ముతో జేబులు నింపుకోవడంలోనే చంద్రబాబు నిమగ్నమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైయస్ఆర్సీపీ శ్రేణులపై తప్పుడు కేసులతో జైళ్ళకు పంపాలనే లక్ష ్యంతోనే పనిచేస్తున్నాడని ధ్వజమెత్తారు. నేడు కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు చేస్తున్నది దేశంలోనే అతిపెద్ద లిక్కర్ స్కాం. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం అక్కడ ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణాలను తీసేసి, ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చారు. ఏపీలో వైయస్ఆర్సీపీ హయంలో ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్న మద్యం దుకాణాలను తీసేసి, ప్రభుత్వమే వాటిని నిర్వహించింది. వైయస్ఆర్సీపీ అధికారంలో ఉన్నప్పుడు సీఎం వైయస్ జగన్ ఏ డిస్టిలరీలకు తన పాలనలో కొత్తగా అనుమతులు ఇవ్వలేదు.

# ఆరోగ్య బీమా.. కార్మికుల జీవితాలకు మరింత ధీమా

## - ఇఎస్ఐసి ప్రాంతీయ డైరెక్టర్ ఎం.రామారావు

**విజయవాడ.జూలై23,ప్రభాతవార్తప్రతినిధి:** కార్మికుల సామాజిక ఆరోగ్య భద్రత లక్ష్యంగా నూతన స్ప్రీ ఆరోగ్య బీమా పథకంతో కార్మికుల జీవితాలకు ధీమా కల్పిస్తున్నామని ఈఎస్ఐసీ ప్రాంతీయ డైరెక్టర్ ఎం.రామారావు కోరారు. ఈ పథకాన్ని కర్మాగారాలు, సంస్థల యాజమాన్యాలు, ఉద్యోగులు, కార్మికులు స్వచ్ఛందంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. బుధవారం విజయవాడ, గుణదలలోని సంస్థ కార్యాలయంలో యజమానులు, ఉద్యోగుల రిజిస్ట్రేషన్ ప్రమోషన్ పథకం (ఎస్పీఆర్ఈఈ 2025) ప్రచార పోత్తాన్ని ఈఎస్ఐసీ ప్రాంతీయ డైరెక్టర్ ఎం.రామారావు.. అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక రాజ్య బీమా సంస్థ 196వ సమావేశంలో స్ప్రీ పథకానికి ఆమోదం లభించిందని, ఈ పథకాన్ని ఉపయోగించుకుంటూ కర్మాగారాలు, సంస్థలు స్వచ్ఛందంగా నమోదుకు ముందుకురావాలని సూచించారు. ఈ పథకం ద్వారా యజమాని ప్రకటించిన తేదీ నుంచి రిజిస్ట్రేషన్ చెల్లుబాటయ్యేదిగా పరిగణించడం జరుగుతుందని, రిజిస్ట్రేషన్ ముందుకాలానికి ఎలాంటి కాంట్రిబ్యూషన్ లేదా ప్రయోజనం వర్తించదన్నారు. రిజిస్ట్రేషన్ ముందు కాలానికి ఎలాంటి తనిఖీ లేదా గత రికార్డుల కోసం డిమాండ్ చేయడం జరగదన్నారు. జరిమానాల భయాన్ని తొలగించడంతో పాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను సరళీకృతం చేసినట్లు వివరించారు. ఈ పథకం రాకముందు నిర్దిష్ట సమయంలోపు నమోదు చేసుకోకపోతే చట్టపరమైన చర్యలు, పాత బకాయిల డిమాండ్ తలెత్తే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఈ స్ప్రీ పథకంతో ఆ అడ్డంకులు తొలగాయని, ఇప్పటివరకు నమోదుకాని కర్మాగారాలు, సంస్థలు తమ కార్మికులను ఈఎస్ఐ పరిధిలోకి తీసుకొచ్చేందుకు ఈ పథకం వీలుకల్పిస్తోందని, త్వరితగతిన నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 69,632 కర్మాగారాలు, సంస్థలు నమోదయ్యాయని, దాదాపు 14 లక్షల మంది ఉద్యోగులు ఈ పథకం కింద ఉన్నారని ఎం.రామారావు వివరించారు. కార్యక్రమంలో ఐఎంఎస్ డైరెక్టర్ వి.ఆంజనేయులు, స్టేట్ మెడికల్ ఆఫీసర్ డా. ఆర్.ప్రదీప్ కుమార్, కర్మాగారాల డైరెక్టర్ డి.చంద్రశేఖరవర్మ, బాయిలర్స్ డైరెక్టర్ బి.ఉమామహేశ్వరరావు, ఈఎస్ఐసీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ నవనీత్ పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో నవ చేతన, ఆధార్ శిల పుస్తకాలు

**విజయవాడ,జూలై23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ సరికొత్త ఆలోచనతో నవ చేతన, ఆధార్ శిల పుస్తకాలు అంగన్వాడీ కేంద్రాల్లో అందుబాటులోకి తీసుకొచ్చింది. పిల్లలను విజ్ఞాన వంతులను చేయడంలో తల్లి పాత్ర ముఖ్యమైంది. బిడ్డ గర్భంలో ఉన్నప్పటి నుంచే అమ్మ బిడ్డతో ఎన్నో అంశాలను పంచుకోవాలి. పసికందులుగా ఉన్నప్పుడే కబుర్లు చెప్పాలి. వారి సృజన వెలుగులోకి తీసుకుని రావాలి. ఈ విషయాలను వివరించే నవ చేతన, ఆధార్ శిలపుస్తకాల సహకారంతో గర్భిణీలు, బాలింతలు, ఐదేళ్ల వయస్సు పిల్లలకి ఉపయోగపడే అనేక కార్యక్రమాలు రూపొందిస్తున్నారు. ఇవి చిన్నారుల మానసిక, శారీరక ఎదుగుదలకు, ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తాయని స్త్రీశిశు సంక్షేమశాఖ వెల్లడించింది. అంగన్వాడీ కార్యకర్తలతో పాటు తల్లులు పిల్లలకు ఏయే విషయాలపై అవగాహన కల్పించాలి. పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఈ పుస్తకాల్లో పొందిపరిచారు. బాల్యంలో పెంపొందించే అంశాలు మనిషికి చిరకాలం ఉంటాయని అనేక అధ్యయనాలు తేటతెల్లం చేశాయి. సమాజంలో బాధ్యత కలిగిన పౌరుడిగా ఒక వ్యక్తిని తీర్చిదిద్దేందుకు చిన్న వయస్సులో చెప్పిన విషయాలు ఎంతో దోహదం చేస్తాయి. చిన్నప్పటి నుంచి పిల్లలకు అనేక విషయాలు తెలియజేసేందుకు అంగన్వాడీలు చాలా ఉపయోగపడుతున్నాయి. అలాంటి అంగన్వాడీ కేంద్రాల ద్వారా తల్లి గర్భంలో పిండంగా ఉండే బిడ్డల నుంచి 5 ఏళ్ల వయస్సు పూర్తయ్యే పిల్లల వరకు ఎంతో విజ్ఞానాన్ని పెంపొందిస్తారు.

# విపిఆర్ కృషితో సాకారం కానున్న కార్మికుల కల: ఎంపి వేమిరెడ్డి

**నెల్లూరు, జూలై 23, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా పరిధిలో కార్మికుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా వారికి భరోసానిచ్చేలా నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చేపడుతున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. నెల్లూరు జిల్లా కేంద్రంగా ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని గత ఏడాది కాలంగా కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవీయని, ఈఎస్ఐసి డైరెక్టర్ జనరల్ అశోక్ కుమార్ సింగ్ను పలు దఫాలుగా ఎంపీ వేమిరెడ్డి కలిసారు. బుధవారం కేంద్రమంత్రిని మరోసారి కలిశారు. హాస్పిటల్, క్వార్టర్స్ నిర్మాణానికి టెండర్ల ప్రక్రియను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

# రేవంత్ పబ్లిక్ మోడ్ సిఎం

## కెసిఆర్ ఫ్లైట్ మోడ్ ప్రతిపక్షనేత: ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



**హైదరాబాద్, జూలై23,ప్రభాతవార్త:** బిసి రిజర్వేషన్ల చట్టబద్ధం చేయడానికి ఢిల్లీకి వెళుతున్న ముఖ్యమంత్రిని ఎమ్మెల్సీ కవిత ఢిల్లీకి 49వ సారీ, 50వ సారీ అంటూ లెక్కలేస్తూ ఫ్లయిట్ మోడ్ సిఎం అని సంభోదించడం తగదని నిజానికి రేవంత్‌రెడ్డి పబ్లిక్ మోడ్ సిఎం అని, మీ తండ్రి మాత్రమే నాడు అధికారంలో ఉండి నేడు ప్రతిపక్షంలో ఉండి కూడా ఫ్లైట్‌మోడ్‌లో ఉంటూ ప్రజలకు దూరంగా ఉంటారని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విమర్శించారు. గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ రిజర్వేషన్ ఆర్డినెన్స్ కేబినెట్ ఆమోదించి గవర్నర్‌కు పంపించి బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని మా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న వేళ బిసిలకు సంబంధించిన42శాతం రిజర్వేషన్ 9వ షెడ్యూల్ లో పెట్టించేందుకు జాతీయస్థాయిలో మద్దతు కూడా గట్టి కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్తుంటే 49వసారి, 50వ సారి ఢిల్లీ వెళుతున్నారని కవిత కామెంట్ చేయడం అణగారిన వర్గాలను అవమానం చేయడమే అని ఆయన అన్నారు. కల్వకుంట్ల కవిత కన్ఫ్యూజన్ లో ఉన్నారని సానుభూతి తెలిపారు. ఫ్లైట్ మోడ్ వ్యాఖ్యలు ప్రతిపక్షనేత మీద చేయబోయి పొరపాటున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మీద చేసినట్టు ఉందని ఆమె కల్వకుంట్ల కవిత కాదు కన్ఫ్యూజన్ కవిత అని అన్నారు.

# ఐదు గ్రామాలకు త్వరలో నక్షా మ్యాప్‌లు

## ఆ గ్రామాల్లో సర్వేమ్యాప్, భూధార్ అమలుకు యోచన: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,జులై 23,ప్రభాతవార్త:** దశాబ్దాలుగా రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు గాను ఐదు గ్రామాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన రీసర్వేను విజయవంతంగా పూర్తిచేశామని వీలైనంత త్వరితగతిన 5 గ్రామాల్లో సర్వే బౌండరీస్ యాక్ట్ ప్రకారం నక్షా మ్యాప్‌నకు తుదిరూపునిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో రీసర్వేపై సిఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి వి.లోకేష్ కుమార్, సర్వే ల్యాండ్‌సెటిల్‌మెంట్ కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిజాం కాలం నుంచి 413 గ్రామాలకు నక్షాలు లేవని గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఈ గ్రామాలను గాలికి వదిలేసిందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్నలక్ష్యంతో ప్రయోగాత్మకంగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్, జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి ( కొత్తది) ,ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ, ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాల్లో డ్రోన్, ఏరియల్ మరియు ప్యూర్ గ్రౌండ్ ట్రూతింగ్ రోవర్ పద్ధతుల్లో సర్వే నిర్వహించామని తెలిపారు. నిబంధనల ప్రకారం భూ యజమానులకు నోటీసుల జారీ చేయడం, గ్రామ సభలు నిర్వహించి యజమానుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని ప్రతి ఒక్కరి భూములకు సర్వే హద్దులను ఖరారు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ 5 గ్రామాల్లో ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మిగిలిన గ్రామాల్లో కూడా రీసర్వే నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల మనోభావాలు, ఆలోచనలకు అనుగుణంగా వారు సంతృప్తి చెందే విధంగా నక్షామ్యాప్ ఉండాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఏం చేసినా అంతిమంగా సామాన్య ప్రజలు, రైతుల సంతోషమే ప్రధానమన్నారు. భూములు అమ్మకం, కొనుగోలు సందర్భంలో హద్దులతో కూడిన సర్వే మ్యాప్ ను ఖచ్చితంగా జత పరచాలని అలాగే దేశంలో ప్రతి పౌరుడికి ఆధార్ నెంబర్ ఎలా ఉంటుందో భూములకు కూడా భూదార్ నెంబర్ కేటాయించాలని భూభారతి చట్టంలో స్పష్టం చేయడం జరిగిందని ఈ ఐదు గ్రామాలలో ఈ రెండు అంశాలను అమలు చేయాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. ఈ ఐదు గ్రామాలలో ఐదు గుంటలకు పైగా ఉన్నభూములకు కొత్తగా సర్వేనెంబర్లు ఇవ్వాలని, అలాగే రెవెన్యూ, ఫారెస్ట్, దేవాదాయ, వక్ఫ్ భూములు ఉంటే వాటి వివరాలను కూడా రికార్డులలో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ ప్రసన్న లక్ష్మీ,5 గ్రామాలకు చెందిన ఆర్డీవోలు, తహశీల్దార్లు, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్లు, సర్వే నిర్వహించిన ఏజన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.



బుధవారం సచివాలయంలో అధికారులతో కలిసి సమీక్షి నిర్వహిస్తున్న మంత్రి పొంగులేటి

# సామాజిక న్యాయం కోసం భాగీదారీ సమ్మేళనం

**హైదరాబాద్,జూలై 23,ప్రభాతవార్త:** భాగీదారీ న్యాయ సమ్మేళనం విజయవంతం కోసం తెలంగాణ కాంగ్రెస్ నేతలు న్యూఢిల్లీలో చమటోడ్చుతున్నారు. టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ జిల్లా,రాష్ట్రస్థాయి ప్రతినిధులుగా నమోదు చేయించుకొని అత్యధిక సంఖ్యలో రాష్ట్రం నుంచి హాజరుకావడానికి వీలుగా అవకాశాలు కల్పించారు. శుక్రవారం ఉదయం పదిగంటలకు న్యూఢిల్లీ టాల్కటోరా ఇండోర్ స్టేడియంలో జరగబోయే సమ్మేళనానికి డెలిగెట్స్‌కు మాత్రమే ప్రవేశం ఉంటుంది. భారతదేశంలోని సుప్రీంకోర్టు న్యాయవవస్థ,సివిల్‌సర్వీస్ మీడియా సంస్థలు కార్పొరేట్ రంగంలో ఒబిసి ప్రాతినిధ్యం కోసం బాగీదారీ న్యాయ సమ్మేళనం కాంగ్రెస్ అగ్రనేత సామాజిక న్యాయం కోసం పోరాటం చేసే యోధుడు రాహుల్‌గాంధీ సదస్సును నిర్వహిస్తున్నారు. మహాత్మాగాంధీ, జ్యోతి భాపూలే, నేతాజి బాబాసాహెబ్ అంబెద్కర్ కలలను సాకారం చేసేందుకు ఒబిసిలకు న్యాయమైన అవకాశాల కల్పనకు ఈ సదస్సు నిర్వహిస్తుండటంతో అనేక మంది వెను కబడిన తరగతుల నేతలు డెలిగేట్స్ తెలంగాణనుంచి నమోదు చేసుకొని వెళ్ళారు. చారిత్రాత్మక ఘట్టంకు ఒక కొత్త అధ్యయనం నాంది పలికే ఈ సమ్మేళనంకు ఆహ్వాన పత్రాలను ప్రముఖులకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు అందిస్తున్నారు. బుధవారం న్యూఢిల్లీలోని టాల్కటోరా ఇండోర్ స్టేడియం ఈనెల 25న కాంగ్రెస్ ఒబిసి విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న భగీదారి న్యాయ్ సమ్మేళన్ పాల్గొనాలని ఒబిసి సెల్ ఛైర్మన్ డాక్టర్ అనిల్ జైహింద్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్‌నేత, ఒబిసి ఎంపీలఫోరం మాజీ కన్వీనర్ వి.హనుమంతరావు ఢిల్లీలోని ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో ఎఐసిసి ప్రధాన కార్యదర్శి సచిన్ పైలట్‌ను కలసి ఆహ్వానించినారు.



సెమినార్‌లో అభివాదం చేస్తున్న ఎంపిలు ఆర్.కృష్ణయ్య, బీదమస్తాన్‌రావు, మల్లు రవి, పాకాల సత్యనారాయణ, విహెచ్ తదితరులు

# జనాభా దామాషా ప్రకారం బిసి రిజర్వేషన్లు కల్పించాలి

## జాతీయ ఒబిసి సెమినార్‌లో అఖిలపక్ష ఎంపిల డిమాండ్

**హైదరాబాద్,జూలై 23,ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా జనాభా దామాషా ప్రకారం బిసి రిజర్వేషన్లు పెంచడంతో పాటు, కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని పలువురు అఖిలపక్ష ఎంపిలు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్ గురజాడ కాన్ఫరెన్స్ హాల్లో ఆంధ్రప్రదేశ్ జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు బోను దుర్గా నరేష్ యాదవ్ అధ్యక్షతన, జాతీయ బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణల ఆధ్వర్యంలో జాతీయ సెమినార్ నిర్వహించడం జరిగింది. దీనికి ఐదుగురు ఎంపీలు ఆర్.కృష్ణయ్య కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి, బీదమస్తాన్ రావు తెలుగుదేశం రాజ్యసభ సభ్యులు, బిజెపిఎంపీ పాకాల సత్యనారాయణ,మాజీ ఎంపీ వి హనుమంతరావు బిపి మండల్ మనవడు సూరజ్ మండల్,విసి కరుణానిధి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఈసెమినార్‌కు దేశవ్యాప్తంగాఉన్న 36 బీసీ సంఘాలు, 28 బిసి కుల సంఘాలు 32 ఉద్యోగ సంఘాలతోపాటు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక తమిళనాడు, యూపీ ఢిల్లీ నుండి పలువురు ప్రతినిధులు హాజరైనట్లు తెలిపారు.

ఈసమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణు మాధవ్ వ్యాఖ్యాతగా వ్యవహరించగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నందగోపాల్, బోన్ శారద ,జగదీశ్వరరావు, మురళి,కృష్ణమాచారి, శ్రీనివాస్, వెంకటరమణ, రేణు, శరత్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్రకులాల పార్టీల ఆధిపత్యాన్ని ఎదిరించండి

## బిసి వ్యతిరేక పార్టీల నుంచి బయటకు రండి: టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్,జూలై 23,ప్రభాతవార్త:** అగ్ర కులాల పార్టీల ఆధిపత్యాన్ని ఎదిరించండి, కాంగ్రెస్ పార్టీతో జతకట్టండి అంటూ టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ ఒక ప్రకనటలో పిలుపునిచ్చారు. బిసి వ్యతిరేక పార్టీలు అయిన బిఆర్ఎస్, బిజెపిల నుంచి రాజీనామాలు చేసి బయటకు రండి అంటూ ఆయన కోరారు. బిసిలకు వ్యతిరేక పార్టీలు బిజెపి బిఆర్ఎస్ లు అని ఆయన తెలిపారు.ఆర్డినెన్స్ కు రాష్ట్రంలో బిఆర్ఎస్ మోకాలడ్డు పెడుతోంది. బిల్లుకు కేంద్రంలో బిజెపి ససేమిరా అంటోందని అన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లంటే బిజెపి రుచించడం లేదా అని ప్రశ్నించారు. రాజ్యంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చడం ఎలా అసాధ్యమవుతోందని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రతిపక్షపార్టీల ఎమ్మెల్యేలు ఎందుకు ఒప్పుకున్నారని నిలదీశారు. బిల్లు ఢిల్లీకి రాగానే ఎందుకు మాట మార్చుతున్నరని అనుమానం వ్యక్తంచేశారు. .కేంద్ర బిజెపి మాటలను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి నోటితో పలికస్తూ పలాయనం అయిందని ఎద్దేవా చేశారు.బిసిబిల్లు కోసం పార్లమెంట్ స్తంబింప చేస్తామని, ఒబిసి సదస్సుల్లో రాహూల్ బిసి గొంతుకై నిలువబోతున్నడని తెలిపారు.ఉన్న రిజర్వేషన్లను తగ్గించి, అసెంబ్లీలో వాకౌట్లు చేసిన చరిత్ర బిఆర్ఎస్‌దని ఆయన అన్నారు.

# బిసి హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలి

## బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్‌గౌడ్

### బిసి కమిషన్ చైర్మన్‌ను కలిసి వినతి పత్రం అందించిన బిజెపి నేతలు

**హైదరాబాద్, జూలై 23 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బిసి గురుకులాలో పరిస్థితలు దారుణంగా ఉన్నాయని, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ అన్నారు. బుధవారం బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్‌ను కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని గురుకులాలలో ఫుడ్ పాయిజన్ ఘటనలు, పాములు, తేళ్ల వంటి విషపు పురుగుల వల్ల మరణించిన ఘటనలతో పాటు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. మరికొన్ని చోట్ల విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ విషయాలపై గతంలో కూడా మేము అనేకసార్లు ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించాం. కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని ఒత్తిడి చేశామన్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదు.ఈ సంవత్సరం ప్రారంభంలోనే మేము అధికారులను కలిసి మరోసారి విజ్ఞప్తి చేశాం. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడే పరిస్థితి మళ్లీ ఏర్పడకూడదని చెప్పాం. కానీ ఈ 10 రోజుల్లో రాష్ట్రంలోని వివిధ బిసి గురుకులాలలో దాదాపు 10మంది విద్యార్థులు తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. వారిలో ఏడుగురు ఇప్పటికే మృతి చెందగా, ఇద్దరు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఒక విద్యార్థికి రెండు కాళ్లు, నడుము విరిగిపోయిన పరిస్థితి విషమంగా ఉంది. రాష్ట్రంలోని దాదాపు 70 బిసి గురుకులాలలో తగిన నీటి సౌకర్యం లేదని, వేలాది మంది విద్యార్థులు ఉన్న చోట్ల కనీస వసతులు లేవు అన్నారు. ఈ పరిస్థితులను బిసి కమిషన్ గమనించి, ప్రత్యక్షంగా పరిశీలించి, వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని మేము విజ్ఞప్తి చేశాం. ఈ విద్యార్థుల జీవితాలను కాపాడేందుకు బిసి కమిషన్ ముందుండి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి తగిన చర్యలు తీసుకునేలా చూడాలని కోరామన్నారు. దీనికి బిసి కమిషన్ చైర్మన్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

### బిజెపిలో చేరిన మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ శాసనసభ నియోజవర్గం నాయకులు



**హైదరాబాద్, జూలై 23 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాబోయే రోజుల్లో నాయకలు, కార్యకర్తలు మరింత ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ శాసనసభ నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరారు. రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. యూపిఏ హయాంలో యూరియా కోసం రైతులు బారులు తీరిన క్యూలైన్లలో గొడవలు జరిగి, లాఠీచార్జీలు జరిగిన అనేక ఘటనలు చూశామని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూరియా కొరత లేకుండా, ఆయా రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా యూరియా పంపిణీ జరుగుతుందన్నారు. అయినా ఇటీవల బిజెపిని బద్నాం చేయడానికి కొన్ని శక్తులు తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్నాయని అన్నారు. రబీ సీజన్ కోసం తెలంగాణకు అవసరమైన యూరియా 9.5 లక్షల మెట్రిక్ టన్నులు అని, కేంద్రం సరఫరా చేసిన యూరియా 12.02 లక్షల మెట్రిక్ టన్నులు అన్నారు. ఇది అవసరానికి మించి 2.5 లక్షల టన్నుల అదనపు సరఫరా అన్నారు. అయినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో కొన్ని ఫర్టిలైజర్ షాపుల ముందు రైతులు బారులు తీరిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే అని అన్నారు. కేంద్రం పంపిన ఎరువులను రాష్ట్రంలోని కొంతమంది బ్లాక్ మార్కెట్‌కి మళ్లిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే కారణం అన్నారు. కృత్రిమ కొరత, బ్లాక్ మార్కెట్, ఎరువుల డీలర్లపై సరైన మానిటరింగ్ లేకపోవడం, సరఫరా వ్యవస్థపై రాష్ట్ర వ్యవసాయ శాఖ నిరక్ష ్యం అని రాష్ట్ర ప్రభుత్వ పాలనాపరమైన వైఫల్యానికి నిదర్శనం అన్నారు. యూరియా బ్లాక్ మార్కెట్‌ను అడ్డుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఎంత మేర అవసరమో అంత మేర యూరియా ఇవ్వడానికి కేంద్రం సిద్ధంగా ఉందని, అయినా రాష్ట్ర ప్రభుత్వం అబద్ధాల ప్రచారంతో రైతుల్లో అపోహలు సృష్టిస్తుందన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలోని మక్తల్ వంటి ప్రాంతం కాటన్ సీడ్ బౌల్‌గా పేరుగాంచిందని, అలాంటి ప్రాంతాల్లో కూడా కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఫర్టిలైజర్ షాపులతో కుమ్మక్కై బ్లాక్ మార్కెట్‌కు పాల్పడుతున్నారని అన్నారు. పంచాయతీరాజ్ ఎన్నికల్లో బిజెపి నాయకులు, కార్యకర్తలు, వార్డు మెంబర్ స్థాయి నుంచి జెడ్‌పిటిసి స్థాయివరకు సిద్ధంగా ఉండాలన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు. అయినా దానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని బిజెపిపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. బిజెపిపై తప్పుడు ప్రచారం చేయడమే కాంగ్రెస్ నాయకుల ప్రధాన లక్ష ్యంగా పెట్టుకున్నారు. రాష్ట్రంలో బిజెపికి మంచి వాతావరణం ఉందన్నారు. నాయకులు, కార్యకర్తలు మధ్య ఎలాంటి మనస్పర్ధలు లేకుండా కలిసిమెలిసి పని చేసి బిజెపిని గెలిపించాలి. బిజెపి మనకు తల్లిలాంటి పార్టీ అన్నారు. అలాంటి పార్టీకి ఎవరూ కూడా ద్రోహం చేయరాదన్నారు. మహబూబ్ నగర్ ఎంపి స్థానంతో పాటు మున్సిపాలిటీలు, నారాయణపేట మున్సిపాలిటీ, మక్తల్ చైర్మన్ స్థాయిలలో బిజెపి విజయాలు సాధించిందన్నారు. రానున్న రోజుల్లో బిజెపి రాష్ట్రంలో మరింత బలమైన వాతావరణం ఉందని, అందుకే కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారంతో ప్రజలను మభ్యపెడుతుందన్నారు. గతంలో నేను ఎమ్మెల్సీగా రాష్ట్రవ్యాప్తంగా సేవలందించాను. ఆ సమయంలో మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ప్రజలు నాపై విశేష ఆదరణ చూపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై కసరత్తు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రెండు రోజుల్లో ఐదు జిల్లాల్లో పర్యటనలు

**హైదరాబాద్, జూలై 23 ప్రభాతవార్త:** తెలంగాణ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా బిజెపి శ్రేణులను సమాయత్తం చేయడం లక్ష ్యంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు జిల్లాల్లో పర్యటించనున్నారు. జూలై 26, 27 తేదీల్లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో విస్తృత పర్యటన నిర్వహించనున్నారు. ఈ రెండు రోజుల పర్యటనలో రాష్ట్ర అధ్యక్షులు బిజెపి శ్రేణులతో కార్యకర్తల సమ్మేళనాలు నిర్వహించి, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నారు. ఈ పర్యటనలో మహబూబ్ నగర్ ఎంపి డికె అరుణ, రాష్ట్ర నాయకులు, ఆయా జిల్లాల అధ్యక్షులు పాల్గొంటారు. ఈ సందర్భంగా ప్రజలతో ప్రత్యక్షంగా ముఖాముఖి సమావేశాలు జరిపి, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, ఇబ్బందుల గురించి స్వయంగా అడిగి తెలుసుకోనున్నారు. పర్యటన షెడ్యూల్ జూలై 26వ తేదిన మహబూబ్ నగర్, నారాయణపేట జిల్లాలు, జూలై 27వ తేదిన గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో పర్యటన కొనసాగనుందని బిజెపి తెలంగాణ రాష్ట్రప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఒక

# రాష్ట్రానికి, కేంద్రానికి మధ్య వారధిగా ఉంటా

## తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు

**హైదరాబాద్ (నాంపల్లి), జూలై 23 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవిని స్వీకరించిన తర్వాత తొలి రాజకీయేతర సభలో పాల్గొన్న ఎన్.రామచందర్‌రావు బుధవారం సాయంత్రం ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఎఫ్‌టిసిసిఐ నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ పరిశ్రమల సమస్యలను కేంద్రానికి చేరవేసే ఒక వారధిగా పనిచేస్తానని భరోసా నిచ్చారు. తెలంగాణలో సమగ్ర పారిశ్రామిక అభివృద్ధికి రోడ్‌మ్యాప్ అనే అంశంపై ఎంఎస్‌ఎంఈ రంగంపై దృష్టిపెడుతూ ఈ ఇంటరాక్టివ్ సమావేశం జరిగింది. బిజెపిని కార్పొరేట్‌లకు అనుకూల ప్రభుత్వమని అంటారు కానీ పరిశ్రమలు లేకుండా దేశాన్ని నడిపించగలమా అని ప్రశ్నించారు. చిన్నా పెద్దా పరిశ్రమలే ఉపాధి, ఆర్థికాభివృద్ధికి మూలస్తంభాలని, వీటివల్లే ఆదాయ వనరులు, ఉత్పత్తి, పన్నులు, సంపద పెరుగుతుందని పేర్కొన్నారు. విదేశాల్లో ఎన్ఆర్ఐలు ఎంతగొప్పగా ఎదుగుతున్నారో అదేస్థాయిలో భారతదేశంలో కూడా ఎదగాలంటే పాలసీలు మరింత అనుకూలంగా ఉండాల్సిన అవసరముందన్నారు. ఎఫ్‌టిసిసిఐ అధ్యక్షుడు ఆర్.రవికుమార్ పరిశ్రమలతో రాజకీయ పార్టీలకు నిరంతర సంభాషణ అవసరమన్నారు. ఎఫ్‌టిసిసిఐ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ అభివృద్ధి హైదరాబాద్ చుట్టుపక్కల 5 జిల్లాలకే పరిమితమైందని, రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లా సంపన్న జిల్లాకాగా ఆదిలాబాద్ అత్యంత వెనుకబడిన జిల్లాగా ఉన్న అసమానతలు ఉండకూడదన్నారు. స్థానికంగా ఉత్పత్తులను ప్రోత్సహించాలని, మహిళల ఉపాధి ఒక్కకెంకనుండి పెరగాలని, స్కిల్ డెవలప్‌మెంట్ పట్ల మళ్లీ పరిశీలన అవసరమని అభిప్రాయపడ్డారు. అనంతరం పరిశ్రమల ప్రతినిధులు తమ అభిప్రాయాలు వెల్లడించారు.



# నిండుకుండలా శ్రీశైలం డ్యామ్

## రెండు గేట్ల ద్వారా సాగర్‌కు నీటి విడుదల

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 23, ప్రభాతవార్త:** శ్రీశైలం జలాశయానికి వరద కొనసాగుతున్నది. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా డ్యాం జలకళను సంతరించుకున్నది. దీంతో రెండోసారి ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలానికి జూరాల పవర్‌హౌజ్ ద్వారా 39,746 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 36,975 క్యూసెక్కుల వరద జలాశయానికి చేరుకుంటున్నది. డ్యాంనుంచి 76,739క్యూసెక్కులు దిగువకు విడుదలవుతున్నాయి. రెండు గేట్లు 10అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. డ్యాం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులకుగానూ 883.70అడుగులకు చేరగా, 215.8070 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 208.2841 టీఎంసీలకు చేరింది. పవర్‌హౌజ్‌కు 66,827 క్యూసెక్కులు విడుదల చేయగా కుడి,ఎడమ జల విద్యుత్ కేంద్రాల వద్ద విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది.

# రాష్ట్రంలో మేలు రకాల చేపలపై పరిశోధనలు

**హైదరాబాద్, జూలై 23, ప్రభాతవార్త:** చేపల సాగులో పెట్టుబడులను తగ్గించి అధిక దిగుబడులను ఇచ్చే మేలురకం చేపల రకాలను అభివృద్ధి చేయడంపై శాస్త్రవేత్తలు దృష్టిసారించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని పాలేరు మత్స్య పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు తక్కువ కాలంలో మేలైన దిగుబడి వచ్చే రకాలపై పరిశోధనలు చేస్తున్నారు. చెరువుల్లో పెంచుతున్న చేపలకు రోగాలు రావడం, వాటి ఎదుగుదలలో లోపం వంటి సమస్య లతో దిగుబడులు తగ్గి మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ సమస్యను ఎదుర్కొనేం దుకు జన్యుపరంగా అభివృద్ధి చేసిన జీవిఐ కట్ల (బొచ్చ), జీఐఎఫ్‌టీ తిలాపియా, అమూర్ కామన్‌కార్ప్ (బంగారు తీగ), జయంతి రోహో (రవ్వ),జీవిఐ స్కాంపి ప్రత్యామ్నాయ జాతులైన రూప్‌చంద్, పెరల్ స్పాట్, మంచినీటి పండు గప్ప, రెట తిలాపియా రకాలపై పాలేరులో శాస్త్రవేత్తలు నిరంతరం పరిశోధనలు జరుపుతున్నారు. ఈ చేపలు ఇక్కడి వాతావరణానికి తట్టుకుంటాయా లేదా వ్యాధి నిరోధకశక్తి, మేత విధానం, పోషకాలు, అధిక దిగుబడులు వంటి వివిధ రకాలపై పరిశోధనలు చేస్తున్నారు.

# ఎమ్మెల్యే పిఎ హరిబాబు అరెస్టు

## డబుల్ బెడ్ ఇళ్లు ఇప్పిస్తానని రూ.83 లక్షలు వసూలు



కుత్బుల్లాపూర్ ఎంఎల్ఎ పి.ఎ.బొమ్మిడిశెట్టి హరిబాబును అరెస్టు చేస్తున్న జీడిమెట్ల పోలీసులు

**కుత్బుల్లాపూర్, జూలై 23 ప్రభాతవార్త:** కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ వద్ద పి.ఎగా పనిచేసిన వ్యక్తి డబుల్‌బెడ్‌రూమ్‌లు మంజూరీ చేయిస్తామని చెబుతూ లంచావతారమెత్తి అడ్డంగా దొరికిపోయి కటకటాల పాలైన సంఘటన తీవ్ర వివాదాస్పదంగా మారింది. అయితే తమవద్ద పిఎగా పనిచేసి ఇలాంటి ఆరోపణలు వచ్చిన సంవత్సరం క్రితమే విధులనుండి తొలగించామంటూ ఏకంగా ఎంఎల్ఎ కె.పి.వివేకానంద్ మీడియాకు ప్రెస్‌నోట్ విడుదల చేయడం కొసమెరుపు. బాలానగర్ సహాయ పోలీసు కమిషనర్ నరేశ్‌రెడ్డి తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కుత్బుల్లాపూర్ శాసన సభ్యులు కె.పి.వివేకానంద్ వద్ద పి.ఎ.గాపని చేస్తున్న బొమ్మిడిశెట్టి హరిబాబు కంప్యూటర్ ఆపరేటర్‌గానూ, పింఛన్లు, డబుల్‌బెడ్‌రూమ్‌ల దరఖాస్తులతోపాటు ఎంఎల్ఒకు వచ్చే వివిధ ఫిర్యాదులపై ఉన్నతాధికారులకు దరఖాస్తులను బట్వాడా చేస్తుంటాడు. అయితే గత సంవత్సరం తనవద్ద లక్ష రూపాయలు నగదు డబుల్‌బెడ్‌రూమ్‌లను మంజూరీ చేయిస్తానని గిరినగర్ సంక్షేమ సంఘానికి చెందిన తైలంరమేశ్ వద్ద వసూలు చేశాడు. డబుల్‌బెడ్‌రూమ్ తనకు ఎంతకూ మంజూరీ కాకపోవడంతో బాధితుడు పలుమార్లు వత్తిడితెచ్చినా ఫలితంలేకపోవడంతో జూలై 14న జీడిమెట్ల పోలీసులను ఆశ్రయించాడు.

ఈమేరకు జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డంమల్లేశ్ ఆధ్వర్యంలో కేసు నమోదుచేసుకుని విచారించగా సదరు ఫిర్యాదు దారుడినుండేకాక చాలమందివద్ద డబుల్‌బెడ్‌రూమ్‌లను ఇప్పిస్తామని చెప్పి వసూళ్లు చేశాడన్న ఆరోపణలు వచ్చాయి. దీనితో బాలానగర్ సమయ పోలీసు కమిషనర్ నరేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో విచారణ జరపగా మొత్తం 84 మందివద్ద ఒక్కొక్కరివద్ద లక్ష రూపాలయ నుండి ఆపై మొత్తంలో వసూళ్లకు పాల్పడ్డట్లు ప్రాథమిక విచారణలో తెలిసిందన్నారు. మొత్తం ఎనమిది మందివద్ద ఎంఎల్ఎ పి.ఎ. సుమారు లక్ష రూపాయల చొప్పున అందించినట్లు తెలిపారు. డబుల్‌బెడ్‌రూమ్‌ల పేరుతో వసూలు చేసిన రు.లు.84లక్షల వ్యయంతో కుత్బుల్లా పూర్ గ్రామ సమీపంలోని భూమ్‌రెడ్డినగర్‌లో ఇంటిని నిర్మిస్తున్నట్లు తమ విచారణలో తెలిసిందని బాలానగర్ ఎసిపి నరేశ్‌రెడ్డి వివరించారు.

# కొత్తగా నిజామాబాద్‌లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ

**హైదరాబాద్, జూలై 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆయిల్ పామ్ విస్తీర్ణం పెంపుపై దృష్టి సారించిన సర్కారు రాష్ట్రంలో మరో పామాయిల్ పరిశ్రమను ఏర్పాటు చేసేందకు చర్యలు చేపట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే ఆరు ప్రాంతాల్లో ఈ పరిశ్రమల నిర్మాణాలు పురోగతిలో ఉండగా, కొత్తగా నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. చెరుకు సాగుకు చిరునామాగా ఉండే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు, మెదక్ జిల్లా రైతులను ఆయిల్ పామ్ సాగువైపు మళ్లించడమే లక్ష ్యంగా ఈ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు ఇప్పటికే సిద్ధం చేసింది. దీన్ని తొలుత నిర్మల్ జిల్లాలో ఏర్పా టుచేయాలని ప్రతిపాదనలు రాగా, అక్కడ ఉద్యా నశాఖ అధికారులు సర్వే నిర్వహించారు.

24-7-25 Tera page-8:24-7-25 Tera page-8.qxd 7/23/2025 8:14 PM Page 1



# శూర్పణఖ అరాచకం



ఒకప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా రాణించిన రకుల్.. ప్రస్తుతం బాలీవుడ్‌పై ఫోకస్ పెట్టింది. బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులతో బిజీ ఉంది ఈ ముద్దుగుమ్మ రామాయణంలో శూర్పణఖ పాత్రలో కనిపించబోతోంది. సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ.. సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు తన ఫ్యాషన్ లుక్స్‌తో అభిమానులను ఆకట్టుకుంటోంది.

తాజాగా బ్లాక్ బాడీ హగ్గింగ్ డ్రెస్‌లో రకుల్ స్టన్నింగ్ లుక్స్ నెట్టింట అందాల సునామీ సృష్టిస్తున్నాయి. అద్భుతమైన చర్మ సౌందర్య, నాజూకు ఆకృతితో నెటిజన్లను ఫిదా చేస్తోంది. సినిమాలతో పాటు ఫిట్ నెస్ పై కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది ఈ బ్యూటీ. ఎల్లప్పుడూ జిమ్‌లో కసరత్తులు చేస్తూ కనిపిస్తోంది.

## షూటింగ్‌లో తీవ్ర గాయాలు



యంగ్ హీరో అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న చిత్రం డెకాయిట్. షానిల్ డియో దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుంది. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు అనురాగ్ కశ్యప్ విలన్ గా కనిపిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా సెట్‌లో ప్రమాదం జరిగిందని సమాచారం. యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తుండగా ప్రమాదవశాత్తు అడివి శేష్, మృణాల్ ఠాకూర్ కిందపడినట్లు తెలుస్తోంది. చేతులకు, కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయని, వెంటనే షూటింగ్‌ను నిలిపివేయకుండా.. గాయాలతోనైనా చేస్తామని చెప్పి ఇద్దరూ సీన్‌ను ఫినిష్ చేసినట్లు సమాచారం. ఆ తరువాత వారిని హాస్పిటల్ కు తరలించారని తెలుస్తోంది. మైనర్ ప్రమాదం కావడంతో చిత్ర బృందం కూడా ఊపిరి పీల్చుకుందట. ఈ విషయం తెలియడంతో మృణాల్, శేష్ అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రమాదంపై మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి.

## బామ్మ అస్థికలతో కాశీకి

ప్రముఖ గాయకుడు, సంగీత దర్శకుడు హనుమాన్ ఫేం అనుదీప్ దేవ్ తన సంగీతంలో తాజాగా కాశీ నేపథ్యంలో భక్తి రసాత్మక పాటను రూపొందించాడు. కైలాస వాస శివ అంటూ సాగే వీడియో అల్బమ్‌ను తన యూ ట్యూబ్ ఛానలలో విడుదల చేశారు. కిట్టు విస్సాప్రగడ ఈ పాటకు సాహిత్యం అందిచగా విజయ్ ప్రకాశ్ ఆలపించాడు. అనుదీప్ దేవ్, రమణ భార్గవ ఈ పాటలో నటించగా నాగ్ అర్జున్ రెడ్డి దర్శకత్వం వహించాడు. తన బామ్మ చివరి కోరిక మేరకు తన అస్థికలను తీసుకుని మొదటిసారిగా కాశీకి వెళ్లిన మనువడికి అక్కడ ఎదురైన పరిస్థితులు, తనకు కలిగిన అనుభూతిని చక్కగా విజువలైజ్ చేశారు. విడుదలైన ఈ పాట మంచి స్పందనను రాబట్టుకుంటోంది.

## కరుప్పు ఫైర్



సూర్య పవర్‌ఫుల్ అవతార్‌లో అదిరిపోయే లుక్‌తో కనిపించారు. ఆయన ఫ్యాన్స్ ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న కరుప్పు ఫస్ట్ లుక్ టీజర్ సూర్య బర్త్‌డే సందర్భంగా రిలీజ్ అయింది. టీజర్ ఓ మాస్ పండుగలా ఉంటుంది. ఆ ఇంటెన్సిటీ, ఆ స్క్రీన్ ప్రెజెన్స్ అంచనాలుకు మించి వుంది. 1 నిమిషం 38 సెకన్ల టీజర్‌లో మాస్ మోమెంట్స్, ఫైర్ విజువల్స్, పవర్ ఫుల్ బీజీఎం అన్నీ అద్భుతంగా వున్నాయి. ఆర్జే బాలాజీ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా, ఆయనకు మాస్ జానర్‌లో చేసిన తొలి ప్రాజెక్ట్. సోషల్ కథలతో గుర్తింపు తెచ్చుకున్న బాలాజీ ఇప్పుడు సూర్యతో కలిసి ఒక స్ట్రాంగ్, కమర్షియల్ సినిమాని తీసుకొచ్చారని టీజర్ చూస్తే అర్థమోతోంది. జీకే విష్ణు సినిమాటోగ్రఫీ చాలా గ్రాండ్‌గా ఉంది. ప్రతి సీన్ లో గ్రాండ్ నెస్ కనిపిస్తోంది. సాయి అభ్యంకర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టీజర్‌కు జోష్ తీసుకొచ్చింది. సాయి ప్రస్తుతం యంగ్ మ్యూజిక్ సెన్సేషన్‌గా ఎదుగుతున్నాడు, ఈ మూవీ అతని కెరీర్‌లో టర్నింగ్ పాయింట్ కానుంది. అరుణ్ వెంజరాముడు ప్రొడక్షన్ డిజైన్ విజువల్స్‌కి మంచి డెప్త్ వచ్చేసింది. ఎడిటింగ్ లో కలైవాణన్ కట్‌లూ పర్ఫెక్ట్, పేస్ తగ్గకుండా స్టైల్ చూపించారు. యాక్షన్ కొరియోగ్రఫీ అదిరిపోయింది. అన్బరివ్, విక్రమ్ మోర్ కలిసి పర్ఫెక్ట్ మాస్ సీక్వెన్స్‌లు అందించారు. త్రిష లుక్‌ని మాత్రం ఇంకా రివీల్ చేయలేదు, థియేట్రికల్ ట్రైలర్ కోసం హోల్డ్ చేసారు. ఇతర క్యాస్టింగ్ కూడా చాలా బలంగా ఉంది. ఇంద్రన్స్, స్వసిక, అనఘ మాయ రవి, శివధా, నట్టి, సుప్రీత్ రెడ్డి ఇలా ఒక్కొక్కరు బలమైన పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాని ఫెస్టివల్ రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నారు. ఈ టీజర్ చూసాక కరుప్పు మాస్‌కి ఓ గిఫ్ట్‌లా రాబోతుందని అర్థమోతోంది. పండగ సెలబ్రేషన్ ఇప్పుడే మొదలైంది.

## అనిల్ దర్శకత్వంలో బింబిసార సీక్వెల్

పటాస్ తర్వాత హిట్ లేని కళ్యాణ్ రామ్‌కు ఏడేళ్ళ తర్వాత ఆ ఆకలి తీర్చిన సినిమా బింబిసార. కొత్త దర్శకుడు వశిష్ట తెరకెక్కించిన ఈ చిత్రం 2022లో విడుదలై సంచలన విజయం సాధించింది. జానపదం, ఫాంటసీ రెండూ మిక్స్ చేసి ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు దర్శకుడు. ఆ నమ్మకంతోనే వశిష్టకు విశ్వంభర ఆఫర్ ఇచ్చారు చిరంజీవి. బింబిసార విడుదలైనపుడే పార్ట్ 2 ఉందని చెప్పారు కళ్యాణ్ రామ్. నిజానికి 2024 లోపే ఈ సినిమా వస్తుందన్నారాయన. వశిష్ట కూడా అప్పుడదే అన్నారు. కానీ టైమ్ మారుతున్న కొద్దీ సీక్వెల్ గురించి అంతా మరిచిపోయారు. కళ్యాణ్ రామ్ కూడా వేరే సినిమాలతో బిజీ అయిపోయారు. బింబిసార తర్వాత డెవిల్, అమిగోస్, అర్జున్ సన్నాఫ్ వైజయంతి లాంటి సినిమాలు చేసారు. బింబిసార వచ్చి మూడేళ్లైపోయినా మరో హిట్ కొట్టలేకపోయారు కళ్యాణ్ రామ్. దాంతో ఈ సీక్వెల్‌పై చర్చ మరోసారి మొదలైంది. అసలు బింబిసార 2 ఎప్పుడొస్తుందని అడుగుతున్నారు కళ్యాణ్ రామ్ ఫ్యాన్స్. దీనికి దర్శకుడు వశిష్ట నుంచి క్లారిటీ వచ్చేసింది.. అనిల్ పడూరి సీక్వెల్‌ను తెరకెక్కిస్తారని.. కథ కూడా సిద్ధమైపోయిందని చెప్పారు ఈ దర్శకుడు. బింబిసార 2 నుంచి తానెందుకు తప్పుకున్నాను అనే విషయాన్ని చెప్పారు దర్శకుడు వశిష్ట. పార్ట్ 2కు అనీల్ పడూరి దర్శకుడు. సీక్వెల్‌కు తనకంటే బెటర్ ఐడియాతో అనిల్ వచ్చారు కాబట్టి తనతో పాటు కళ్యాణ్ రామ్ కూడా దీనికి ఆయనే బెస్ట్ అని ఫిక్స్ అయ్యామని తెలిపారు. తాను కూడా విశ్వంభరపై ఫుల్ ఫోకస్ పెట్టానన్నారు వశిష్ట.



# తెర

# ఎవరూ తగ్గేదేలే

### సైమా అవార్డుల వేటలో అగ్ర తారల సినిమాలు





ఈ ఏడాది సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ సందడి మొదలైంది. సెప్టెంబర్ 5, 6 తేదీల్లో దుబాయ్ వేదికగా సైమా ఉత్సవం అట్టహాసంగా జరగనుంది. ఈ మేరకుతాజాగా నామినేషన్ల జాబితా విడుదలైంది. 2024లో దక్షిణాదిలో విడుదలైన అద్భుతమైన చిత్రాలు, అద్భుతమైన ప్రదర్శనలకు గాను ఈ అవార్డులను అందించనున్నారు. 2024లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన దక్షిణాది చిత్రాలు, నటీనటులు, సాంకేతిక నిపుణులకు ఈ అవార్డులను అందజేయనున్నారు. ఈ ఏడాది నామినేషన్లలో కొన్ని సినిమాలు సత్తా చాటగా, స్టార్ హీరోలు, హీరోయిన్లు, దర్శకులు, సాంకేతిక నిపుణులు పలు విభాగాల్లో నామినేట్ అయ్యారు. తెలుగు సినిమా పరిశ్రమ నుంచి అల్లు అర్జున్ పుష్ప 2 అత్యధిక నామినేషన్లతో టాప్‌లో నిలిచింది. ఏకంగా 11 విభాగాల్లో ఈ చిత్రం నామినేటై అవార్డుల రేసులో ముందంజలో ఉంది. ఇది భారీ విజయాన్ని మరోసారి నిరూపించింది. కల్కి 2898 ఏడీ, హనుమాన్ చిత్రాలు చెరో 10 కేటగిరీల్లో నామినేషన్ దక్కించుకొని రెండవ స్థానంలో ఉన్నాయి. తెలుగుతో పాటు, తమిళం, మలయాళం, కన్నడ చిత్రాలు కూడా ఏమాత్రం తగ్గడం లేదు. పలు సినిమాలు 5 పైగా నామినేషన్లతో దూసుకుపోతున్నాయి. కోలీవుడ్ నుంచి శివ కార్తికేయన్ సాయిపల్లవి జంటగా నటించిన అమరన్ ఏకంగా 13 నామినేషన్లతో అందరి దృష్టిని ఆకర్షించింది. లబ్బర్ పందు 8 విభాగాల్లో, వాజై 7 విభాగాల్లో నామినేట్ అయ్యాయి. కన్నడ చిత్ర పరిశ్రమ నుంచి భీమా, కృష్ణ ప్రణయ సఖి చిత్రాలు చెరో 9 విభాగాల్లో నామినేషన్లు పొందాయి. ఇబ్బని తబ్బిద ఇలియాలి 7 విభాగాల్లో నామినేట్ అయ్యింది. మలయాళం చిత్రాలకు సంబంధించిన వివరాలు త్వరలోనే వెల్లడి కానున్నాయి.

## నేను కొడితే హిట్టే

యదార్థ సంఘటనలతో, సమాజంలో జరిగిన వాస్తవ కథను తెరపై ఆసక్తికరంగా చూపిస్తే ఆ చిత్రాలు తప్పకుండా ప్రేక్షకాదరణ పొందుతాయి. ఇప్పుడు ఈ కోవలోనే యదార్థ సంఘటనలతో రూపొందిన ఓ వైవిధ్యమైన గ్రామీణ ప్రేమకథగా ఉసురే ఆగస్టు 1న థియేటర్స్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. టీజయ్ అరుణాసలం, జననీ కునశీలన్ హీరో, హీరోయిన్స్‌గా రూపొందుతోన్న ఈ చిత్రానికి నవీన్ డి.గోపాల్ దర్శకుడు. శ్రీకృష్ణ ప్రొడక్షన్స్ సమర్పణలో బకియా లక్ష్మీ టాకీస్ పతాకంపై మౌళి ఎం.రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మి స్తున్నారు. నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరుకున్న ఈ చిత్రాన్ని ఆగస్టు 1న విడుదల చేస్తున్నారు మేకర్స్. సీనియర్ హీరోయిన్ రాశి ఈ చిత్రంలో ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. కాగా ఇటీవల విడుదలైన ఈ చిత్రం ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. కాగా ఈ చిత్రం పాటల విడుదల కార్యక్రమం హైద రాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా దర్శకుడు నవీన్ డి. గోపాల్ మాట్లాడుతూ నిర్మాత ఎక్కడా కాంప్రమైజ్‌కాకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఆయనపై నాకు ఎంతో నమ్మకం ఉంది. ఇటీవల చెన్నైలో ఈ సినిమా ట్రైలర్‌ను లెజెండరీ నటుడు కమల్‌హాసన్‌కి చూపించాను. ఆయనకు ట్రైలర్ ఎంతో బాగా నచ్చింది. ఈ సినిమా మంచి విజయం సాధిస్తుందని అభినం దించారు. మా సినిమాకు తగిన నటీనటులు కుదిరారు. ఈ సినిమాను చిత్తూరులోని ఓ గ్రామంలో చిత్రీకరించాం. ఓ అచ్చ తెలుగు సినిమా చూసిన ఫీలింగ్ ఉంటుంది. ఎంతో సహజంగా చిత్రీకరణ చేశాం అన్నారు. నిర్మాత మౌళి ఎం. రాధాకృష్ణ మాట్లాడుతూ ఉసిరే దర్శకుడు నాకు కజిన్. పన్నెండేళ్ల క్రితం ఓ షార్ట్ ఫిలిం చేస్తానని నాతో చెప్పాడు. ఆ తరువాత ఈ సినిమా చేశాం. ఇదొక రియల్ ఇన్సిడెంట్.. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న ఓ బర్నింగ్ ఇష్యూని ఈ చిత్రంలో చర్చించాం. ప్రతి ఒక్కరి హృదయానికి హత్తుకునే లవ్‌స్టోరీ ఇది అన్నారు. సీనియర్ హీరోయిన్ రాశి మాట్లా డుతూ ఈ చిత్రంలో నా పాత్ర ఎలా ఉంటుందో ట్రైలర్ చూ శారు. ఈ చిత్రంలో నేను హీరోని కొట్టాను.. హీరోయిన్ని కొట్టాను.. ప్రేయసిరావే చిత్రంలో హీరో శ్రీకాంత్‌ని కొట్టాను.. ఈ సినిమా హిట్ అయ్యింది. నాకున్న సెంటిమెంట్ ప్రకారం ఉసిరే కూడా హిట్.. ఎందుకంటే నేను ఎవరిని కొడితే వాళ్ల సినిమా హిట్.. యదార్థ సంఘటనలతో ఈ సినిమా రూపొందింది. దర్శకుడు మంచి విజన్‌తో ఈ సినిమా తెరకెక్కించాడు. ఈ సినిమా కంటెంట్ బాగుంటుంది. నిర్మాత సినిమాను చాలా రిచ్‌గా నిర్మించాడు. నా కూతురుగా నటించిన జననికి హీరోయిన్‌గా మంచి భవిష్యత్ ఉంది. హీరో కూడా ఎంతో నేచురల్‌గా కనిపిస్తాడు. సినిమాలో మంచి ట్విస్ట్ ఉంది. నా పాత్ర చూసి అందరూ ఆశ్చర్యపోతారు. అందరూ ప్రాణం పెట్టి కష్టపడి చేశారు. నాకు కూడా ఈ సినిమా మంచి విజయాన్ని ఇస్తుందని ఆశిస్తున్నాను అన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ హీరోయిన్ రాశి

## కేరళ నుంచి తిరుగు ప్రయాణం

అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న సినిమాకి ఇంకా అధికారిక టైటిల్ ఖరారు కాలేదు. దీనికి మెగా 157 అనే వర్కింగ్ టైటిల్‌తో షూటింగ్ జరుగుతోంది. అయితే, ఈ సినిమాకు మన శంకరవరప్రసాద్ అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లుగా వార్తలు వచ్చాయి. తాజాగా దర్శకుడు అనిల్ రావిపూడి కూడా ఇదే టైటిల్ అని అర్థం వచ్చేలా ఓ ట్వీట్ చేశారు. ముచ్చటగా మూడో షెడ్యూల్ పూర్తి చేసుకున్నట్లు అనిల్ రావిపూడి ఎక్స్ వేదికగా తెలిపారు. మన శంకరవం ప్రసాద్ గారు ముచ్చ టగా మూడో షెడ్యూల్‌ని కేరళలో పూర్తి చేసుకుని వచ్చారు.. అని ఓ వీడియోను షేర్ చేశారు. అయితే ఇందులో ప్రత్యేకంగా మన శంకర వరప్రసాద్ పేరుకు కోట్స్ పెట్టడంతో మూవీ టైటిల్ ఇదే అని చిరు అభిమానులు అనుకుంటున్నారు. చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 22న సినిమా టైటిల్‌ను, ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసే అవకాశం ఉందని సమాచారం. ఇందులో చిరంజీవి సరసన నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా, కేథరీన్ థెరిస్సా కూడా మరో కీలక పాత్రలో కనిపించనుంది. ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్‌తో ఒక అతిథి పాత్ర చేయిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాను 2026 సంక్రాంతికి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమాలో 70 కామెడీ, 30 ఎమోషనల్ డ్రామా ఉంటుందని దర్శకుడు అనిల్ రావిపూడి వెల్లడించారు.



### అవినీతి వ్యవస్థపై

# భద్రకాళి కన్నెర్ర



తెలుగు ప్రేక్షకులను అలరించిన మార్గన్ విజయం తర్వాత విజయ్ ఆంటోనీ మరో పవర్ ఫుల్ ప్రాజెక్ట్‌తో భద్రకాళి వస్తున్నారు. విజయ్ ఆంటోనీకి ల్యాండ్‌మార్క్ మూవీగా నిలిచే ఈ చిత్రానికి అరుణ్ ప్రభు దర్శకత్వం వహించగా, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. రగ్గడ్ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా వస్తున్న భద్రకాళి కోపం, తిరుగుబాటు, కరప్ట్ వ్యవస్థను తుడిచిపెట్టేయాలనే ఫైర్‌తో నిండిన కథతో రూపొందుతుంది. ఇంటెన్స్ కథనం, హైఆక్టేన్ యాక్షన్‌తో ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తెలుగులో మార్గన్ సినిమాను విజయం దిశగా నడిపించిన ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను కూడా తెలుగులో రిలీజ్ చేస్తుంది. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సపోర్ట్ కూడా ఉండడంతో ప్రాజెక్ట్‌పై మంచి బజ్ ఉంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో విజయ్ ఆంటోనీ నేలపై కూర్చుని, రెండు చేతులతో పిస్టల్ పట్టుకుని ఫెరోషియస్ లుక్ లో కనిపించారు. తని ముఖంలో కనిపించే ఆ కోపం ఎవరినైనా ఢీకొట్టేలా ఉంది. బ్యాక్ డ్రాప్ లో ఎర్రచంద్రుడు, పురాతన గోపురాలు, చారిత్రక నిర్మాణాల సిల్హౌట్‌లతో +పోస్టర్ ఆసక్తిని పెంచింది. ఈ సినిమాలో వాగై చంద్రశేఖర్, సునీల్ కృష్ణపాని, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర, కిరణ్, రినీ బాట్, రియా జితు, మాస్టర్ కేశవ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తున్నారు. షెల్లీ కాలిస్ట్ డీవోపీ, విజయ్ ఆంటోనీ స్వయంగా మ్యూజిక్ అందిస్తున్నారు. రేమండ్ డెరిక్ ఎడిటర్. రాజశేఖర్ ఫైట్ మాస్టర్. శ్రీరమన్ ఆర్ట్ డైరెక్టర్. తెలుగులో డైలాగ్స్‌ని రాజశేఖర్ రెడ్డి రాశారు. ఇప్పుడు రిలీజ్ డేట్ ఫిక్స్ కావడంతో మేకర్స్ హై ఓల్టేజ్ ప్రమోషన్స్ ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రెస్ మీట్‌లో హీరో విజయ్ ఆంటోని మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. నా గత చిత్రం మార్గన్ కి అద్భుతమైన విజయాన్ని అందించిన తెలుగు ప్రేక్షకులందరికీ కృతజ్ఞతలు. సురేష్ బాబు గారికి ధన్యవాదాలు. భద్రకాళి సినిమాలో నటించడం అదృష్టంగా భావిస్తున్నాను. అరుణ్ ప్రభు నాకు చాలా ఇష్టమైన దర్శకుడు. వెరీ టాలెంటెడ్. ఈ సినిమా రిలీజ్ అయిన తర్వాత చాలామంది ఆయన్ని గొప్పగా అభిమానిస్తారు. ఆయన ప్రొడక్షన్ మీద కూడా చాలా కంట్రోల్ ఉన్న డైరెక్టర్. ఏదైతే మేము ముందు బడ్జెట్ అనుకున్నాము ఆ బడ్జెట్ ప్రకారమే ఈ సినిమాని కంప్లీట్ చేశారు. ఆయనకి అన్ని విషయాల మీద సంపూర్ణమైన అవగాహన ఉంది. రామ్ గారు ఈ సినిమాతో కొలాబరేట్ అవ్వడం చాలా ఆనందంగా ఉంది. ఆయన నా తొలి సినిమా రిలీజ్ చేశారు. చాలా సపోర్టివ్ పర్సన్. మా కొలాబరేషన్ కంటిన్యూ అవుతుందని కోరుకుంటున్నాను. ధనుంజయ గారు అద్భుతమైన ప్రొడ్యూసర్. ఏ సమస్య ఉన్న నేను ఆయనకే చెప్తుంటాను. అన్ని విషయాల్లో చాలా సపోర్ట్ గా ఉంటారు. హీరోయిన్ తృప్తి చాలా మంచి నటి. ఈ సినిమాల్లో చాలా సెటిల్ గా పెర్ఫార్మ్ చేసింది. తప్పకుండా తనకి చాలా మంచి ఫ్యూచర్ ఉంటుంది. సురేష్ బాబు గారు లేకపోతే మేమెంత నమ్మకంగా గా ఉండే వాళ్ళం కాదు. ఆయన రిలీజ్ చేయడమే కాదు ప్రోడక్ట్ మీద ప్రతి విషయంలో చాలా కేరింగ్ తీసుకుంటారు. సురేష్ బాబు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఇది నా 25వ చిత్రం. వెరీ న్యూ పొలిటికల్ జానర్. ఇప్పటివరకు ఇలాంటి సినిమా రాలేదు. గతంలో వచ్చిన పొలిటికల్ సినిమాలన్నిటికీ ఇది చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. డైరెక్టర్ అరుణ్ ప్రభు మాట్లాడుతూ.. నా తొలి సినిమా అరువి రిలీజ్ అయినప్పుడు తొలి ప్రశంస నాకు తెలుగు ఇండస్ట్రీ నుంచే వచ్చింది. రానా , విజయ్ దేవరకొండ, త్రివిక్రమ్‌నా వర్క్‌ని అప్రిషియేట్ చేశారు. భద్రకాళి నా ఫస్ట్ తెలుగు రిలీజ్. ఇది పొలిటికల్ ఎంటర్టైనర్. అన్ని వర్గాల ప్రేక్షకులకు ఈ సినిమా రిలేటబుల్‌గా ఉంటుంది. తప్పకుండా మీ అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. ప్రొడ్యూసర్ రామాంజనేయులు మాట్లాడుతూ.. వినోదంతో సామాజికంగా ప్రాధాన్యత ఉన్న ఎలిమెంట్స్ ని తీసుకుని ప్రేక్షకుడు ఆలోచించే విధంగా ఈ సినిమాని తీర్చిదిద్దడం జరిగింది. బిచ్చగాడు ఫేం విజయ్ ఆంటోని అంటారు. ఈ సినిమా రిలీజ్ అయిన తర్వాత భద్రకాళి విజయ్ అంటోని అని పిలుస్తారని నమ్మకం ఉంది. ఏషియన్ సురేష్ ప్రొడక్షన్స్ లో మార్గాన్ సినిమాని రిలీజ్ చేసి చాలా సక్సెస్ ని అందుకున్నా. ఇది ఒక లక్కీ టీంగా భావిస్తున్నాను. ఈ సినిమా కూడా రిలీజ్ అయ్యి పెద్ద విజయం సాధిస్తుందని భావిస్తున్నాను అన్నారు.

## ముంబై ఫిల్మ్ ఫెస్టివల్ రద్దు

భారతీయ సినీ పరిశ్రమలో ఓ అరుదైన సంఘటన జరిగింది. భారతదేశంలోనే అతిపెద్ద అంతర్జాతీయ చిత్రోత్సవంగా గుర్తింపు పొందిన, సుమారు మూడు దశాబ్దాలుగా విజయవంతంగా నిర్వహిస్తూ వస్తోన్న మామి ముంబై ఫిల్మ్ ఫెస్టివల్ ఈ సంవత్సరం జరగదని నిర్వాహకులు అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు ఫెస్టివల్ డైరెక్టర్ శివేంద్ర సింగ్ దుంగర్పూర్ సోషల్ మీడియాలో ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ పోస్టులో.. 2025 ఎడిషన్ రద్దు చేస్తున్నాం. త్వరలో కొత్త టీమ్ చేరబోతుందని, వారి నేతృత్వంలో ఈ ఫెస్టివల్‌ను మరింత అద్భుతంగా మార్చడానికి కృషి చేస్తున్నాం. ఇండియా నుంచే కాక ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే అనేక ఇండిపెండెంట్, ప్రాంతీయ, క్లాసిక్ సినిమాలకు ఈ ఫెస్టివల్ కేంద్రంగా అగ్రస్థానంలో నిలబడేలా ప్రయత్నిస్తామని అన్నారు. తిరిగి..ఫెస్టివల్ 2026లో ఉంటుందని, కొత్త తేదీలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. కాగా.. 2025 ఫెస్టివల్ రద్దు కావడంపై అనేక మంది సినీ లవర్స్ నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. సినీ, ఆర్థిక రాజధానిగా పేరొందిన ముంబైకి తన స్వంత ఫిల్మ్ ఫెస్టివల్ కూడా నిర్వహించలేక పోవడం విచిత్రంగా ఉందని అంటున్నారు. కేన్స్, రెడ్ కార్పెట్ అంటూ విదేశాల ఫెస్టివల్స్‌కు పరుగులు పెట్టినవారు ఇప్పుడు తమసొంత ఫిలిం ఫెస్టివల్‌ను గాలికొదిలేశారంటూ విమర్శలు వస్తున్నాయి. ఇదిలాఉంటే.. 1997లో ముంబై అకాడమీ ఆఫ్ మూవింగ్ ఇమేజ్ ఈ ఫెస్టివల్‌ను ప్రారంభించగా ఆమీర్ ఖాన్ వంటి స్టార్‌లు ఆర్థికంగా సాయం చేశారు.

## రఫ్ అండ్ టఫ్ గా..



హనుమాన్ సినిమాతో దేశవ్యాప్తంగా అలరించిన సూపర్ హీరో తేజ సజ్జా, ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మాణంలో, కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ మిరాయ్‌తో వస్తున్నారు. ఈ సినిమా టీజర్ దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. గ్రాండ్ విజువల్స్, అద్భుతమైన కథ, ఫాంటసీ యూనివర్స్‌తో మిరాయ్ సూపర్ హీరో జానర్‌ని రీడిఫైన్ చేయబోతుందని ప్రామిస్ చేస్తోంది. జూలై 26న విడుదలయ్యే ఫస్ట్ సింగిల్ వైబ్ ఉందితో ఈ మూవీ మ్యూజిక్ ప్రమోషన్‌లు ప్రారంభం కానున్నాయి. టైటిల్, పోస్టర్ చూస్తుంటే కచ్చితంగా ఓ హై ఎనర్జీ టెక్నో బీట్ సాంగ్‌ని అర్థమోతోంది. లీడ్ పెయిర్ తేజ సజ్జా – రితికా నాయక్ మధ్య కెమిస్ట్రీ ఆకట్టుకుంది. తేజ సజ్జా స్టైలిష్ అవుట్‌ఫిట్‌లో, రఫ్ అండ్ టఫ్ గా, హీరోయిక్ ఆరాతో అదిరిపోయే లుక్‌లో కనిపించారు.

# ప్రభావవంతమైన బిజినెస్ ఉమెన్



సొంతంగా వ్యాపారాలు ప్రారంభించి, వాటిని లాభాల బాట పట్టించడంలో ముందుంటున్నారు. మహిళలు కొందరు. ఇక మరికొందరు ఆయా సంస్థల్లో ఉద్యోగులుగా చేరి.. తమదైన వ్యాపార దక్షతతో, ప్రతిభాపాటవాలతో ఉన్నత హోదాను అందుకుంటున్నారు. ప్రియా నాయర్ రెండో కోవకు చెందుతారు. ప్రముఖ కన్జ్యూమర్ ఉత్పత్తుల బ్రాండ్ అయిన హిందుస్థాన్ యునిలీవర్ సంస్థలో గత 30 ఏళ్లుగా దేశంలో విధులు నిర్వహిస్తున్న ఆమె.. తాజాగా ఈ సంస్థ సీఈవో ఎండీగా నియమితులయ్యారు. 92 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ సంస్థకు మహిళ పగ్గాలు చేపట్టడం ఇదే తొలిసారి కావడం విశేషం! ఈ నేపథ్యంలో ప్రియ గురించి కొన్ని విశేషాలు తెలుసుకుందాం..! హిందుస్థాన్ యునిలీవర్.. దేశంలోనే పేరుమోసిన కన్జ్యూమర్ ఉత్పత్తుల సంస్థ ఇది. సుమారు 82 ఏళ్ల క్రితం ప్రారంభించిన ఈ సంస్థ.. ఆహారం, పానీయాలు, క్లీనింగ్ ఉత్పత్తులు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు తయారుచేస్తోంది. అయితే ఇప్పటిదాకా పురుషుల చేతుల్లోనే ఉన్న ఈ సంస్థ పగ్గాలు త్వరలోనే ప్రియ అందుకోనుంది. ఆగస్టు 1 నుంచి ఈ కంపెనీ సీఈవో ఎండీగా బాధ్యతలు చేపట్టనున్నారామె. ఈ ఘనత సాధించనున్న తొలి మహిళగా చరిత్రకెక్కమన్నారు. నాయకురాలిగా నడిపించింది...! ఒక సంస్థలో ఉద్యోగిగా చేరి.. అదే కంపెనీ పగ్గాలు చేపట్టే వారు ఎవరైనా ఉంటారు. వీరిలో ప్రియ ఒకరు. ముంబయిలో పుట్టి పెరిగిన ఆమె.. చిన్న వయసు నుంచే వ్యాపార రంగంలోకి రావాలని కలలు కన్నారు. ఈ విధంగానే తన చదువును కొనసాగించండి. పుణే సింబయాసిస్ ఇన్ డిగ్రీ ఆఫ్‌లోని బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో మార్కెటింగ్‌లో ఎంబీఏ చేశారు. చదువు పూర్తికాగానే 1995లో 'హిందూస్థాన్ యునిలీవర్' సంస్థలో చేరిన ప్రియ.. 'హోమ్‌బ్యూటీపర్సనల్ కేర్' ఉత్పత్తులకు చెందిన సేల్స్ మార్కెటింగ్ విభాగాల్లో విధులు నిర్వర్తించారు. తనదైన వ్యాపార వ్యూహాలతో ఆయా ఉత్పత్తుల అమ్మకాల్ని పెంచిన ఆమెకు.. సంస్థ 2012లో తమ మేనేజ్‌మెంట్ బోర్డులో చోటిచ్చింది. ఈ విధంగానే 'బ్యూటీపర్సనల్ కేర్' నాయకత్వం వహించే బాధ్యతల్ని అప్పగించింది. ఆపై 'హోమ్ కేర్' దక్షిణాసియా వైద్య ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన ప్రియ.. అనతికాలంలోనే 'బ్యూటీపర్సనల్ కేర్' దక్షిణాసియా ఇంజన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ విధులు నిర్వర్తించారు. ఆ తర్వాత రెండేళ్ల పాటు 'బ్యూటీ అండ్ వెల్బేయింగ్' ఆగ్నేషన్ గ్లోబల్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్‌గా ఉన్నారు. హార్వర్డ్ బిజినెస్ స్కూల్ నుంచి ఎగ్జిక్యూటివ్ కోర్సును కూడా చేశారు. తనకు ఆ సత్తా ఉంది. గత 30 ఏళ్లుగా హిందుస్థాన్ యునిలీవర్తో ముమేకమై.. వివిధ హోదాల్లో నాయకత్వ బాధ్యతలు నిర్వర్తిస్తున్న ప్రియ.. వ్యాపార పోర్ట్‌ఫోలియోలు రూపొందించడం, వ్యాపార విస్తరణ, బ్రాండ్ ఈక్విటీ నిర్వహణ.. వంటి వాటిలో కీలకంగా వ్యవహరించారు. ఇలా తనదైన దక్షతతో సంస్థను లాభాల దిశగా నడిపిస్తున్న ఈ బిజినెస్ లేడీ సీఈవోగా సంస్థను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని యాజ మాన్యం విశ్వసించింది. అందుకే ఈ సంస్థ ఇకపై ఆమె చేతికి పగ్గాలు ప్రకటించింది. ప్రస్తుతం ఈ కంపెనీ సీఈవో ఎండీగా వ్యవహరించిన రోహిత్ జావా జులై 31న విధుల నుంచి తప్పుకోనుండడంతో.. ఈ నిధులను భర్తీ చేయ నున్నారు.. ఆగస్టు 1 నుంచి ఐదేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగ నున్నారు. 'గత 30 ఏళ్లుగా ప్రియకు సంస్థలో అద్భుతమైన ట్రాక్ రికార్డు ఉంది.. అంతేకాదు.. ఆమెకు భారత మార్కెట్‌పై లోతైన అవగాహన ఉంది. ఆమె ప్రతిభాసామర్థ్యాలు సంస్థను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లాయని కచ్చితంగా చెప్పగలను.. అంటూ ప్రియను ఆకాశానికెత్తేశారు సంస్థ చైర్మన్ నితిన్. ఇలా తనదైన వ్యాపార దక్షతతో దేశంలోనే 'అత్యంత ప్రభావవంతమైన బిజినెస్ ఉమన్'గా పేరు తెచ్చుకున్న ప్రియ. ప్రస్తుతం లండన్‌లో ఉంటున్నారు. మన్మోహన్ అనే వ్యాపారవేత్తను పెళ్లాడారామె. ఈ జంటకు ఓ కూతురు ఉంది.

# కేంద్రాన్ని మెప్పించిన సర్పంచ్



**భారత నాణ్యత మండలి దేశంలోని సర్పంచులు అందరి వేదికపైకి తీసుకొచ్చేందుకు సర్పంచ్ సంవాద్ పేరుతో మొబైల్ అప్లికేషన్‌ను ప్రవేశపెట్టింది. అది నిర్వహించే పోటీల్లో గెలిచారు. చేబ్రోలు గ్రామ సర్పంచ్ రాంచే లక్ష్మీ ప్ర సునీత. ఆమె తన ఆలోచనలతో కేంద్రాన్ని మెప్పించి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచారు. ఆ వివరాలు తెలుసుకుందాం..**


ఏలూరు నిర్మాణం చేబ్రోలు గ్రామం మాది నాన్న వెంకట్రావు టైలర్, అమ్మ చెల్లమ్మ గృహిణి. ఇదే గ్రామానికి చెందిన రాజారావుకిచ్చి ఇంటర్ చదువుతుండగానే పెళ్లి చేశారు. చదువు అంటే ఇష్టంతో వివాహమైన 15ఏళ్ల తర్వాత దూరవిద్యలో బీఏ పూర్తి చేశాను. పుట్టినిల్లు, మెట్టినిల్లు ఒక చోట ఉండటం వల్ల నేనుచేసుకున్న అదృష్టం. చిన్నప్పటి నుంచి మా ఊరికి ఏదైనా చేయాలనిపించేది. సాధారణంగా గ్రామీణ ప్రాంతాల మహిళలు పదవులు చేపడితే భర్తలే పెత్తనం చెలాయిస్తారు అనే నానుడి ఉంది. దీన్ని నేను మార్చాలనుకున్నా, ఊరుని బాగుచేయాలి. సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో 2021లోసర్పంచ్ పోటీ చేసి గెలిచాను. మొదట్లో స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇస్తూ ప్లాస్టిక్ వినియోగంతో ప్రచారం చేశాను. అది ప్రజల్లో బాగా చైతన్యాన్ని తీసుకొచ్చింది. దీంతో మా ఊరిని జిల్లా స్థాయి శిక్షణ కేంద్రం(సుప్రీం లోకల్ ట్రెనింగ్ సెంటర్)గా ఎంపిక చేశారు.



తాజాగా 'సర్పంచ్ సంవాద్' పోటీల్లో జాతీయ స్థాయిలో మొదటి స్థానం గెలుపొందాను. భారత నాణ్యత మండలి (క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో దేశంలోని సర్పంచులను ఒక వేదిక పైకి తీసుకురావడానికి 'సర్పంచ్ సంవాదం' పేరుతో మొబైల్ అప్లికేషన్‌ను కేంద్రం ప్రవేశపెట్టింది. మెరుగైన, గ్రామాభివృద్ధి, సమన్వయం, సాంకేతికత, సమస్యల పరిష్కార మార్గాలను సృష్టించడం ముఖ్య ఉద్దేశం.. ప్రతినెలా ఆన్‌లైన్ విధానంలో పోటీలు నిర్వహించింది. కేంద్ర ప్రభుత్వం ఇందులో భాగంగానే జూన్‌లో స్వచ్ఛత, తాగునీటిపై పోటీలు జరిగాయి. చెత్త నుంచి సంపద తయారీ, మెరుగైన పారిశుధ్యం, ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలకు అవగాహన, జలజీవన్ మిషన్ నిధులతో తాగునీరు సరఫరా మొదలైన అంశాలను 80 సెకన్ల నిడివితో వీడియోని చేసి యాప్‌లో షేర్ చేశాను. మొదటి ప్రయత్నంలోనే మొదటి స్థానం పొందడం ఆనందంగా ఉంది.

**అయిదేళ్లు.. అయిదు థీమ్స్‌తో...**


ఈ ఫలితం అంత సులువుగా రాలేదు. 2021లో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఒక్కో థీమ్‌తో గ్రామంలోని మహిళలను ప్రోత్సహించాను. తొలిఏడాది వివిధ రంగాల్లో పనిచేసే మహిళల్ని సత్కరించాను. రెండో సంవత్సరం కిశోర బాలికలకు అవగాహన, మూడో ఏడాది భర్త మరణించిన తర్వాత కుటుంబాలను నెట్టుకొస్తున్న భార్యలకు సన్మానం స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ మహిళల రుణాలతో కుటుంబానికి బాసటగా నిలుస్తున్న స్వయం సహాయక సంఘాలనూ సత్కరించాం. 2025లో ఇల్లాలి ఆరోగ్యం ఇంటికి రక్ష కార్యక్రమం నిర్వహించి గృహిణులు శారీరకంగా, మానసికంగా ఎంత దృఢంగా ఉండాలో అవగాహన కల్పించాం. ఇల్లాలు బాగుంటేనే గ్రామం బాగుంటుంది.



# ఆకర్షణీయమైన మ్యాచింగ్ పోట్లీ

ఫ్యాషన్ అంటే దుస్తులు మాత్రమే కాదు.. వాటికి నప్పే యాక్సెసరీలు కూడా! వాటిల్లో బ్యాగులది ప్రత్యేక స్థానం. ఆఫీసుకో, కాలేజీకో వెళ్లేందుకు సౌకర్యాన్ని బట్టి ఏదో ఒకటి ఎంచుకోవచ్చు. కానీ, పెళ్లిళ్లు, వేడుకలు.. వంటివాటికి హాజరయ్యేటప్పుడు మాత్రం అవి మన స్టైల్‌స్టేట్‌మెంట్‌నీ ప్రతిబింబించాలి. అంటే మెడలో మెరిసే నెక్లెస్, ధగధగలాడిపోయే డ్రెస్సుకి తగ్గట్టే బ్యాగూ ఆడంబరంగా మెరిసిపోవాలి. అప్పుడే అందరి చూపూ మన మీద నుంచి మరలిపోదు. మీ అవసరం గుర్తించే తయారీదారులు. ఎంబ్లిష్డ్ పోట్లీ బ్యాగులను తెచ్చేశారు. ఇవి మీ దుస్తులు, నగల ఎంపికతో కలగలిసిపోయి కొత్తందాన్ని తెచ్చిపెడతాయి. ముఖ్యంగా మీ డ్రెస్‌కి మ్యాచ్ అయ్యే రంగూ, డిజైన్, ఫ్యాబ్రిక్..వంటివాటితో చేసిన జర్దోసీ ఎంబ్రాయిడరీ అదిరిపోతుంది. అయితే, ఇలా ఈ పోట్లీ, బ్యాగునే కాదు. వెడల్పుగా, విభిన్న ఆకృతుల్లో ఉండేలా దాని హ్యాండిల్స్‌ని తీర్చిదిద్దుతున్నారు. దీంతో వీటిని చేతులకు వేలాడదీసినా, పట్టుకున్నా కూడా.. మీ అలంకరణలో ఇమిడిపోతుంది. మంచి లుక్‌నీ తెచ్చిపెడుతుంది.







# తేలిగ్గా బ్రెడ్ బర్ఫీ



బర్ఫీ తినాలనిపిస్తే బయటకు వెళ్లాల్సిన అవసరం లేదు. తేలిగ్గా, రుచిగా ఇంట్లోనే దీనికోసం ప్రత్యేకంగా సరుకులు తెప్పించాల్సిన అవసరం కూడా లేదు.. ఇవన్నీ ఇంట్లో ఉంటే.. కనుక.. సులభంగా, వేగంగా ఈ రెసిపీ ట్రై చేయండి మరి!

**కావలసినవి:** బ్రెడ్ స్లైసులు 6, చిక్కటి పాలు అర లీటర్, చక్కెర 150 గ్రాములు, నెం++ 4 చెంచాలు, యాలకుల పొడి అర చెంచా, డ్రై ఫ్రూట్స్ పలుకులు గార్నిష్ చేసేందుకు

**తయారీ:** బ్రెడ్ స్లైసుల్ని ముక్కలుగా తుంచి మిక్సీలో వేసి పొడి చేసుకోండి. మందపాటి పాత్ర పాలను వేడిచేయండి. అవి మరిగి, సగం అయ్యాక బ్రెడ్‌పడి, యాలకుల పొడి వేసి కలియబెట్టి జర్బీ మంచి వాసన వస్తుండగా.. చక్కెర జతచేయండి. చక్కెర కరిగిపోయి, మిశ్రమం హలాగా కనిపిస్తుండగా, నెయ్యి వేసి ఉండలు కట్టకుండా, అడుగంటకుండా కలియబెడుతూ ఉడికించండి. నాలుగైదు నిమిషాల తర్వాత సెగ తీసేయండి. పళ్లెంలో నెయ్యి రాసి.. ఈ మిశ్రమాన్ని సమంగా సర్ది, డ్రై ఫ్రూట్స్ పలుకులు చల్లండి. చల్లారాక.. ముక్కలుగా కట్ చేసి.. చేశారంటే వహ్వా అనేస్తారంతా.

**చెలి చిట్కా**

చలి గాలికి పగిలిన పెదాలకు గులాబీపువ్వురేకలను మెత్తగా గుజ్జుచేసి మిల్క్‌క్రీమ్‌తో కలిపి ఆ మిశ్రమాన్ని రాత్రి పడుకునేముందు పెదాలకు రాయాలి.

# వ్యథ: ఆరోగ్యంతోనే లక్ష్య సిద్ధి



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న :** నేను ఉన్నత లక్ష్యంతో పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్నాను. ఇంకో నెల రోజుల్లో పరీక్షలు రాయాల్సి ఉంది. అలయితే చదవడానికి ఏకాగ్రత కుదరం లేదు. చదివింది బుర్రకెక్కడం లేదు. దీనితో లక్ష్యం సాధించలేనెమో అన్న బెంగపట్టుకున్నది. నా వయస్సు 30 ఏళ్ళు. పదేళ్ళ క్రితం పెళ్ళయింది. ఇద్దరు పిల్లలు ఉన్నారు. నేను నా భర్త ఇద్దరం పేదకుటుంబంలో పుట్టాం. ప్రభుత్వ విద్యా సంస్థల్లో డిగ్రీవరకు చదువుకున్నాము. ఇద్దరం కలిసి చిన్న టిఫిన్ సెంటర్ ప్రారంభించాము. ఇద్దరం కష్టపడి పని చేయడం వల్ల వ్యాపారం లాభదాయకంగా ఉంది. అయితే మా వారు మూడేళ్లక్రితం మరొక మహిళతో సంబంధం పెట్టుకున్నారు. విషయం తెలిసి గొడవ పడ్డాను. అయితే ఆయనలో మార్పు రాలేదు. నన్ను వదులుకునేందుకైనా సిద్ధమే అన్న పరిస్థితులు కనిపించాయి. దీంతో పిల్లలకోసం ఆయనతో సర్దుకుని బ్రతకడం నేర్చుకున్నాను. అయితే మనసుపడే ఆవేదనను కట్టడి చేయలేక పోయాను. దీనితో మానసిక ఒత్తిడి ఆందోళన, డిప్రెషన్ బారిన పడ్డాను. పరిస్థితి కొంత తీవ్రం కావడంతో మావారే నన్ను సైకియాట్రిస్టు వద్దకు తీసుకెళ్ళారు. ఆయన సలహాలు చెప్పి మందులు ఇచ్చారు. ఏడాది తరవాత మానసిక సమస్యల నుంచి బయటపడ్డాను. మరికొద్ది రోజుల తరువాత పచ్చకామెర్ల బారినపడ్డాను. దీనివల్ల చాలా బరువు తగ్గాను. నీరసం, అలసట, వికారం, వాంతులు, కడుపునొప్పి లాంటి సమస్యలు తలెత్తాయి. దీనికి తోడు రక్తస్రావం సమస్య వచ్చింది. మళ్ళీ డాక్టర్ల వద్దకు వైద్యం చేయించుకున్నాను. ఆరోగ్యం చాల మెరుగైనప్పటికి శరీరం పూర్తి సామర్థ్యం పొందలేదు. దీనితో నాలో కొత్త ఆలోచనలు ప్రారంభం అయ్యాయి. ఏదైనా ఉద్యోగం సంపాదించి స్వంతకాళ్లపై నిలబడాలని భావించాను. దీనికోసం పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యాను. అయితే ప్రతికూల భావాలు, ఏకాగ్రత లేమి నా పాలిట శాపంగా పరిణమించాయి. లక్ష్యం ఎంత బలంగా ఉన్నా, ఎక్కువ సమయం చదవలేక పోతున్నాను. మిత్రుల సలహాతో ధ్యానం చేయడం ప్రారంభించాను. అది కూడ నిలకడగా, సక్రమంగా చేయలేకపోతున్నాను. ఈ పరిస్థితుల నుంచి బయటపడే మార్గం చెప్పండి. **- ఒక సోదరి, గుంటూరు.**



**జవాబు:** అమ్మా మీ పరిస్థితులు, లక్ష్యం, అవరోధాలు అర్థం చేసుకున్నాను. లక్ష్యం గొప్పదైనా శారీరక, మానసిక ఆరోగ్యం బాగా లేకుంటే సాధించలేము. మనం ఎంచుకునే లక్ష్యానికి తగిన శక్తి, సామర్థ్యం, వనరులు, అర్హతలు, తెలివితేటలు, నైపుణ్యాలు సమకూర్చు కోవాలి. టైర్లలో గాలిలేని వాహనాన్ని అనుకున్న సమయానికి గమ్యం చేర్చలేము. అలాగే తగినంత ఇంధనం లేకుండా బండినడపలేము. ఇలా చాలా ఉదాహరణలు చెప్పవచ్చు. మనలో చాలా మంది దప్పిక వేసినప్పుడు బావి తవ్వాలని భావిస్తుంటారు. అలా కాకుండా జీవనశైలి, కుటుంబ పరిస్థితులు, పరిసరాల ప్రభావం, ఆరోగ్యం పట్ల నిరంతరం జాగ్రత్తగా ఉండాలి. మీరు స్వంతంగా టిఫన్ సెంటర్ పెట్టి ఎదగాలని చేసిన ప్రయత్నం మంచిదే. చిన్న టీ, టీఫిన్ సెంటర్‌లు పెట్టుకుని స్టార్ హోటల్ యజమానులు అయినవారు ఉన్నారు. అలాగే అప్పుల పాలై చితికి పోయినవారు ఉన్నారు. ఎదుగు బొదుగు లేని జీవితాలు గడిపేవారు ఉన్నారు. మీ భర్త దారి తప్పుతున్నప్పుడే గమనించి సరిదిద్దుకోవాల్సి ఉంది. వీలుకానప్పుడు మనసును స్థిరపరచుకుని, జాగ్రత్తగా వ్యవహరించి ఉండే మంచింది. అలా కాకుండ సర్దుకుని, మనసున కట్టడి చేయలేక మానసిక, శారీరక సమస్యలకు గురయ్యారు. ఇప్పుడున్న పరిస్థితులలో నెలలో జరిగే పోటీ పరీక్షలో మంచి మార్కులు తేవడం కష్టం. ముందు నిపుణులను కలిసి ఆరోగ్యం, శక్తి, సామర్థ్యం సమకూర్చుకోండి. ఈ పరీక్షలు కాకుంటే మరొక పరీక్ష పాస్ కావడానికి కృషి చేయండి.

# ఆనందంగా తినేయండి !

**ఎవరైనా కోప్పడినా, అసంతృప్తి ఎదురైనా. అంతెందుకు హారోమ్మనులు పెట్టే చికాకు.. ఇలా మన మూడ్ ఆఫ్ చేయడానికి ఎన్నెన్ని కారణాలో! అవన్నీ పక్కకు పోయి మనసు ఆనందంతో నిండి పోవాలా? ఇంట్లో దొరికే వీటికి ఆ శక్తి ఉందట.. ప్రయత్నించండి.**



✦ వేయించినవైనా, ఉడకబెట్టినవైనా కాలక్షేపానికి శనగలకు మించినవి ఏముంటాయి చెప్పండి? ఈసారి మనసు బాలేనప్పుడూ తినండి. వీటిల్లోని సెలెనియం, జింక్, మెగ్నీషియం ఒత్తిడి, ఆందోళనకు చెక్ పెట్టడమే కాదు, మెదడులోని నరాలపై సానుకూల ప్రభావం చూపి మనసును ప్రశాంతంగా మారుస్తాయట.

✦ బాదం, వాల్‌నట్స్, గుమ్మడి గింజలు ట్రిప్టోఫాన్, ఆరోగ్యకరమైన కొవ్వులుంటాయి. ఇవీ మనసును శాంతపరిచేవే. అన్నీ కలిపి గుప్పెడు తినేస్తే సరి. ఓట్స్ కూడా ఈ మాయ చేయగలవు.

✦. వేడి పాలు, ఒగ్లాసు మజ్జిగ, పోని కప్పు పెరుగు.. ఏది అందుబాటులో ఉన్నా లాగించేయండి. డెయిరీ ఉత్పత్తుల్లో ఉండే బీటా కాస్మోమార్ఫిన్లు సైరటోనిక్ అదేనండీ అందాన్నిచ్చే హార్మోను విడుదలకు సాయపడతాయట.

# హెచ్చరిక

**ఆధ్యాత్మికం**

**ఒకసారి సాయిబాబా సామంత్‌కు** ఈ ఐదు రూపాయలు తిరిగి తీసుకో, జాగ్రత్త, పోతుంది అది అని హెచ్చరించారు. సామంత్ సాయి హెచ్చరికను గుర్తించాడు. ఒకసారి అతను కోటు తొడుక్కుని భోజనశాలకు వెళ్ళాడు. కోటును విడిచి భోజనం చేయవలసి వచ్చింది. ఆ కోటు జేబులో ఐదు రూపాయలున్నాయన్న విషయాన్ని మరచిపోయాడు సామంత్. భోజనం చేసిన తరువత కోటు తొడుక్కుని వెళ్ళిపోయాడు. తీరా కోటు జేబులో చేయిపెట్టి చూస్తే, ఐదు రూపాయలు తగలలేదు. అంటే ఎవరో దొంగిలించారని ఆయన గ్రహించాడు. సాయిబాబా అలా హెచ్చరించినా ప్రత్యేక శ్రద్ధ పెట్టకపోవటం ఎంత దురదృష్టమో కదా! సాయిబాబా మహా సమాధి చెందారు. శ్రీమతి సరోజని దేవరాజులు కలకత్తాలో నివసిస్తున్న సాయి భక్తురాలు, ఒకసారి ఆమెకు మే నెలలో (1986) కల వచ్చింది. ఆమె పూజించు సాయి విగ్రహము నుండి ఒక వృద్ధుడు వచ్చి ఆమె ప్రక్కన కూర్చొని 'జూన్ 5వ తేది, జూన్ 10వ తేది' అని రెండుసార్లు అన్నాడు. స్వప్నం అంతరించింది. మొదట ఆమె అది సాయినాథుని హెచ్చరికగా గుర్తించింది. ప్రత్యేకముగా ఆ తేదీని ఆమె గుర్తించి,



తగు జాగ్రత్తలు తీసుకొనుట మరచినది. గురువారం నాడు ఆమె సాయి మందిరమునకు వెళ్లింది. ఉదయం నుండి ఏమి తినలేదు. ఆరతి పూర్తయ్యేసరికి పదిన్నర అయింది. ఆమె ఇక ఇంటికి పోయి కాళీమాత పూజను చేయవలెనుని తొందరపడి, తన కారు డ్రైవరును పిలచినది. అతడు 11 గంటలకు వచ్చినాడు. త్రాగి యున్నాడు. కారును మెల్లగా తోలమని చెప్పినను వినిపించుకొనక, వేగముగా రోడ్డు మధ్యకు తీసుకుని వచ్చినాడు. ఎదురుగా వచ్చు బస్సు ఢీ కొని, కారు ముందు భాగము పూర్తిగా పాడైనది. డ్రైవరు, సరోజని బ్రతికి బయటపడినారు. ప్రాణాపాయము తప్పినది ఆమె ఆలోచించి చూడగా ఆ రోజు జూన్ 5వ తారీఖు. సాయి మరీ, మరీ హెచ్చరించిన రోజు. ఆమె సాయినాథుని హెచ్చరికను గుర్తించిన ఆ ప్రమాదము కూడా తప్పి యుండెడిదని అనుకొనినది. సాయి హెచ్చరిస్తుంటాడు. మనసు ఆ హెచ్చరికను గమనింపనీయదు.

**- యం.పి.సాయినాథ్**

# టెస్టుల్లో సిక్సర్ల మోత

## భయపడుతున్న బౌలర్లు.. టాప్ 6లో రిషబ్ అగ్రస్థానం



**న్యూఢిల్లీ:** టెస్ట్ క్రికెట్ ను సైతం వన్డే, టీ20 క్రికెట్ లా ఆడేస్తూ సిక్సర్ల మోత మోగిస్తున్నారు. టెస్ట్ క్రికెట్ 2025 లో ఇప్పటివరకు పలువురు ప్లేయర్లు అద్భుతమైన ఆటతో సిక్సర్ల వర్షం కురిపిస్తున్నారు. టెస్టు క్రికెట్ ను టీ20ల ఆడుతూ బౌలర్లకు చెమటలు పట్టిస్తున్నారు. ఇప్పటి వరకు ఈ ఏడాది టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన టాప్ 6 ఆటగాళ్ల జాబితాలో రిషబ్ పంత్ టాప్‌లో ఉన్నాడు. భారత వికెట్ కీపర్ బ్యాట్స్ మెన్ పంత్ ఈ సంవత్సరం టెస్ట్‌ల్లో ఇప్పటి వరకు 20 సిక్సర్లు బాదాడు. మరో రెండు సిక్సర్లు బాదితే అత్యధిక సిక్సర్లు బాదిన ప్లేయర్‌గా రికార్డు సృష్టించనున్నాడు. మంచి ఫామ్‌లోఉన్న అతడు ఇంగ్లాండ్‌తో మాంచేస్టర్‌లో జరిగే టెస్టులో ఈ రికార్డును బద్దలు కొట్టే ఛాన్స్ ఉంది. ఇంగ్లాండ్ ఐదు టెస్టుల సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ ఇప్పటి వరకు 12 సిక్సర్లు బాదాడు. ఇక ఇంగ్లాండ్ వికెట్ కీపర్‌బ్యాట్స్‌మన్ జేమీస్మిత్ అద్భుతంగా రాణిస్తున్నాడు. మంచి ఫామ్‌లో ఉన్న అతను టెస్ట్‌లో మెరుగైన ప్రదర్శనతో బౌండరీల మోత మోగిస్తున్నాడు. ఇప్పటి వరకు 11సిక్సర్లుబాది ఇంగ్లాండ్‌కు కీలక ఆటగాడిగా నిలిచాడు. భారత్ సిరీస్‌లో అతని కంటిన్యూ హిట్టింగ్ ఆ జట్టుకు బలంగా మారింది. వెస్టిండీస్ ఫాస్ట్ బౌలర్ షమర్ జోసెఫ్ ప్రధాన బౌలర్ అయినప్పటికీ బ్యాటింగ్‌చేసేఛాన్స్ వస్తే బౌండరీలతో అదరగొడతాడు. ఈ ఏడాది టెస్ట్‌లో 6 ఇన్నింగ్స్‌లలో 9 సిక్సర్లు బాదిన అతడు టెస్ట్ ఫార్మాట్‌లో రఫ్ హిట్టింగ్ సామర్థ్యాన్ని మరోసారి నిరూపించాడు. బౌలర్ అయివుండి బ్యాట్ తోనూ రఫ్ఫాడిస్తున్నాడు. దక్షిణాఫ్రికా యువ క్రికెటర్ సంచలనం లువాన్ డ్రేప్రిటోరియస్ అద్భుతమైన ఆటను ప్రదర్శిస్తున్నాడు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు కేవలం మూడు టెస్ట్ ఇన్నింగ్స్‌ల్లోనే 7 సిక్సర్లు బాదాడు. జింబాబ్వేతో జరిగిన డెబ్యూట్ మ్యాచ్‌లోనే సెంచరీ కొట్టి సంచలనం రేపాడు. ఇంగ్లాండ్ బ్యాట్స్‌మన్ హ్యారీ బ్రూక్ ఈ ఏడాది టెస్ట్‌ల్లో ఇప్పటి వరకు 7 సిక్సర్లు బాదాడు. ఇండియాతో జరిగిన రెండోటెస్ట్‌లో సెంచరీకొట్టాడు. అతని బ్యాటింగ్ శైలి, పెద్ద షాట్లు ఆడుతూ తడబడకుండా పరుగులు రాబట్టడంతో గుర్తింపు పొందాడు.

# రెండో టి20లోనూ వెస్టిండీస్‌కు పరాభవం

## 8 వికెట్లు తేడాతో ఆస్ట్రేలియా జయభేరి



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో రెండో టీ20 మ్యాచ్‌లోనూ వెస్టిండీస్‌కు పరాభమే ఎదురైంది. జమైకా వేదికగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో ఆతిధ్య జట్టుపై ఆస్ట్రేలియా 8 వికెట్లు తేడాతో జయభేరి మోగించింది. నబీనా పార్కు మైదానంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిసిన ఆస్ట్రేలియా తొలుత వెస్టిండీస్‌ను బ్యాటింగ్‌కు అహ్వానించింది. ఓపెనర్లలో బ్రాండన్ కింగ్ హాఫ్ సెంచరీ (36 బంతుల్లో 51) రాణించగా, కెప్టెన్ షాయీ హోప్ (9)తో పాటు, వన్‌డౌన్ బ్యాటర్ షిమ్రన్ హెట్‌మెయిర్ (14) ఫెలయ్యాడు. రోస్టన్ ఛేజ్ (16), రోవ్‌మన్ పావెల్ (12), షెర్ఫానే రూథర్‌ఫర్డ్ (0) కూడా పూర్తిగా విఫమయ్యారు. ఈ పరిస్థితుల్లో విధ్వంసకర వీరుడు ఆంద్రీ రసెల్ సునామీ ఇన్నింగ్స్‌తో అదరగొట్టాడు. కేవలం 15 బంతుల్లోనే 2 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 36 పరుగులు సాధించాడు. అలాగే గుడకేశ్ మోటీ 18 పరుగులు చేసి నాటౌట్‌గా ఉన్నాడు. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యే సరికి వెస్టిండీస్ 8 వికెట్లు నష్టానికి 172 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా బౌలర్లలో ఆడం జంపా 3 వికెట్లు, నాథన్ ఎల్లిస్, గ్లెన్ మాక్స్‌వెల్ 2 చొప్పున, ద్వార్షుయిస్ ఒక వికెట్లు పడగొట్టారు. ఇక లక్ష్య ఛేదనకు దిగిన ఆస్ట్రేలియాకు ఆరంభంలోనే షాక్‌లు తగిలాయి. జేసన్ హోల్డర్ బౌలింగ్‌లో మాక్సీ (12), అల్జారీ జోసెఫ్ బౌలింగ్‌లో కెప్టెన్ మిచెల్ మార్ష్ (21) స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరారు. ఓపెనర్ల వైఫల్యం నేపథ్యంలో ఇన్నింగ్స్ చక్కదిద్దే బాధ్యత తీసుకున్న వికెట్ కీపర్ బ్యాటర్ జోష్ ఇంగ్లిస్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 33 బంతుల్లో 7 ఫక్షర్లు, 5 సిక్సర్ల సాయంతో 78 పరుగులు చేశాడు. ఈ వన్‌డౌన్ బ్యాటర్‌కు తోడుగా ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ కూడా 32 బంతుల్లో 56 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. వీరిద్దరి మెరుపు అజేయ అర్థ శాతకాల కారణంగా ఆస్ట్రేలియా 15.2 ఓవర్లలోనే కేవలం 2 వికెట్లు కోల్పోయి 173 పరుగులు చేసింది. తద్వారా విండీస్‌ను 8 వికెట్లు తేడాతో చితుతన చేసి 2-0తో ఆధిక్యం పెంచుకుంది.

# చైనా ఓపెన్‌లో పివి సింధు గెలుపు



## డబుల్స్‌లో సాత్విక్-చిరాగ్ విజయం

**న్యూఢిల్లీ:** చైనా ఓపెన్-2025 టోర్నమెంట్‌లో భారత్ ప్లేయర్ పివి సింధు ఆరోసీడ్ టొమోకా మియాజాకిని ఓడించింది. అలాగే మిక్సిడ్ ఈవెంట్‌లో సాత్విక్-చిరాగ్ ద్వయం విజయం సాధించింది. బుధవారం చైనాలోని చాంగ్‌జౌలో జరిగిన 2025 చైనా ఓపెన్ సూపర్ 1000 ఈవెంట్‌లో భారతదేశానికి చెందిన సింధు, పురుషుల డబుల్స్ ద్వయం సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి రెండో రౌండ్‌కు చేరుకున్నారు. పురుషుల డబుల్స్‌లో సాత్విక్‌చిరాగ్ జంట జపాన్‌కు చెందిన ఆరో సీడ్ యువ సంచలనం టోమోకా మియాజాకిని ఓడించగా, పురుషుల డబుల్స్‌లో సాత్విక్‌చిరాగ్ జపాన్ జంట కెన్యా-ఒకాముద్వయాన్ని ఓడించింది. సింధు టాప్10 ర్యాంక్ ఉన్న క్రీడాకారిణిపై తన తొలి విజయాన్ని నమోదు చేసుకుంది. 61 నిమిషాల్లో మియాజాకిని 21-15, 8-21, 21-17 తేడాతో ఓడించింది. ఆట మధ్యలో విరామం తర్వాత 8 పాయింట్ల ఆధిక్యాన్ని సంపాదించి, తొలి గేమ్‌ను సింధు తన ఆధిక్యంలో ఉంచుకుంది. అయితే, రెండవ గేమ్‌లో మియాజాకి అద్భుతమైన పునరాగమనం చేసింది. సింధును సింగిల్ డిజిట్‌కే పరిమితం చేసి ఆమె జోరుకు అడ్డుకట్ట వేసింది. నిర్ణయాత్మక గేమ్‌లో, సింధు తన ప్రతిభను ప్రదర్శించింది, చివరి ముగింపు మార్పులో 11-2 తేడాతో భారీ ఆధిక్యాన్ని సాధించింది. యువ క్రీడాకారిణి నుండి పాయింట్లు ఆలస్యంగా పెరిగినప్పటికీ మ్యాచ్‌ను ముగించడానికి ఆమెకు ఇది సరిపోయింది. మరోపక్క పురుషుల డబుల్స్‌లో సాత్విక్-చిరాగ్ జపాన్ ద్వయం కెన్యా మిత్సుహాషి-హిరోకి ఒకామురాపై (21-13, 21-9) సులభంగా విజయం సాధించారు. ఈ మాజీ ప్రపంచ నంబర్ వన్ జోడీ ప్రారంభం నుండే ర్యాలీలను నియంత్రించింది. ప్రత్యర్థులను ఓడించి, రెండు ఆటలలో కేవలం 22 పాయింట్లు మాత్రమే ఇచ్చింది. ఇది వారి మధ్య జరిగిన మూడవ పోటీగా నిలిచింది. జపాన్ ద్వయం ఇప్పటికీ భారత జంటపై గెలవలేకపోయింది.



# మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో పైపైకి దీప్తి

## పడిపోయిన హర్మన్, స్మృతి అగ్రస్థానం పదిలం







**న్యూఢిల్లీ:** ఐసిసి మహిళల వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఐదు స్థానాలు దిగజారగా, దీప్తి శర్మ 10 స్థానాలు ఎగబాకి 23వ స్థానానికి చేరుకుంది. ఈ ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్, భారత్ మధ్య జరిగిన అత్యుత్తమ ప్రదర్శనల ప్రభావం చూపింది. తొలి వన్డేలో అజేయంగా 62 పరుగులు చేసిన దీప్తి బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అతిపెద్ద కదలికదారులలో ఒకరిగా నిలిచింది, హర్మన్‌ప్రీత్ మొదటి రెండు ఓడిఐలలో వరుసగా 17,7 పరుగులతో పేలవమైన ఫామ్ ఫలితంగా బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో 21వ స్థానానికి పడిపోయింది. ఇక స్మృతి మంధాన మొదటి రెండు మ్యాచ్‌ల్లో వరుసగా 28, 42 స్కోర్లు నమోదు చేసి, 727 రేటింగ్‌ను కొనసాగించడంతో ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచింది. ఇక తొలి వన్డేలో 83 పరుగులు చేసి ఇంగ్లాండ్‌ను బలమైన స్కోరుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించిన సోఫియా డంక్లీ 24 స్థానాలు ఎగబాకి 52వ స్థానానికి చేరుకుంది. 53 పరుగులతో ఘన విజయాన్ని సాధించిన ఆలిస్ డేవిడ్సన్ రిచర్డ్స్ 40 స్థానాలు ఎగబాకి 118వ స్థానానికి చేరుకుంది. కాగా బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో వరల్డ్ నంబర్ 1 సోఫీ ఎక్లెస్టోన్ ఈ సిరీస్‌లో ఇప్పటివరకు 4 వికెట్లతో అగ్రస్థానంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకుంది. ఆస్ట్రేలియన్ ద్వయం ఆష్లీ గార్డనర్ (724), మేగాన్ స్కట్ (696) కంటే ఆమె ఆధిక్యాన్ని మరింత పెంచుకుంది, వారు మొదటి మూడు స్థానాల్లో ఉన్నారు. చార్లీ డీన్ (ఇంగ్లాండ్), స్నేహ్ రాణా (భారత్) చెరో 3 వికెట్లు పడగొట్టారు. దీంతో డీన్ 9వ స్థానానికి, రానా 12 స్థానాలు ఎగబాకి 21వ స్థానానికి చేరుకుంది. మహిళల ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లోనూ డీన్ పురోగతి సాధించి, ఎల్లీస్ పెర్రీ (ఆస్ట్రేలియా)తో కలిసి 14వ స్థానానికి చేరుకుంది.



# మహిళల ప్రపంచ కప్ సెమీస్‌కు దివ్య

## హారిక అనూహ్య ఓటమి

**న్యూఢిల్లీ:** ఫిడే మహిళల ప్రపంచ కప్ క్వార్టర్ ఫైనల్స్‌లో గ్రాండ్‌మాస్టర్ హారికా ద్రోణవల్లిపై ఇంటర్నేషనల్ మాస్టర్ దివ్య దేశ్‌ముఖ్ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. దివ్య రాపిడ్ టైబ్రేక్ (15+10 ఫార్మాట్)లోని రెండు గేమ్‌లను గెలిచి 2-0 తేడాతో విజయం సాధించి సెమీఫైనల్స్‌లో తన స్థానాన్ని భద్రపరచుకుంది. ఈ విజయం ఆమెను ప్రతిష్టాత్మక ఈవెంట్‌లోని చివరి నాలుగు స్థానాల్లోకి తీసుకెళ్లింది, దివ్య మాజీ మహిళా ప్రపంచ ఛాంపియన్ టాన్ జోంగీతో తలపడనుండగా, కోనేరు చైనా ఫైనల్ ఫోర్‌లో లీతో తలపడనుంది. ఇక మ్యాచ్ విషయాని వస్తే మొదటి టైబ్రేక్ గేమ్‌లో దివ్య క్లాసికల్ ఇటాలియన్, గ్రెకో గాంబిట్‌ను ఉపయోగించింది. హారికకు బాగా తెలిసిన లైన్‌ను లక్ష్యంగా చేసుకుంది. హారిక సన్నద్ధతగా ఉన్నప్పటికీ తడబడింది. దివ్య ఛేదించడానికి మరియు కీలకమైన బంటును పొందడానికి వీలు కల్పించింది. వ్యూహాత్మక గందరగోళం తరువాత చివరికి హారిక రాజును బహిర్గతం చేసి రాజీనామాకు దారితీసింది. రెండవ గేమ్‌లో విజయం అవసరమైన హారిక, కింగ్స్ ఇండియన్ అటాక్ ద్వారా క్వీన్‌లెస్ మిడిల్ గేమ్‌ను ఎంచుకుంది. కానీ 22వ కదలికలో ఒక కీలకమైన అవకాశాన్ని కోల్పోయింది. హారిక సూక్ష్మమైన ఎండ్‌గేమ్ అవకాశాన్ని గోల్‌గా మార్చడంలో విఫలమైంది.

# వాణిజ్యం

# చందా కొచ్చర్‌పై ఆరోపణలు నిజమే



**ముంబై, జూలై 23:** విడియోకాన్ గ్రూపునకు రూ.300 కోట్ల రుణాన్ని మంజూరు చేసినందుకు ఐసిఐసిఐ బ్యాంకు మాజీ సిఇఓ, ఎండి చందాకొచ్చర్ రూ.64 కోట్లు లంచం తీసుకున్నట్లు తేలింది. అప్పిలేట్ ట్రిబ్యునల్ జూలై 3న ఇచ్చిన ఉత్తర్వుల్లో ఈ మేరకు ఇటీవల తీర్పు వెలువరించింది. విడియోకాన్‌కు సంబంధించిన కంపెనీ ద్వారా చందాకొచ్చర్ భర్త దీపక్‌కొచ్చర్ నుంచి ఈ డబ్బును తరలించినట్లు ట్రిబ్యునల్ తెలిపింది. ఈ చెల్లింపు క్విడ్ ప్రోకో (పరస్పర ప్రయోజనాలు) కేసు అని ట్రిబ్యునల్ పేర్కొంది. దాంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసుకు బలం చేకూరింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్‌ఎ) సెక్షన్ 50 కింద నమోదైన డాక్యుమెంటరీ సాక్ష్యాలు, వాంగ్మూలాలను ఇడి అందించిందని, వీటిని చట్టపరంగా ఆమోదించినట్లు అప్పిలేట్ తెలిపింది. రుణ ఆమోదం కోసం ఐసిఐసిఐ బ్యాంకు అంతర్గత నిబంధనలను ఉల్లంఘించారని ఇవి స్పష్టంగా చూపుతున్నట్లు పేర్కొంది. విడియోకాన్ గ్రూప్ కంపెనీ ఎస్ఇపిఎల్ నుంచి దీపక్ కొచ్చర్ నేతృత్వంలోని నూపవర్ రెన్యూవబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు రూ.64 కోట్లు పంపినట్లు ట్రిబ్యునల్ వివరించింది. తర్వాత రోజే విడియోకాన్‌కు ఐసిఐసిఐ బ్యాంకు రూ.300 కోట్ల రుణాన్ని మంజూరు చేసినట్లు తేలింది. ఎన్ఆర్పీఎల్ యాజమాన్య బాధ్యతలు మొదట విడియోకాన్ చైర్మన్ వేణుగోపాల్ ధూత్ వద్ద ఉన్నట్లు చూపించినప్పటికీ, నిజమైన నియంత్రణ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేసిన దీపక్ కొచ్చర్ వద్ద ఉందని ట్రిబ్యునల్ అభిప్రాయపడింది. రుణాన్ని ఆమోదించేటప్పుడు చందా కొచ్చర్ ఈ సంబంధాలను ప్రకటించనందుకు నేరానికి పాల్పడినట్లు స్పష్టమవుతుందని పేర్కొంది. చందాకొచ్చర్, ఆమె కుటుంబానికి చెందిన అటాచ్ చేసిన ఆస్తులను విడుదల చేయడానికి అనుమతిస్తూ 2020 నవంబర్‌లో అడ్జుడికేటింగ్ అథారిటీ ఇచ్చిన తీర్పును ట్రిబ్యునల్ తప్పు బట్టింది. ఆస్తులకు సం బంధించి తగిన ఆధారాలు లేవని అథారిటీగుర్తించింది. ట్రిబ్యునల్ దీన్ని తీవ్రంగా విభేదించింది. అప్పటి అథారిటీ కీలక విషయాలను విస్మరించిందని పేర్కొంది.

## ఆర్‌బిఐ రేట్ల కోత మ్యాజిక్ బుల్లెట్ కాదు: రఘురామ్ రాజన్



**న్యూఢిల్లీ, జూలై 23:** ఆర్‌బిఐ వడ్డీ రేట్ల తగ్గింపు పెట్టుబడులను ఇతోధికం చేసే మ్యాజిక్ బుల్లెట్ కాబోదని మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అభిప్రాయపడ్డారు. ఆర్థిక వృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లడంతో ఇతర అంశాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రస్తుత తరుణంలో వడ్డీరేట్లు అధికంగా లేవన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆర్‌బిఐ రేట్ల కోత ఫలితమిచ్చేందుకు సమయం పడుతుందన్నారు. ఆర్‌బిఐ ఈ యేడాది ఇప్పటి వరకు ఒక శాతం మేర రెపో రేటును తగ్గించడం తెలిసిందే. కేవలం వడ్డీ రేట్లతోనే ఇది సాధ్యపడుతుందని నేను అనుకోవడం లేదు. ఒకటికి మించిన అంశాలు ఇందులో పనిచేస్తాయి. మరిన్ని రంగాల్లో పోటీని పెంచాలి. తమ సానుకూలతలను కాపాడుకునేందుకు వీలుగా పెట్టుబడులపై మరింతగా దృష్టిపెట్టే విధంగా పరిశ్రమలను ప్రోత్సహించాలి. మరిన్ని కార్పొరేట్ పెట్టుబడులు వస్తాయని నేను విశ్వసిస్తున్నాను అని రాజన్ పేర్కొన్నారు. ప్రైవేట్ పెట్టుబడులు 11 యేళ్ల కనిష్టానికి పడిపోయినట్లు కేంద్రప్రభుత్వ గణాంకాల ఆధారంగా తెలుస్తోంది.

## పేపాల్ సహా విదేశాల్లోనూ భారత్ యుపిఐ సేవలు

**న్యూఢిల్లీ, జూలై 23:** యూపీఐ సేవలు మన నిత్య జీవితంలో భాగమయ్యాయి. ఈ డిజిటల్ చెల్లింపులు ఇప్పుడు దేశ సరిహద్దులు కూడా దాటాయి. ఇక మీదట విదేశాల్లో కూడా యూపీఐ సేవలను వినియోగించుకోవచ్చు. అంతర్జాతీయ చెల్లింపులకు వీలు కల్పించేలా గ్లోబల్ పేమెంట్ కంపెనీ పేపాల్ కొత్త ఫీచర్‌ను తీసుకువచ్చింది. పేపాల్ వరల్డ్ అనే కొత్త ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించినట్లు పేపాల్ ప్రకటించింది. ప్రపంచంలోని అతిపెద్ద చెల్లింపు వ్యవస్థలు, డిజిటల్ వాలెట్లను అనుసంధానించే లక్ష్యంతో దీనిని తీసుకువచ్చినట్లు పేర్కొంది.


ఈ ప్లాట్‌ఫామ్ పేపాల్, పేమెంట్ యాప్ వెన్మో మధ్య ఇంటర్ ఆపరేబిలిటీని అందిస్తుంది. ఇందులో యూపీఐని చేర్చారు. దీంతో భారతీయ కస్టమర్లు అంతర్జాతీయంగా షాపింగ్ చేయవచ్చు. యూపీఐ ద్వారా చెల్లింపులు చేసుకోవచ్చు. ఉదాహరణకు.. భారత్‌లోని ఓ కస్టమర్ అమెరికాలోని ఏదైనా ఆన్‌లైన్ స్టోర్‌లో వస్తువును కొనాలనుకుంటున్నాడని అనుకుందాం. వస్తువును ఎంపిక చేసుకున్న తర్వాత చెక్‌అవుట్‌లో అతడు పేపాల్ ఆప్షన్‌ను వినియోగిస్తే యూపీఐ బటన్ కనిపిస్తుంది.




యూపీఐ అకౌంట్‌తో చెల్లింపులు చేసేయవచ్చు. ఇక్కడ యూపీఐ ఎలా పనిచేస్తుందో.. అలానే ఉపయోగించి అంతర్జాతీయ లావాదేవీలను పూర్తి చేయవచ్చు. ఎన్‌పీసీఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్ సీఈవో రితేశ్ శుక్లా ఈ పరిణామాన్ని స్వాగతించారు. యూపీఐ సేవలను అంతర్జాతీయంగా విస్తరించడంలో పేపాల్ వరల్డ్ ప్లాట్‌ఫామ్, యూపీఐల అనుసంధానం ఒక కీలక ముందడుగని ఆయన పేర్కొన్నారు.

## టిసిఎస్‌పై కేంద్ర మంత్రికి ఫిర్యాదు

**ముంబై, జూలై 23:** వివిధ కంపెనీల్లో రెండేళ్ల నుంచి ఎనిమిదేళ్ల మధ్య ఉన్న ఉద్యోగులకు టీసీఎస్ కొలువులు ఆఫర్ చేసి.. ఆపై జాయినింగ్ డేట్లు ఇవ్వడం లేదని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మండవీయాకు బాధితులు ఫిర్యాదు చేశారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. నాస్‌సెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయిస్ సెనెట్ ఈమేరకు కేంద్రానికి లేఖ రాసింది. దాదాపు 600 మంది అనుభవం ఉన్న వ్యక్తులకు ఆఫర్ లెటర్లు ఇచ్చి జాయినింగ్‌లో మాత్రం ఎడతెగని జాప్యం చేస్తోందని పేర్కొంది. సదరు ఉద్యోగులు ఆర్థిక, మానసిక, వృత్తిపరంగా దెబ్బతింటున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. ఎన్ఐటిఇఎస్ కేంద్ర మంత్రి మాండవీయకు రాసిన లేఖలో కీలక విషయాలను ప్రస్తావించింది. పలువురు వ్యక్తులకు టీసీఎస్ నుంచి అధికారికంగా జాబ్ ఆఫర్ అందిన తర్వాత.. జాయినింగ్ డేట్‌ను మాత్రం వాయిదా వేస్తూ వస్తోన్నట్లు తెలిసింది. ఈ అభ్యర్థులంతా బెంగళూరు, హైదరాబాద్, పుణె, కోల్‌కతా, ముంబయి, ఢిల్లీ ప్రాంతాలకు చెందినవారు. వీరికి 28ఏళ్ల మధ్య అనుభవం ఉంది. సదరు అభ్యర్థులు తమ పాత ఉద్యోగాలకు రాజీనామా లేఖలను సమర్పించారు. వాస్తవానికి వారు తొలుత జాయినింగ్ కోసం టీసీఎస్‌కు వెళ్లగా.. దానిని వాయిదా వేసి.. ఆ తర్వాత ఎటువంటి అప్‌డేట్లు పంపలేదు. ఫలితంగా ఈ నిపుణులు ఆర్థికంగా, మానసికంగా, వృత్తిపరంగా కుంగిపోతున్నారని ఆ లేఖలో పేర్కొంది. దీనిపై ఎన్ఐటిఇఎస్ అధ్యక్షుడు, ముంబయి హైకోర్టు న్యాయవాది హర్‌ప్రీత్ సింగ్ సలుజా మాట్లాడుతూ అభ్యర్థులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు ఈ అంశంపై టెక్ దిగ్గజం టీసీఎస్ స్పందించింది. తాము ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నట్లు చెప్పిందని కొన్ని రిపోర్ట్‌లు పేర్కొన్నాయి. ఎప్పటిలానే మేము ఆ విషయాన్ని ధ్రువీకరిస్తున్నాం. మేము ఇచ్చిన అన్ని ఆఫర్లను పూర్తి చేస్తాము. అది ఫ్రెషర్స్ అయినా.. అనుభవజ్ఞులైనా టీసీఎస్ నుంచి ఆఫర్ లెటర్ అందుకొన్న ప్రతిఒక్కరూ కంపెనీలో ఉంటారు. మావ్యాపారం డిమాండ్ ఆధారంగా జాయినింగ్ డేట్లు ఆధారపడి ఉంటాయి. మరికొన్ని కేసుల్లో అవి వ్యాపార అవసరాలకు తగినట్లు మారుతుంటాయి. ఈ కేసుకు సంబంధించి అభ్యర్థులందరితో మేము టచ్‌లో ఉన్నాము. వారు మా కంపెనీలో చేరేందుకు ఎదురుచూస్తున్నాం అని పేర్కొంది. టీసీఎస్ అభ్యర్థుల జాయినింగ్ డేట్లకుసంబంధించి కచ్చితంగా టైమ్‌లైన్ ప్రకటించేలా జోక్యం చేసుకోవాలని ఎన్ఐటిఇఎస్ కార్మిక శాఖను కోరింది. జాప్యానికి తగిన ఆర్థికపరిహారం కూడా ఇప్పించాలని, టీసీఎస్ ఎంప్లాయిస్ అసిస్టెంట్ ప్రోగ్రాం ద్వారా అభ్యర్థులు కోలుకొనేటట్లు సాయం చేయాలంది.




## మింత్రాపై ఇడి కేసు

**ముంబై, జూలై 23:** ఫ్లిప్‌కార్ట్ యాజమాన్యంలోని ఫ్యాషన్ ఇ-టైలర్ మింత్రాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ఫారిన్ ఎక్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్, 1999 కింద ఫిర్యాదు దాఖలు చేసింది. మింత్రా, దాని సంబంధిత సంస్థలు విదేశీ పెట్టుబడి నిబంధనలను ఉల్లంఘించి, రూ.1,654.35 కోట్ల మేరకు నిబంధనలను అతిక్రమించినట్లు ఆరోపణలు ఉన్నాయి. మింత్రా హోల్‌సేల్ 'క్యాష్ అండ్ క్యారీ' మార్గాన్ని దుర్వినియోగం చేసి, ఎఫ్‌డిఐ విధానంలో నిషేదించబడిన మల్టీ-బ్రాండ్ రిటైల్ ట్రేడింగ్ నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. మింత్రా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని హోల్‌సేల్ ట్రేడింగ్ కోసం పొందినట్లు పేర్కొన్నప్పటికీ, ఎక్కువ భాగం విక్రయాలను సంబంధిత సంస్థ అయిన వెక్టర్ ఇ-కామర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా నేరుగా వినియోగదారులకు అమ్మినట్లు ఇడి గుర్తించింది. ఈ నిర్మాణం బి2బి, బి2సి కార్యకలాపాలను విభవించడం ద్వారా నిబంధనలను ఉల్లంఘించేలా రిటైల్ ట్రేడ్‌లో నిమగ్నమైనట్లు ఆరోపణలు ఉన్నాయి. ఏప్రిల్ 1, 2010, అక్టోబరు 1, 2010 నాటి ఎఫ్‌డిఐ విధాన సవరణల ప్రకారం, హోల్‌సేల్ విక్రయాలలో కేవలం 25శాతం మాత్రమే గ్రూప్ కంపెనీలకు వెళ్లాలనే నిబంధనను మింత్రా ఉల్లంఘించినట్లు ఇడి తేల్చింది. మింత్రా, ఇతరులు ఫెమా సెక్షన్ 6(3)(ఇ)తో పాటు ఏకీకృత ఎఫ్‌డిఐ విధానాలను అతిక్రమించినట్లు ఇడి నిర్ధారించింది. దీని ఫలితంగా మొత్తం రూ.1,654.35 కోట్ల ఉల్లంఘన జరిగినట్లు తేలింది. నిజానికి హోల్‌సేల్ వ్యాపారం చేసే సంస్థలు నేరుగా కస్టమర్లకు ఉత్పత్తులను అందించకూడదు. రిటైలర్లకు లేదా ఇతర వ్యాపార సంస్థలకు హోల్‌సేల్‌గా అమ్మాలి. అయితే మింత్రా మాత్రం తన అనుబంధ సంస్థ ద్వారా నేరుగా కస్టమర్లకు ఉత్పత్తులను అమ్మింది. ఇది ఫెమా ఉల్లంఘనల కిందకు వస్తుందని.. అందుకే కేసు నమోదు చేసినట్లు ఈడీ తెలిపింది. ఈ కేసుపై మాత్రం మింత్రా ఇంకా స్పందించలేదు.

Myntra

## స్టాక్ సూచీలకు బ్యాంకు, ఆటో షేర్ల మద్దతు

**ముంబై, జూలై 23:** అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మన సూచీలు లాభాల్లో ముగిశాయి. యూఎస్ జపాన్ మధ్య ట్రేడ్ డీల్ కుదిరిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడంతో ఆసియా సహా, మన మార్కెట్లూ రాణించాయి. ఆగస్టు 1 డెడ్‌లైన్‌కు ముందే మరిన్ని ట్రేడ్ డీల్స్ కుదరొచ్చన్న సంకేతాలిచ్చింది. ముఖ్యంగా ఆటో, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 500 పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ 25,200 ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 82,451.87 పాయింట్ల లాభంతో (క్రితం ముగింపు 82,186.81) వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,786.43 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. 539.83 పాయింట్ల లాభంతో 82,726.64 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 159 పాయింట్ల లాభంతో 25,219.90 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.43గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, మారుతీ సుజుకీ, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. హిందుస్థాన్ యూనిలీవర్, బీఈఎల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఐటీసీ, టైటాన్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 68.10 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 3,437.60 డాలర్లు ట్రేడయింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.